ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 131, పేజీలు : 10+2 వెల : 8.00

**ఎన్సీపికి ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు**

**ఎంపి పదవికి బోరిస్ జాన్సన్ రాజీనామా**

5లో



ఓటు రాజకీయాలకు స్వస్తి చెప్పిన ప్రధాని

గావ్ బచావ్, బేటీ బచావ్ వంటి వినూత్న పథకాలతో ముందుకు

స్వచ్ఛభారత్‌లో 11 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం

కాళహస్తి బహిరంగ సభలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

# పారదర్శక పాలనకు పెద్దపీట

**శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త:** భారత దేశంలో 9 సంవత్సరాల 'ఓట్ల రాజకీయాలకు ప్రధాని నరేంద్రమోడీ స్వస్తి పలికారని,పారదర్శక, జవాబుదారి, నిరుపేదల సంక్షేమ పాలనకు పెద్ద పీట వేసారని భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. శనివారం పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నడిబొడ్డులోని బేరివారి మండపం వద్ద బహిరంగసభను రాష్ట్ర మీడియా ప్రతినిధి, శ్రీకాళహస్తి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జి కోలా ఆనంద్ సారధ్యంలో ఏర్పాటు చేసారు.ముఖ్యఅతిధిగా జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన 9 సంవత్సరాల పాలనలో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ సాధించిన ప్రగతిని,అలాగే సంక్షేమ పథకాలను, వివరించారు. రాష్ట్రంలో సాగుతున్న పాలనకు సంబంధించి శివమెత్తారు. 9 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో సమాజ సంక్షేమానికి పెద్ద పీట వేసారని వివరించారు. ఓటు రాజకీయాలతో సమాజానికి మేలు జరగదని భావించిన నరేంద్రమోడీ ఆ విధానాలకు స్వస్తి చెప్పి జవాబుదారి పాలనకు శ్రీకారం చుట్టారని జెపి నడ్డా వివరించారు.

నిరుపేదల సేవ,సంక్షేమం,గావ్ బచావ్, గరీబిహఠావ్,బేటి బచావ్ బేటి పడావ్ లాంటి పథకాలతో అభివృద్ధి దిశగా అడుగులేసారన్నారు. పేదల పక్షపాతిగా నరేంద్రమోడీ పరిపాలన సాగిస్తున్నారని వివరించారు.2014నాటికి ముందు 59 గ్రామాల్లో ఫైబర్ నెట్ ఉంటే 9సంవత్సరాల పాలనలో 2లక్షల గ్రామాలకు అందించామన్నారు.నేడు 19వేల గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసామన్నారు. అన్ని గ్రామాలకు రహదారి సదుపాయాల్ని 3.28లక్షల కిలోమీటర్లరోడ్లును వేసామన్నారు. 2.44 లక్షల గ్రామాలకు మహిళలకు బహిర్భూమి సదుపాయం

≫2



కర్నూలు జిల్లాలో

# ఉర్దూ వర్సిటీ

కబ్జాకు గురైన వక్ఫ్ ఆస్తులు తిరిగి స్వాధీనం

మైనార్టీకోసం ప్రత్యేక ఆర్థిక ఉప ప్రణాళిక: సిఎం జగన్

**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వక్ఫ్‌బోర్డు ఆస్తులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తోంది.ప్రత్యేకంగా అమలులోకి తీసుకుని వస్తున్న సబ్‌ప్లాన్ ద్వారా మైనార్టీ సంక్షేమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఉప ప్రణాళిక ద్వారా నిధుల కేటాయింపు,నిర్దేశిత సంక్షేమ కార్యక్రమాల కార్యాచరణ సత్వరంజరగాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి సూచించారు. కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు చర్యలు ముమ్మర చేయాలని ఆ పనులపై అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. ప్రాధాన్యతగా తీసుకుని విశ్వవిద్యాలయం నిర్మాణం పనులు జరగాలన్నారు. నాడు,నేడు తరహాలో ఈ పనులు చేపట్టాలన్నారు.

కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యూనల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతం చేసామన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం.వారి అభ్యున్నతికి చేపట్టిన పలు పథకాల అమలు, ఉప ప్రణాళిక ఏర్పాటు తదితరంశాలపై సిఎం జగన్ తీసుకున్న నిర్ణయాలపై సమాచార, పౌరసంబంధాల శాఖ కీలక వివరాలు తెలిపింది. ఈ అంశంపై సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిము మైనార్టీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా వారికి ఆర్థికంగాను, సామాజికంగా సమున్నత స్థానాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుందన్నారు.వారికి ఉపకరించే దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్య పరంగా వారికి అనేక సేవలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు.రాష్ట్రం వక్ఫ్ ఆస్తులను కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.

వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహరించిందన్నారు. మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలంలో మైనార్టీలకు అండగా నిలిచిందన్నారు. అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణను చేపట్టాలన్నారు. భూముల చుట్టూ ప్రహరీ నిర్మించిన తరువాత ఆయా చోట్ల హోం గార్డులను వాటి రక్షణ కోసం ఏర్పాటు చేయాలన్నారు. ఆయా భూములను ఏ మేరకు వాడుకోగలమనే విషయంపై అధ్యయనం చేయాలన్నారు. నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు.

ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. అకాడమీలు ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. షాదీ ఖానాల నిర్వాహణను మైనార్టీశాఖకు బదిలీ చేయాలన్నారు. మైనార్టీ శాఖలో ఖాళీ పోస్టుల వివరాలను గురించి అధికారుల నుంచి సిఎం జగన్మోహన రెడ్డి ఈ సమావేశంలో తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాల

≫2



# ఆ నాలుగు కోట్ల మాటేమిటి?

అవినాష్‌పై ప్రశ్నల బాణాలు సంధించిన సిబిఐ

వివేకా హత్యకేసుపై ఏడుగంటలపాటు సాగిన విచారణ

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు శనివారం నాడు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా విచారించారు. వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన తరువాత అవినాష్ రెడ్డిని సిబిఐ విచారించడం ఇది రెండవసారి. అంతకు ముందు పలుమార్లు అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు హాజరైనా గత మే నెలలో వరుసగా మూడుసార్లు విచారణకు రాకుండా దుమ్మా కొట్టడం తెలిసిందే. ఒక దశలో అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ అధికారులు సిద్దం అయ్యారనే వార్తలు కూడా వచ్చాయి. ఇదే సమయంలో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ గత నెల 31వ తేదీన ముందస్తు బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేయడం విదితమే.

కాగా అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలో హైకోర్టు కొన్ని షరతులను విధించింది. ప్రతీ శనివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సిబిఐ విచారణకు హాజరు కావాలని ఆదేశించడంతో ఇందులో భాగంగా వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన తరువాత అవినాష్ రెడ్డి రెండవసారి ఉదయం పది గంటలకు కోఠిలోని సిబిఐ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఇదే సమయంలో విచారణ నిర్వహించేందుకు సిద్దంగా వున్న ఐదుగురు సిబిఐ అధికారుల బృందం అవినాష్ రెడ్డిని విచారించింది. వివేకా హత్య జరిగిన రోజున అవినాష్ రెడ్డికి వచ్చిన ఫోన్ కాల్స్ గురించి సిబిఐ అధికారులు ఆయనను ప్రశ్నించారని సమాచారం.

దీంతో పాటు నాలుగు కోట్ల రూపాయల ఫండింగ్ గురించి, అప్రూవర్‌గా మారిన దస్తగిరిని ప్రలోభ పెట్టేందుకు యత్నించినట్లు వచ్చిన వార్తలపైనా సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డిని ప్రశ్నించినట్లు తెలిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు అవినాష్ రెడ్డిని సుధీర్ఘంగా విచారించిన సిబిఐ అధికారులు ఈ సందర్భంగా వీటితో పాటు మరిన్ని ప్రశ్నలు సంధించి నట్లు తెలిసింది. వివేకా హత్య నాడు జరిగిన ఘటనల గురించి ఆరా తీసినట్లు సమాచారం.



చించినాడ ఘటన

బాధ్యులను వెంటనే

# కఠినంగా శిక్షించండి

సిఎం జగన్‌కు చంద్రబాబు లేఖ

**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా చించినాడ దళితుల భూముల్లో అక్రమమట్టి తవ్వకాలపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి అసెంబ్లీ విపక్షనేత నారా చంద్రబాబు నాయుడు లేఖ రాసారు. టిడిపి రాష్ట్ర కార్యాలయం ఈ లేఖను మీడియాకు విడుదల చేసింది.వైకాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రతినిధులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నిరసనలు తెలుపుతున్న దళి తులపై దాడి చేసి

≫2

## జనసేన వారాహియాత్ర పోస్టర్ విడుదల

6లో

# కొండపై ప్రైవేట్ పిఆర్ఓల పెత్తనం!

## పద్మావతి ఏరియాలో గదులకోసం ఒత్తిళ్లు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** "దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వాలి కదా"అనే చందంగా దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భారీగా తరలివచ్చే సామాన్యభక్తులకు సంతృప్తికరంగా సేవలందించే దిశగా స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యాచరణ అమలుచేయిస్తున్నా కొందరు ప్రైవేట్ పిఆర్ఓల పెత్తనానికి అడ్డుకట్టవేయలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతినిత్యం తిరుమలలోని పద్మావతి విచారణ కార్యాలయం వద్ద ఈ ప్రైవేట్ పిఆర్ఓలు ఏకంగా వసతి కల్పనవిభాగంలో ఓఎస్‌డి అధికారి నుండి విధుల్లో ఉండే సూపరింటెండెంట్‌లు,క్రిందిస్థాయి ఉద్యోగులను కూడా శాసించే స్థాయికి ఎదిగారంటే వారి ఆగడాలు ఏమేరకు సాగుతున్నాయనేది అర్థమవుతుంది. కొందరు పిఆర్ఓలు అడిగిన గదులను పద్మావతిలో ఇవ్వకపోతే వారిస్థాయిలో నోటిదురుసుగా వ్యవహరిస్తుండటం కొసమెరుపు. ఇప్పటికే గత మూడుసంవత్సరాల కాలంలో తిరుమలలో దళారీవ్యవస్థను పూర్తిగా రూపుమాపే దిశగా ఇఒ ధర్మారెడ్డి కఠినంగా చర్యలు తీసుకున్నారు. పలు రకాలుగా భక్తులను నమ్మించి దర్శనాలు, వసతి సౌకర్యం పేరుతో చలామణి అవుతున్న వారికిచెక్‌పెట్టారు. ఏకంగా దళారులను కొండదించేశారంటే అందులో ఎలాంటి అతిశయోక్తిలేదు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, బోర్డు సభ్యుల వద్ద పిఆర్ఓల పేరుతో చలామణి అవుతున్న వ్యక్తుల ఆగడాలు మితిమీరాయి. ఒకటేమిటి గదులకోసం సిఫార్సులు తీసుకు

≫2

ఎమ్మెల్యేలు ఆనం, మేకపాటి, కోటంరెడ్డి

# త్వరలో టిడిపిలోకి

వైఎస్సార్సీ కంచుకోటకు బీటలు?

**నెల్లూరు, జూన్ 10 ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన వైఎస్సార్సీ బహిష్కృత ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి త్వరలో మాకుమ్మడిగా టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ మేరకు మాజీమంత్రి, శాసనసభ్యుడు ఆనం రామనారాయణరెడ్డి బహిరంగంగా ప్రకటించారు. తనతో పాటు ఉదయగిరి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు టిడిపిలోకి చేరుతున్నట్లు తెలిపారు. దీంతో నెల్లూరు రాజకీయం రసవత్తరంగా మారింది. నేతల్లో కలకలం రేగింది. సుమారు 4నెలల నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు టిడిపిలోకి వెళ్లేందుకు తెరచాటు ప్రయత్నాలు చేశారు. టిడిపి నేతలతో చర్చల అనంతరం ఆ పార్టీలోకి వెళ్లేందుకు మూకుమ్మడిగా సిద్ధమయ్యారు. రెండు రోజుల క్రితం మాజీమంత్రి ఆనం రామ నారాయణరెడ్డి టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడితో భేటీ అయ్యారు. గంటసేపు ఏకాంతంగా చర్చించారు. నెల్లూరు జిల్లా రాజకీయంతోపాటు రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు.

రాజకీయ భవిష్యత్తుపై చంద్రబాబు గట్టి హామీ ఇవ్వడంతో ముగ్గురు ఎమ్మెల్యేలు టిడిపిలోకి వెళ్లేందుకు మార్గం సుగమమైంది. మాజీ మంత్రులు అమర్నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర శనివారం ఉదయం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఇంటికి వెళ్లి మంతనాలు జరిపారు. అనంతరం ఆనం రామనారాయణరెడ్డి ఇంటికి వెళ్లి మంతనాలు జరిపారు. నేతల బేటీ అనంతరం నేతలందరూ కలిసి టిడిపి కార్యాలయానికి చేరుకోవడం విశేషం. త్వరలో టిడిపిలో ముగ్గురు ఎమ్మెల్యేలు చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ ముగ్గురు శాసనసభ్యులకు రాబోయే రోజుల్లో మంచి రాజకీయ భవిష్యత్తు ఇస్తానని హామీ ఇవ్వడంతో వారు మూక్కుమ్మడిగా లోకేష్ పాదయాత్ర సమయంలో టిడిపి కండువా కప్పుకునేందుకు ముందుకు వచ్చారు. ఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కడపజిల్లా బద్వేల్ పర్యటనలో ఉన్న నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఒకేరోజు ఈ సంఘటనలు చోటుచేసుకోవడంతో

≫2




సమయానికి పేమెంట్ | ఇంటి వద్దే ఇవేల్యూయేషన్ | ఇబ్బందులు లేని డాక్యుమెంటేషన్

ఇతర వివరాల కోసం స్కాన్ చేయండి

వివరాల కోసం 1800 102 1800కి కాల్ చేయండి | www.marutisuzukitruevalue.com ని సందర్శించండి.

*Black glass on the vehicle is due to lighting effect. Creative visualization. Terms and condition apply.

**VIJAYAWADA:** MITHRA AUTO AGENCY: 8886063544 | VARUN MOTORS: 9885701729 | **ENIKEPADU:** VARUN MOTORS: 9885104222 | **KANURU:** SANTOSH AUTO: 7799787944, 7799787956 | 7799787967 | **ELURU:** NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | **BHIMAVARAM:** NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | **GUNTUR:** JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | **NELLORE:** VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9248788999 | **ONGOLE:** JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | **ANDHRA PRABHA COLONY:** MITHRA AUTO AGENCY: 7337540033.



శనివారం శ్రీకాళహస్తి ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

# పారదర్శక పాలనకు పెద్దపీట

≫ కల్పించామన్నారు.

**కరోనా కష్టకాలంలో మహిళలకు అండగా . . .**

కరోనా కష్ట కాలంలో ప్రపంచ దేశాలు వణికిపోగా భారత దేశ ప్రధాని ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. మహిళలను ఆదుకొనుటకు కుటుంబాలను రక్షించుటకు 20కోట్ల మంది మహిళలకు మూడు నెలల పాటు రూ.500లు బ్యాంకు ఖాతాల్లో జమ చేసినారన్నారు.మహిళలతోనే కుటుంబాల అభివృద్ధి అని గుర్తించిన ప్రధాని 84.49కోట్ల మంది మహిళా ఖాతాల్లో రూ.22లక్ష కోట్లు సొమ్ములు సరాసరి జమచేస్తున్నామని నడ్డా వివరించారు. గతంలో భారత దేశంలోని 3.5కోట్ల మందికి గ్యాస్ కనెక్షన్లుండగా 9లక్షల ఇళ్లకు అందించామన్నారు. స్వచ్ఛభారత్‌లో 11కోట్ల మరుగుదొడ్లు మన్నారు. ప్రధాని కిసాన్ పథకంలో 11.78కోట్ల మంది రైతులకు ఆరునెలలకు క్రమం తప్పకుండా రూ.2వేలు అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 47లక్షల మందికి మంజూరు చేసామని వివరించారు. ఇక ఆర్థికాభివృద్ధి గణనీయంగా పెరిగిందన్నారు. ఒకప్పుడు 10స్థానంలో ఉన్న మన దేశం నేడు 5వస్థానానికి వచ్చి ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచామని వివరించారు. నేడు వృద్ధి రేటు 7.5శాతంగా ఉందన్నారు.

**రాజధాని లేని ఆంధ్ర రాష్ట్రం:**

భారత దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా సమృద్ధిగా నిధులుమంజూరు చేస్తున్నామని వివరించారు. కానీ రాష్ట్రంలో పరిస్థితి దయనీయంగా మారింది. విశాఖ అభివృద్ధికి రూ.10500కోట్లు మంజూరు చేసామన్నారు. విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.450కోట్లు,పోర్టు అభివృద్ధికి 150కోట్లు మంజూరు చేసామన్నారు. నరేంద్రమోడీ శంకుస్థాపనలు చేసారన్నారు. విశాఖ కారిడార్‌కు రూ.3750కోట్లు మంజూరు చేసామన్నారు. రోడ్ల అభివృద్ధికి సంబంధించి 70ప్రాజెక్టులు 2014లోమీటర్ల రోడ్లు రూ.33,500 కోట్లు లాజిస్టిక్ పార్కుకు రూ.1750కోట్లు మంజూరు చేసామన్నారు. జాతీయ రహదారులు గతంలో 4123కిలోమీటర్లుంటే నేడు 8744కిలో మీటర్లకు పెంచామన్నారు.విభజన రాష్ట్రం అభివృద్ధికి విభజన సమయంలో ఇచ్చిన భరోసా మేరకు కేంద్ర ప్రభుత్వం నిధులు, హామీలు అమలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అవినీతి, అరాచక పాలనతో రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని వివరించారు. అమరావతి రాజధానికి ప్రధాని కట్టుబడి ఉన్నారన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు మచ్చుకు అయినా లేదన్నారు. నేడు రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలియని దుస్థితి చోటు చేసుకుందని జెపి నడ్డా ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మాజీ ముఖ్య మంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, జాతీయ కార్యదర్శులు పురంధేశ్వరి, సునీల్‌దేవదర్, సత్యకుమార్, జీవిఎల్ నరసింహారావు, సుజనాచౌదరి, సిఎం రమేష్, టిజి వెంకటేష్, విష్ణువర్ధన్, వెంకట రమణ,సోమూ వీర్రాజు పాల్గొని ప్రసంగించారు. మీడియాప్రతినిధి కోలా ఆనందకుమార్ వందన సమర్పణతో కార్యక్రమాలు ముగిసాయి.

# కర్నూలు జిల్లాలో ఉర్దూ వర్సిటీ

≫న్నారు. విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల్లో హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు.ఈ ప్రతిపాదనపై సిఎం జగన్మోహనరెడ్డి సానుకూలరీతిలో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు. ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు.హజ్ కమిటీలు,వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు.

కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అందజేయాలన్నారు. ఆయా పథకాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి, అర్థాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. విజయవాడలో ఇటీవలనే క్రిస్టియన్ పాస్టర్లుకు గౌరవ వేతనాలను అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంకితభావంతో ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మజీదులు,ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం,ఇతరంశాలపై మైనార్టీలకు సీఎం జగన్మోహనరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు. ఆ మేరకు మైనార్టీ సంక్షేమానికి సంబంధించి సంబంధిత అధికారులకు సిఎం జగన్ ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీచేస్తున్నారు.ఈ సందర్భాల్లో అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు,ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వక్ఫ్ ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు.మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశాన వాటికలు లేకపోవడమన్నారు.మైనార్టీలకు కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇమామ్‌లు,మౌజములు,పాస్టర్లుకు సకాలంలో గౌరవ వేతానాల చెల్లింపులు జరగాలన్నారు.వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఇమామ్,మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు సమాచారం అందిస్తున్నార న్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలులో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపిన సమాచారంపై సిఎం జగన్మోహనరెడ్డి స్పందిస్తూ ఈ హస్టళ్లకు సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు.ఆ దిశలో జరుగుతున్న కార్యచరణ నివేదికను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.రూ.75కోట్లుతో అయిదు గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలను ఏర్పాటు చేస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన అన్ని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాల న్నారు. మైనార్టీ శాఖలో పెండింగ్ సమస్యలపై పూర్తి స్థాయిలో నివేదికను ఇవ్వాలన్నారు.మైనార్టీ యువకుల్లో,విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.వారిలోని నిపుణతను గుర్తించడం జరుగుతుందన్నారు.,ఆ రంగంలో వారు మరింతగా రాణించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. వైద్యం.సంక్షేమంలో మైనార్టీలకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.మైనార్టీలకు స్థానిక సంస్థల్లోను, నామినేటేడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.ప్రభుత్వ ఉప ప్రణాళిక ద్వారా మైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా సమకూరతాయని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.మైనార్టీలకు చెందిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ విషయంలో చర్యలు చేపట్టాలన్నారు.ఆస్తులపై ఆరా తీయడంతో పాటు కబ్జాకు గురైన వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశించారు.


# కఠినంగా శిక్షించండి

≫గాయపరిచారని ఆరోపించారు. దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిఎం జగన్‌కు రాసిన లేఖలో చంద్రబాబు డిమాండ్ చేసారు. యలమంచిలి మండలం చించినాడ గ్రామానికి చెందిన దళితులు ఏనుగువాని లంక గ్రామంలో వారికి కేటాయించిన అసైన్డ్ భూముల్లో 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారని చంద్రబాబు తన లేఖలో సిఎం జగన్‌కు గుర్తు చేసారు. వైఎస్సార్‌సిపి పార్టీ శాసనసభ్యుడు ముదునూరి ప్రసాద్‌రాజు, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ తమ అనుచరుల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా దళితుల భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ తవ్వకాలను నిరసిస్తూ ఈ నెల 6వ తేదిన చించినాడ దళితులు నిరసనలకు దిగితే పోలీసులు వారిపై లాఠీ చార్జి చేసారని మండిపడ్డారు.తీవ్ర గాయాలైన వారిని పోలీసులు సమీపంలోని పాలకొల్లు ఆసుపత్రికి తరలించకుండా, 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారని విమర్శించారు.ఈ ఘటనలో నిందితులను రక్షించడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. పోలీసులు అధికార పార్టీ గూండాల్లో ప్రవర్తిస్తున్న తీరు విస్మయం కలిగిస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు.చించినాడ దళితులకు న్యాయం చేయాలని సీఎం జగన్‌ను కోరారు.పోలీసులు దళితులపై చేస్తున్న దౌర్జన్యకాండను నియంత్రించాలని కోరారు.



శనివారం భోపాల్‌లో బిజెపి సీనియర్ నేత ఉమాభారతి ఆశీస్సులందుకొంటున్న మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్

# మాజీ మంత్రి కొలసు పార్థసారధికి తీవ్ర అస్వస్థత



**విజయవాడ,జూన్10, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి, పెనమలూరు వైఎస్సార్సీ ఎంఎల్ఏ కొలసు పార్థసారధి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నేడు ఇంట్లోనే కుటుంబసభ్యులతో ఉండగా పార్థసారధి ఉన్నట్లుండి అస్వస్థతకు గురయ్యారు. చెమటలు పడుతున్న స్థితిలో కుప్పకూలే స్థితిలో ఆయనను కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే అశోక్‌నగర్ లోని టాప్ స్టార్ ఆస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే పార్థసారధి పరిస్థితిని గమనించిన వైద్యులు వెంటనే ఆయన హృద్రోగానికి గురైనట్లు గుర్తించారు. ఆయనకు హుటాహుటిన యాంజిగ్రామ్ చేసి స్టంట్ వేసారు.ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని టాప్ స్టార్ వైద్యులు తెలిపారు. పార్థసారధి ఇంకా ఐసియూలో ఉన్నారు. ఆయన ఆరోగ్యపరిస్థితిపై సిఎం జగన్ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, తాజా పరిస్థితి గురించి తెలుసుకున్నట్లు సమాచారం.

పార్థసారధి అస్వస్థతకు గురైన విషయం తెలుసుకుని, రాష్ట్రమంత్రులు, ఎమ్మె ల్యేలు, వైఎస్సార్సీ కార్యకర్తలు పార్థసారధిని చూసేందుకు టాప్‌స్టార్ ఆస్పత్రికి తరలివస్తున్నారు. అయితే ఎవ్వరిని ఆస్పత్రి వర్గాలు ఆయన వద్దకు అనుమతించక పోవడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి వెళ్లిపోతున్నారు.

# తీవ్ర రూపం దాల్చుతున్న బిపర్జోయ్ తుపాన్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** బిపర్జోయ్ తుపాను మరింత తీవ్ర రూపం దాల్చుతోందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. మరో 12 గంటల్లో ఈ తుపాను మరింత బలపడి ఉత్తర–ఈశాన్య దిశగా కదులుతుందని తెలిపింది. ప్రస్తుతం బిపర్జోయ్ తుపాను గోవాకు పశ్చిమాన 690 కిలోమీటర్లు, ముంబైకి పశ్చిమ నైరుతి దిశలో 640 కిలోమీటర్లు, పోర్‌బందర్‌కు నైరుతి దిశలో 640 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ ఉపాను కారణంగా గంటకు 145 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో కర్నాటక, గోవా మహారాష్ట్ర తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరికొన్ని గంటల్లో బిపర్జోయ్ తుపాను తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో కేరళ, కర్నాటక, లక్షద్వీప్, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర సహా తర ప్రాంతాలోలన తేలికపాటి వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకావం ఉందని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే కేరళలోని తిరువనంతపురం, కొల్లం, పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, కోజికోడ్, కన్నూల్‌జిల్లాలకు ఎల్లో అలెర్ట్ సాజీ చేసింది.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:10/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 287294
2nd Prize Rs.7000/- 40984
3rd Prize Rs.3500/-
01570 07864 15242 19742 73148
73887 76805 78003 79556 87622
4th Prize Rs.200/-
0129 0838 1535 1775 4615 5000 6328
7332 8097 9145
5th Prize Rs.100/-
0671 1485 1633 1729 2006 5627 6716
8211 8782 9685
6th Prize Rs.50/-
0019 1514 2968 4408 6065 7429 9002
0400 1871 3007 4494 6143 7492 9035
0517 2065 3144 4519 6289 7552 9263
0793 2120 3149 4605 6336 7601 9272
0811 2236 3193 4751 6473 7760 9312
0881 2237 3214 4853 6592 7853 9608
0895 2248 3367 5076 6607 8002 9629
1018 2279 3411 5183 6610 8121 9655
1025 2292 3487 5239 6686 8413 9730
1034 2357 3708 5322 6780 8470 9823
1216 2409 3761 5352 6878 8611
1280 2473 3895 5384 6891 8624
1341 2585 4002 5407 6928 8637
1382 2691 4154 5431 7143 8786
1486 2936 4156 5646 7343 8869

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 712685
2nd Prize Rs.7000/- 87736
3rd Prize Rs.3500/-
12107 20888 24456 30111 49739
73110 74372 91996 92322 94747
4th Prize Rs.200/-
0860 0928 0949 1521 1960 3003 4739
5758 6765 8038
5th Prize Rs.100/-
0232 0430 2272 3025 5072 5484 5816
6941 8018 8589
6th Prize Rs.50/-
0039 1515 2540 4374 5905 7891 9292
0205 1526 2641 4517 6309 7932 9294
0209 1544 2660 4559 6408 7984 9317
0227 1583 3016 4621 6473 8003 9502
0329 1678 3352 4643 6709 8085 9531
0465 1742 3455 4664 6733 8094 9689
0502 1826 3520 4686 6847 8120 9762
0526 1865 3523 4738 6849 8370 9787
0665 1937 3543 4791 7048 8398 9910
0712 2102 3563 4968 7141 8399 9940
0815 2142 3645 5204 7178 8782
0906 2217 3799 5270 7371 8848
0951 2391 3908 5315 7406 8867
1073 2429 4038 5658 7634 8996
1275 2503 4246 5799 7862 9147

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:10/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 676839
2nd Prize Rs.7000/- 81767
3rd Prize Rs.3500/-
02767 07472 12506 17209 23335
54802 69203 78318 83812 84920
4th Prize Rs.200/-
1624 2083 2484 2616 3359 4748 5022
5504 7512 8224
5th Prize Rs.100/-
0777 0969 2424 2534 3854 4017 4262
4640 6804 9432
6th Prize Rs.50/-
0010 1716 3333 5178 7251 8173 8933
0058 1717 3353 5188 7258 8327 8968
0162 1902 3435 5211 7282 8333 9165
0184 1907 3542 5823 7324 8352 9285
0338 1912 3668 6094 7334 8454 9536
0581 2104 3861 6252 7408 8505 9569
1016 2166 4042 6371 7525 8542 9578
1130 2185 4265 6392 7660 8551 9601
1149 2322 4388 6482 7758 8590 9855
1342 2367 4397 6612 7766 8598 9949
1349 2372 4478 6751 7958 8606
1410 2491 4523 6772 8020 8619
1440 2703 4668 6961 8037 8668
1528 2727 5008 7110 8067 8855
1681 3080 5099 7130 8090 8914

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 875158
2nd Prize Rs.7000/- 13206
3rd Prize Rs.3500/-
01988 07356 10753 27107 41360
74129 79826 81540 81750 88704
4th Prize Rs.200/-
1439 1799 2433 4378 4757 5900 6124
7571 8487 8931
5th Prize Rs.100/-
1177 1642 2349 3458 4386 4952 5415
6400 7771 9337
6th Prize Rs.50/-
0022 1104 2580 4833 6420 7787 9176
0211 1144 2700 4874 6549 7912 9217
0230 1203 3073 4950 6769 7946 9379
0384 1343 3103 4994 6773 8032 9401
0394 1632 3115 5053 6783 8127 9475
0395 1882 3328 5499 6800 8200 9775
0409 1920 3410 5521 6820 8268 9810
0413 1927 3500 5593 6881 8376 9816
0427 1994 3745 5674 6911 8558 9872
0720 2004 3901 5721 6927 8674 9883
0897 2239 3933 5730 7002 8738
0989 2284 4586 5821 7100 8783
1006 2372 4712 6234 7253 8952
1011 2448 4809 6260 7431 8982
1097 2543 4814 6301 7557 9159

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:10/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 356441
2nd Prize Rs.7000/- 41874
3rd Prize Rs.3500/-
25002 49253 62054 63418 75057
76361 79333 83604 87994 93781
4th Prize Rs.200/-
1854 3582 3960 4579 5770 6588 7263
7779 8764 8832
5th Prize Rs.100/-
1560 1724 1878 3023 3767 4346 5361
5444 5579 6359
6th Prize Rs.50/-
0090 1475 2496 3595 5953 7056 9056
0264 1484 2499 3689 5960 7118 9074
0281 1564 2515 3708 6073 7186 9079
0350 1770 2630 3755 6170 7489 9208
0465 1782 2660 3791 6326 7543 9494
0624 1839 2939 4263 6385 7574 9556
0648 1961 3090 4651 6468 7808 9809
0722 2102 3146 4660 6539 7854 9852
0914 2133 3164 4865 6591 7855 9885
0971 2161 3184 4913 6593 7895 9999
1031 2219 3199 4944 6662 7995
1274 2275 3204 5067 6730 8107
1300 2281 3232 5190 6894 8508
1389 2475 3291 5826 6959 8539
1400 2488 3493 5831 7025 9009

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 928972
2nd Prize Rs.7000/- 15671
3rd Prize Rs.3500/-
07036 27248 44638 73171 78869
83312 85712 86932 87562 90666
4th Prize Rs.200/-
0389 0479 0568 3076 3709 3964 4288
5960 7051 7067
5th Prize Rs.100/-
1481 2201 3808 5018 6866 7513 8402
8741 9188 9563
6th Prize Rs.50/-
0181 1373 2947 4235 5709 7664 9342
0243 1410 3026 4287 5737 7821 9438
0271 1578 3044 4494 5879 8118 9490
0377 1590 3093 4662 5994 8179 9518
0408 1653 3211 4735 6130 8223 9668
0451 2076 3389 4816 6205 8336 9717
0698 2116 3464 4854 6541 8380 9819
0837 2261 3468 4861 6631 8594 9845
0879 2307 3634 4881 6697 8813 9878
0903 2442 3785 4889 6775 8843 9907
0935 2469 3819 4965 6937 8933
0998 2604 3914 4981 7016 8939
1080 2790 3926 4997 7215 8940
1096 2807 4000 5424 7523 9318
1344 2862 4015 5425 7578 9328

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:10/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 831498
2nd Prize Rs.7000/- 53661
3rd Prize Rs.3500/-
08506 29743 31235 47939 62006
64357 68170 81246 94766 96003
4th Prize Rs.200/-
0093 2110 3182 4345 4913 5187 5522
7017 7389 9839
5th Prize Rs.100/-
2442 2456 2583 2727 5005 5493 7553
8911 9094 9874
6th Prize Rs.50/-
0104 1565 3441 4778 6218 7809 9201
0134 1589 3467 4846 6267 7923 9358
0188 2056 3510 4855 6304 8000 9471
0428 2106 3646 4981 6477 8147 9518
0517 2126 3713 5016 6556 8180 9541
0558 2387 3744 5037 6620 8265 9779
0860 2396 3831 5072 6983 8559 9785
0903 2530 3869 5109 7016 8586 9787
0909 2678 4152 5281 7029 8628 9804
0952 2887 4187 5689 7132 8727 9945
1051 2969 4311 5781 7208 8769
1129 3153 4478 5794 7232 8801
1179 3380 4480 5876 7320 8944
1198 3434 4669 5898 7395 8993
1263 3440 4719 5943 7772 9023

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 846610
2nd Prize Rs.7000/- 44980
3rd Prize Rs.3500/-
10729 18241 23437 23795 31175
36156 59312 67303 85570 92539
4th Prize Rs.200/-
0546 1562 1771 3329 3835 5331 5884
5945 7161 7480
5th Prize Rs.100/-
0137 1321 1911 2030 2155 4279 4634
5955 8147 9409
6th Prize Rs.50/-
0154 1610 3305 4771 6237 8069 9262
0155 1743 3428 4951 6386 8102 9286
0242 1839 3446 4967 6388 8173 9466
0379 2243 3601 5202 6397 8194 9561
0484 2380 3679 5618 6561 8227 9653
0579 2513 3833 5799 6656 8236 9824
0669 2576 3938 5853 6664 8277 9935
0704 2715 3943 5996 6800 8283 9948
0791 2754 4134 6053 6816 8357 9958
0883 2851 4236 6060 6914 8675 9999
1097 2881 4297 6061 7082 8767
1181 2911 4397 6070 7272 8768
1186 2953 4565 6078 7338 8886
1214 3008 4568 6169 7807 8948
1479 3285 4629 6173 7975 9052

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:10/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 637692
2nd Prize Rs.7000/- 27669
3rd Prize Rs.3500/-
15692 18359 22491 23769 41940
47405 51820 56482 59877 76638
4th Prize Rs.200/-
1093 1429 2091 2205 3708 5534 6097
8270 8322 8906
5th Prize Rs.100/-
1702 1741 2498 2518 2651 3950 4184
5630 5728 8124
6th Prize Rs.50/-
0220 1400 2765 4109 5200 6789 9061
0431 1402 2768 4140 5627 7019 9259
0542 1424 2867 4166 5701 7079 9262
0700 1427 2920 4226 5754 7180 9343
0715 1531 2947 4228 5832 7258 9364
0719 1616 3284 4280 5842 7617 9497
0853 1683 3337 4281 5851 7716 9548
0902 1784 3341 4425 5852 7767 9643
0959 2021 3434 4541 5972 7886 9766
0977 2291 3609 4596 6054 7977 9791
1117 2320 3654 4685 6139 8328
1144 2428 3813 4737 6207 8710
1230 2607 4030 5054 6284 8816
1261 2638 4047 5117 6424 8938
1301 2745 4102 5138 6702 8953

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 962129
2nd Prize Rs.7000/- 84425
3rd Prize Rs.3500/-
10062 13085 13662 24604 31824
33848 54752 60620 65360 74767
4th Prize Rs.200/-
0162 0367 0543 1100 1356 1369 2690
8868 9025 9241
5th Prize Rs.100/-
1189 1575 1871 2094 5468 5712 7130
8033 8779 9470
6th Prize Rs.50/-
0009 2105 3612 5049 5999 7692 8968
0066 2199 3660 5058 6022 7905 8996
0227 2271 3671 5272 6140 8003 9044
0388 2297 3692 5296 6312 8046 9063
0495 2359 3828 5330 6538 8080 9183
0613 2444 3952 5440 6548 8159 9226
0669 2461 3995 5453 6947 8166 9359
0743 2465 4007 5574 6962 8175 9532
0765 2549 4343 5638 7104 8188 9553
0980 3196 4466 5726 7208 8212 9669
1302 3328 4624 5735 7225 8305
1403 3374 4645 5787 7264 8494
1642 3459 4740 5883 7346 8693
2063 3479 4958 5896 7398 8742
2082 3595 4986 5981 7587 8899

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:10/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 929959
2nd Prize Rs.7000/- 42163
3rd Prize Rs.3500/-
18503 29281 31446 42597 53130
64172 64908 75639 86934 97718
4th Prize Rs.200/-
1036 1326 1811 3731 4444 6646 6864
7652 9170 9777
5th Prize Rs.100/-
0292 2083 2096 2784 4543 7070 7706
8116 9589 9978
6th Prize Rs.50/-
0086 1286 2475 3887 5448 7709 9079
0147 1355 2530 3913 5612 7787 9108
0162 1459 2634 4036 5658 7867 9231
0235 1475 2642 4101 5804 7992 9261
0445 1481 2847 4249 6052 8033 9277
0450 1495 2881 4366 6461 8205 9335
0475 1711 3015 4456 6755 8291 9560
0498 1877 3069 4513 6853 8296 9850
0530 2001 3106 4709 6875 8440 9975
0714 2074 3168 4718 6895 8454 9996
0856 2078 3264 4905 7062 8570
0877 2176 3497 5011 7438 8609
0979 2281 3737 5244 7498 8622
1008 2337 3757 5392 7606 8735
1054 2454 3818 5447 7653 8952

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 417903
2nd Prize Rs.7000/- 41410
3rd Prize Rs.3500/-
17414 28506 39859 41859 52963
63580 74446 85166 85812 96368
4th Prize Rs.200/-
0948 1017 2206 2795 4386 4626 6023
9051 9188 9856
5th Prize Rs.100/-
1056 2609 3003 3832 5603 6341 6525
6918 8550 9339
6th Prize Rs.50/-
0078 1169 2957 4022 5257 7443 9307
0094 1287 3046 4171 5267 7471 9318
0129 1343 3142 4296 5407 7540 9320
0143 1414 3156 4477 5634 7609 9418
0161 1481 3323 4478 5722 7811 9491
0166 1655 3393 4623 5946 7879 9522
0186 1716 3586 4640 6683 7962 9557
0267 1782 3712 4691 6861 8095 9643
0290 1914 3785 4802 6935 8180 9685
0335 1941 3789 4850 7068 8593 9747
0620 2483 3830 4886 7239 8864
0667 2552 3862 4952 7307 8974
0697 2690 3963 5027 7342 9137
0730 2927 3969 5060 7348 9186
0895 2952 4014 5067 7430 9284

# కొండపై ప్రైవేట్ పిఆర్‌ఒల పెత్తనం!

≫ వచ్చి కోరిన గది తీసుకోవడంలో వారికివారే సిద్ధహస్తులు. కొందరు ఉద్యోగులు కూడా విధుల్లో ఉన్న సమయంలో వీరికి నయానాభయానా సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైగా కొండపై ప్రైవేట్ పిఆర్‌ఒలకు ఎలాంటి గుర్తింపుకార్డులుగానీ, అధికారిక గుర్తింపు లేదు. రెండురోజుల క్రిందట అధికారపార్టీకి చెందిన ఓ ఎంపి వద్ద పిఆర్ఒ పేరుతో చలామణి అవుతున్న వ్యక్తి పద్మావతి విచారణ కార్యాలయం వద్దకు వచ్చాడు. అక్కడ విధుల్లో ఉన్న ఉద్యోగులను తనదైన శైలిలో మాట్లాడి తనకు కావలసిన అతిధి గృహంలో గదినికేటాయించుకున్నాడు. తిరుమలలో వసతి కోసం వస్తున్న భక్తులు చాలావరకు తమతమ స్థాయిలో కేంద్ర,రాష్ట్రమంత్రులతో బాటు ఇతర రాష్ట్రాల నుంచి ఏకంగా ముఖ్యమంత్రుల పేషీల్లో పనిచేసే అధికారుల నుండి సిఫార్సు లేఖలు తీసుకువచ్చినా ఇక్కడ చెల్లుబాటు కాదంటే ఆశ్చర్యంలేదు. అలాంటిది ఈ ప్రైవేట్ పిఆర్‌ఒలు దగ్గరుండి మరీ తమపని చేసుకెళతారు. ప్రస్తుతం వేసవిసెలవులు తాకిడితో ప్రతిరోజూ సరాసరి లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వీరిలో 40వేలమంది వరకు సామాన్యభక్తులు ఉండటం విశేషం. వీరంతా గదులు దొరక్క అవస్థలు వర్ణనాతీతం. తిరుమలలో మొత్తం 7,300 వరకు గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు, ముఖ్యులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో సుమారుగా 700వరకు గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఓ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజువారీగా భక్తులకు కేటాయిస్తుంటారు. ఈ గదుల్లో 2వేల గదులు ఆన్‌లైన్‌లో భక్తులకు కేటాయిస్తారు. ఇక మిగిలిన గదులు రోజు తిరుమలకు వచ్చిన భక్తుల్లో పాలకమండలి పెద్దల సిఫార్సు లేఖలకు తొలిప్రాధాన్యతనివ్వాల్సి వస్తోందనే వ్యాఖ్యలు వినిపిస్తుంటాయి. ఆతరువాత కేంద్ర,రాష్ట్ర మంత్రులతో బాటు ఇతర ఉన్నతాధికారుల సిఫార్సు లేఖలకు రెండవ ప్రాధాన్యతగా ఉంటుంది. ఇతర రాష్ట్రాలకు చెందినమంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల లేఖలు కూడా గదుల కోసం తీసుకువస్తుంటారు. అవసరాన్ని బట్టి, గదుల లభ్యత బట్టి కేటాయింపు జరుగుతుంటుంది. కొన్ని సందర్భాల్లో ఉన్నతాధికారుల సిఫార్సు లేఖలను వసతికల్పన విభాగం అధికారులు ఖాతరుచేయలేకపోతున్నారంటే ఒత్తిడి ఏమేరకు ఉందో అర్థమవుతుంది. అయితే తిరుమలలో ప్రైవేట్ పిఆర్‌ఒల పెత్తనం మాత్రం ఎక్కువైందని కొందరు టిటిడి ఉద్యోగులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరీ వీరందరికీ గుర్తింపు కార్డులు లేకపోయినా ఎలా అనుమతినిస్తున్నారనేది ఆశ్చర్యమే.

రోజువారీగా భక్తులకు వసతి కల్పనలో సిఫార్సు లేఖలు ఒక్కొక్కరు పదుల సంఖ్యలో పంపుతుండటంతో అధికారులకు తలనొప్పి వ్యవహారంగా మారిందనేది తెలుస్తోంది.తిరుమలలో ఉన్న గదులు కేటాయింపుకు 40వేలమంది వరకు భక్తులకు వసతి కల్పించే అవకాశం ఉందనేది అధికారుల సమాచారం. ఆపై తిరుమలకు వస్తే యాత్రికుల వసతి సముదాయాలు పిఎసి 1,పిఎసి 2,పిఎసి 3 లలో విశాలమైన హాళ్ళు, లాకర్లు ,మరుగుదోడ్ల సౌకర్యం, స్నానపుగదులు ఇలా 15వేలమంది వరకు భక్తులకు వసతి పొందే వీలుంది.

# తెలంగాణలో నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహించిన గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా రద్దు కావడంతో .. నేడు (ఆదివారం) జరిగే పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) పకడ్బందీ చర్యలు చేపట్టింది. పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించనుంది.

పరీక్షల నిర్వహణకు జిల్లా కలెక్టర్లను జిల్లా అథారిటీగా, అడిషనల్ కలెక్టర్లను చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారులుగా నియమించారు. గతంలో నిర్వహించిన పరీక్షా కేంద్రాల కంటే ఈసారి తగ్గించారు. గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 1019 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఈ సారి 994 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 33 జిల్లాల్లోనూ నిర్వహిస్తున్నారు. ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) అధికారులు తెలిపారు. మొత్తం 503 పోస్టులకు గ్రూప్–1 నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది ఏప్రిల్‌లో జారీ చేసిన గ్రూప్–1 నోటిఫికేషన్‌కు 3,80,081 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో అక్టోబర్‌లో జరిగిన ప్రిలిమినరీ పరీక్షకు 2,86,051 మంది హాజరయ్యారు. నేడు(ఆదివారం) జరిగే ప్రిలిమినరీ పరీక్షకు 3,80,081 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో శనివారం రాత్రి 7 గంటల వరకు 3,00,836 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని కమిషన్ తెలిపింది. దరఖాస్తు చేసుకున్న వారిలో 79.15 శాతం మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుందని చెప్పారు.

పరీక్ష నేడు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నారు. జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీలో కలిపి 150 ప్రశ్నలకు పరీక్షను నిర్వహించనున్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి ఉదయం 8.30 గంటల నుంచే అనుమతిస్తారు. అభ్యర్థులు బూట్లను ధరించరాదు. మెహందీ పెట్టుకోవడం.. ఆభరణాలను ధరించడం అనుమతి లేదు. అభ్యర్థులు తమ ఐడెంటీ కోసం.. ఏదో ఒక ప్రభుత్వ గుర్తింపు కార్డును తమ వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. పాన్‌కార్డు, పాస్‌పోర్టు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు ఇలాంటి వాటిల్లో ఏదో ఒకటి ఒరిజినల్ కార్డును తీసుకెళ్లాల్సి ఉంటుంది.

# త్వరలో టిడిపిలోకి

≫ జిల్లాలోని రాజకీయ వర్గాల్లో సంచలనం కలిగించింది. మరో 8 నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఏకకాలంలో టిడిపి తీర్థం పుచ్చుకోవడం రాబోయే ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఈ ప్రభావం ఆయా పార్టీల్లో చూపనుంది. వైసిపికి గట్టి ఎదురుదెబ్బేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు.. అదే క్రమంలో టిడిపికి గట్టి అభ్యర్థులు చిక్కడం పార్టీ బలోపేతానికి ఉపయోగంగా ఉంటుందని టిడిపి శ్రేణులు పేర్కొంటున్నారు.ఈ నెల 13నుంచి జిల్లాలో లోకేష్ పాదయాత్ర జరగనున్నది. ఇందుకు టిడిపి శ్రేణులు సన్నాహాలు చేస్తున్నారు.

**వారం - వర్జ్యం**

**11-6-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
అష్టమి మ.03-29; పూర్వాభాద్ర సా.06-05
వర్జ్యం తె.03-10 ల 04-40
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

**వార్తాఫలం**

**మేషం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృషభం:** సామాన్య ధన లాభం. శ్రమ అధికం. క్రయ-విక్రయాలు యథాతథం.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** స్త్రీల వల్ల ఖర్చులధికం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**సింహం:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడికి లోనవుతారు.

**కన్య:** వృథా సంచారం చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** వ్యవసాయదారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆలోచనలు ఫలిస్తాయి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కనకదుర్గమ్మ ఆలయంలో ఆషాఢ వేడుకలు



శనివారం జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న పాలకమండలి చైర్మన్, ఇఓ తదితరులు

## పవిత్ర సారె, శాకముల సమర్పణకు భక్తులకు ఆహ్వానాలు

## జులై 1 నుండి 3వరకు శాకాంబరిగా కనకదుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, జూన్ 10, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో ఈ నెల 19 నుండి జులై 17వ తేదీవరకు ఆషాఢ మాసం సందర్భంగా జులై 1 నుండి 3 వరకు శాఖాంబరి ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆ క్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు, వైదిక కమిటీ, స్థానాచార్యులు, ఆలయ అధికారులు మరియు ఈవో'లు శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ పాలక మండలి చైర్మన్, ఈవో'లు మాట్లాడుతూ శాఖాంబరి ఉత్సవాలకు రైతులు, దాతలు ముందుకు వచ్చి శాఖములను అందించవలసినదిగా పిలుపునిచ్చారు. అలాగే ఆషాడమాసం అమ్మవారికి పవ్రిత సారె సమర్పణలో పలు భక్త బృందాలు పాల్గొంటాయని, అదే క్రమంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ఉమ్మడి దేవాలయాల కమిటీవారు గత సంవత్సరానికి లాగానే జులై 2న బ్రాహ్మణవీధి జమ్మిదొడ్డి నుండి సుమారు 5000 మందితో ఊరేగింపుగా బయలు దేరి ఆలయానికి చేరుకొని బంగారు బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు.

అలాగే ఉమ్మడి దేవాలయాల ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించ వలసినదిగా కమిటీ వారు ఆహ్వానించిన మేరకు జులై 14న ఉమ్మడి దేవాలయాల అమ్మవార్లకు పట్టువస్త్రాల సమర్పణ చేయనున్నట్లు తెలిపారు.

ఈ క్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ మాట్లాడుతూ ఆషాడమాసం వారాహి నవరాత్రోత్సవ మాసంగా పిలువబడుతుందని, అమ్మవారు ఉగ్ర సరూపం కావున అమ్మవారికి ఇష్టపూర్వకమైన పసుపు కుంకుమ సారె, చలువ పదార్థమైన చలిమిడి సమర్పించుకోవాలని, పూర్వ దేవాసుర సంగ్రామం ఏర్పడి, అసురుల ఆగడాలు పెచ్చుమీరి భూమి మీద క్షయము ఏర్పడి, దేవతలు పోరు సల్పలేక అమ్మవారిని ప్రార్థించగా శాఖములే అంబరములుగా అలంకృతురాలై అమ్మవారు క్షయమును దరి రాకుండా కాపాడిందని, అమ్మవారికి శాకాంబరములు సమర్పించడం ద్వారా అక్షయ పాడి పంటలతో రైతులు, ప్రజలు సుఖశాంతులతో వర్ధిలుతారన్నారు.

జులై 1 శనివారం ఉదయం 8.30గంటలకు విఘ్నేశ్వర పూజ, ఋత్విక్ వరుణ, పుణ్యాహ వాచనం, అఖండ దీపారాదన, అంకురార్పణ, సాయంత్రం 4 గంటలకు కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 2 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర హవనములు, మండప పూజ హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 3 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహా విద్యా పారాయణ మరియు హోమాలు, శాంతి పౌష్టిక హోమాలు, మండప పూజ అనంతరం ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణతో శాఖాంబరి ఉత్సవ పరిపూర్తి అవుతుందని, ఈ మూడు రోజులు భక్తులకు శాఖములతో చేయబడిన ప్రత్యేక కదంబ ప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబ, ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కృష్ణ, ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, స్థానాచార్యులు విష్ణుభట్ల శివ ప్రసాద శర్మ మరియు వైదిక సిబ్బంది ఐవిఎస్ బద్రీనాద్ బాబు, యువిఎస్ మురళీధర శాస్త్రి, మార్తి యజ్ఞనారాయణ శర్మ, రఘునాద్ శర్మ'లు పాల్గొన్నారు. ఆలయ పర్య వేక్షణలో భాగంగా ఆలయ చైర్మన్ చెప్పులు, లగేజి స్టాండ్‌ను సందర్శించి పలు సూచనలు చేశారు.

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకటరమణ రాగా, ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందచేశారు.

కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుతో పాటు పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య పాల్గొన్నారు.



పోలవరం ప్రాజెక్టుకు వెళ్లకుండా దేవినేని ఉమాను అడ్డుకున్న పోలీసులు

# పోలవరం వెళ్తుండగా దేవినేని అరెస్టు

## పలువురు టిడిపి మాజీమంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకున్న పోలీసులు

**పోలవరం, జూన్ 10, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టులో కొన్ని అవాంతరాలు జరిగాయనే నేపథ్యంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ఆదేశాలు మేరకు ప్రాజెక్టు పరిశీలనకు బయలుదేరిన టిడిపి మాజీ జలవనరుల మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావున పోలీసులు అడ్డకుని అరెస్టు చేసి బుట్టాయిగూడెం స్టేషన్‌కు తరలించారు. శనివారం ఉదయం టిడిపి నాయుకులు వస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో పోలవరంలో కన్నాపురం అడ్డరోడ్డు వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేసి రాకపోకల సాగించే వాహనాలను తనిఖీచేశారు. కొవ్వూరు నుండి వస్తున్న మజీ మంత్రి కేఎస్ జవహర్‌ను గోపాలపురం మండలం సాగిపాడు వద్ద ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుని పోలవరం మండలం ప్రగడపల్లి వద్ద పీతల సుజాతను పోలీసులు అడ్డకున్నారు. ఈ విషయం తెలుసుకున్న దేవినేని ద్విచక్ర వాహనంపై ఏజన్సీ ప్రాంతాలైన గుంజవరం మీదగా పోలవరం ప్రాజెక్టు వెళ్లడానికి ప్రయత్నించారు. అయితే పోలవరం ఏటిగట్లుపై డీఎస్పి, పోలీసులు ఉమాను వెళ్లకుండా అడ్డు కున్నారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో గైట్‌బండ్ కుంగిపోయిందని, ఎగువ కాపర్ డ్యాం నుండి సిపిజిలు ఏర్పాడామని జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాలు మేరకు ప్రాజెక్టు పరిశీలనకు రావడం జగిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరుగుతున్న అవకతవకల గురించి వైపల్యాలు గురించి సమాధానం చెప్పే ధైర్యం లేక మఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి టిడిపి నాయుకులను అరెస్టులు చేయుంచారని అన్నారు. ఇసుక కుంభ కోణం రెండు వేల కోట్లతో ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం వద్ద ఇసుక నింపే కార్యక్రమం చేపట్టారని, ఇసుకను ప్రాజెక్టు కు అతి సమీపంలో నుంచే తవ్వస్తున్నారని చెప్పారు. 81 కోట్లరూపాయలు గైట్‌బండ్ కుంగిపోయిందని దీని వల్ల వచ్చే వరదల్లో స్పిల్‌వే పై వరద నీరు ప్రభావం ఉంటుందన్నారు. డయా ఫ్రమ్ వాల్ పోయిందని 15 నెలలు పని జరపకుండా ఆపివేసి, 75 శాతం పనులు పూర్తి చేసి గిన్నిస్ బుక్ రికార్డు పొందిన నవయుగ ఏజన్సీని పంపేశారని చెప్పారు. అరెస్టు చేసిన దేవినేని ఉమను పోలవరం కన్వీనర్ బొరగం శ్రీను ని బుట్టాయి గూడెం పోలీస్ స్టేషన్‌కు, గన్ని వీరాంజనేయులు, ముప్పిడి వెంకటేశ్వరరావును గోపాలపురం పోలీస్ స్టేషన్‌కి తరలించారు.

## వేసవిసెలవుల ముగింపుతో

# ఏడుకొండలు కిటకిట



**తిరుమల,జూన్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ముగింపుకు చేరుకోవడం... వారాంతం కావడంతో శనివారం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. రెండవ శని, ఆదివారాలు రావడంతో శనివారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూ కాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల లైన్లు నారాయణ గిరి వరకు చేరాయి. వెలుపల లైన్లులో భక్తులు వేలమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఆరేడుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. భక్తజనంతో నిజంగానే కలియుగ వైకుంఠం భక్తజనసంద్రంగా మారింది. వైకుంఠం కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# టిడిపి ఆరిపోతున్న దీపం లాంటిది

## మంత్రి జోగి రమేష్



**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి ఆరిపోతున్న దీపం లాంటిదని ఎపి గృహ నిర్మాణాభివృద్ధి శాఖా మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. అటువంటి పార్టీ అధ్యక్షుడిగా ఉన్న చంద్రబాబు అబద్దాలతో ప్రజలను నమ్మించాలని చూస్తున్నాడని ఆరోపించారు. చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర చ్లేదన్నారు. ఆయన మాటలను ప్రజలు ఎంత మాత్రం నమ్మే స్థితిలో లేరన్నారు. శనివారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంత్రి జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోల్లో ఇప్పటికి ఏ ఒక్క వాగ్దానాన్ని నేరవేర్చ లేదన్నారు. 2014 నాటి టిడిపి ఎన్నికల ప్రణాళికలో సంవత్సరానికి 12 సిలిండర్లు ఇస్తానన్నారు. సబ్సిడీ కుడా ఇస్తానన్నారు. మరి ఎందుకు ఇవ్వలేదు? అన్నారు.

రూ.14,500 కోట్ల డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానన్నారు. చేయకుండా మహిళలను నిలువునా మోసం చేసారన్నారు. హైస్కూల్‌కు పిల్లలకు సైకిళ్లు ఇస్తానని మోసం చేసారన్నారు. నిరుద్యోగ భృతి పేరుతో యువతను మోసం చేసారన్నారు. మొదటి సంతకం చేసిన బెల్టు షాపులుకూడా ఎత్తివేయలేదన్నారు. ఇంకా వాటిని వృద్ధి చేసారన్నారు. కనీసం మంచినీళ్లు కూడా ప్రజలకు ఇవ్వలేదన్నారు. ఇంటింటికి మద్యం సరఫరా చేసారని ఆరోపించారు. ఇప్పుడు ఫీ-4 అనే మంత్రం అందుకున్నారన్నారు. మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? అన్నారు. పేదలను ధనవంతులను చేస్తానని చంద్రబాబు చెబుతున్నారన్నారు. పేదలకు ఇళ్ల కట్టిస్తామంటే న్యాయస్థానాలకు వెళ్లిన వ్యక్తి ఇప్పుడు ధనవంతులను ఎలా చేస్తారని జోగి రమేష్ ప్రశ్నించారు. చంద్రబాబు ఏ వాగ్దానం చేసినా ప్రజలను తాత్కాలిక ప్రయోజనాలు చూపించి నమ్మించడానికేనన్నారు. ఆయన రైతుల రుణమాఫీ విషయంలోను మోసపూరితంగా వ్యవహరించారన్నారు. చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును తాను అధికారంలో ఉంటే పూర్తి చేసేవాడినని గొప్పలు చెబుతున్నాడన్నారు. ఆయన హయంలో ప్రాజెక్టు నిర్మాణం మందుకు సాగలేదన్నారు. అడుగడుగున మోసపు మాటలతో జనాన్ని నమ్మించి భారీగా ప్రాజెక్టు నిధులు దోచుకున్నారన్నారు. చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణానికికన్నా భజనలు చేయించుకోవడానికి ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. చంద్రబాబు పోలవరాన్ని ఎటిఎం మాదిరిగా వాడుకున్నారని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు. తమ ప్రభుత్వ హయంలో పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అదీ ప్రజల మీద జగన్‌కి ఉన్న ప్రేమ అన్నారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసి సిఎం జగనే ప్రారంభిస్తారని తెలిపారు. సిఎం జగన్ కృషిఫలితంగా ఇటీవల పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నిధులను విడుదల చేసిందన్నారు. రూ.10వేల కోట్లుకుపైగా రెవెన్యూ లోటు నిధులను విడుదల చేసిందన్నారు. వచ్చే ఎన్నికలే చంద్రబాబుకు చివరి ఎన్నికలన్నారు.

# సచివాలయాల వ్యవస్థ సిఎం మానస పుత్రిక

## ప్రజలకు సత్వర లబ్దికి ప్రణాళికలు

## ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్,జూన్ 10 ప్రభాతవార్త:** ప్రజలకు సత్వర ప్రభుత్వ పథకాలను దళారులద్వారా కాకుండా సరాసరి సచివాలయాల ద్వారా, వాలంటీర్ల ద్వారా అందించాలనే మహోన్నత ఆశయంతోనూ, లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను రూపొందించి అమలు చేసారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శనివారం ఆయన ఏర్పేడు మండలం అంజిమేడు గ్రామంలో వైయస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ క్లీనిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

**విన్నూత్న పథకాలతో ప్రజలకు అండ:**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనా బాధ్యతలను చేపట్టిన తరువాత దళారులు, నాయకుల మధ్యవర్తిత్వం లేకుండా ప్రభుత్వ పథకాలను సరసరి ప్రజలకు అందించేందుకు వ్యవస్థలను రూపొందించారన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకం సరాసరి ప్రజల ఇంటి వద్దకే చేర్చాలన్నది ఆయన లక్ష్యంగా వివరించారు. అంతేకాక నిరుపేదలకు ఇంటి వద్దకు వైద్యసదుపాయాలు అందించుటకు డాక్టర్ వైయస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటరలను ఏర్పాటు చేసారన్నారు. ఎవరికైనా ఏదైనా వైద్య సదుపాయం కావాల్సి వచ్చినపుడు వాహనాలను వెతుక్కొని ఆసుపత్రికి వెళ్ళె బదులు తమ ప్రాంతంలోనే అందుబాటులో ఉంచుటకు హెల్త్ క్లినిక్ సెంటర్లను ఏర్పాటు చేసారన్నారు. భారత దేశంలో ఏ నాయకునికి రాని ఆలోచనలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వచ్చిందన్నారు. ప్రతి గ్రామంలో జగనన్న పాలనకు ప్రత్యక్ష నిదర్శనం సచివాలయాల భవనాలు నిలువెత్తు నిదర్శనం అన్నారు.



## ప్రధాని మోడీ నాయకత్వంలో

# దేశం అభివృద్ధి

## బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**తిరుమల,జూన్ 10ప్రభాతవార్తప్రతినిధి:** భారత దేశం అన్ని విధాలా అభివృద్ధిలో ముందంజలో ఉందని, ప్రధాని మోదీ నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధిదిశగా అడుగులేస్తున్నాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు ఉద్ఘాటించారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసి వారిలో సంతోషం చూస్తున్నామన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో శనివారం జరిగిన బహిరంగ సభకు విచ్చేసిన జెపి నడ్డా, సోము వీర్రాజు, ఎంపి సిఎం రమేశ్, రాష్ట్రఇన్‌ఛార్జి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్ తదితరులు శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో బిజెపి నాయకులందరూ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేశంలో మళీకత బిజెపి అధికారం చేపడుతుందని, ఎపిలో బిజెపి బలమైన శక్తిగా ఎదిగేందుకు స్వామివారి ఆశీస్సులు కోరామని తెలిపారు.

# తిరుమలలో మహా మాయగాళ్లు!

## ట్యాక్సీలకు వైట్‌బోర్డుతో హల్‌చల్



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సహజంగానే ట్యాక్సీలకు ఉండే ఎల్లోబోర్డుకు బాధలు తప్పవని సొంతవాహనాల్లా వైట్‌బోర్డుకే ప్రాధాన్యతనిస్తారు ప్రయాణీకులు. అయితే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో పోలీసులు విస్తుపోయేలా ఏకంగా ట్యాక్సీలకు వైట్‌బోర్డు(సొంత వాహనాలు)తగిలించుకుని ఎంచక్కా ప్రయాణీకులైన భక్తులను ఎక్కించుకుని తిరిగేస్తున్నారు. అటు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను ట్యాక్సీలుగానే చెల్లిస్తున్నా అలిపిరి టోల్‌గేట్‌లో వైట్‌బోర్డు క్రింద టోల్‌ఫీజు కట్టేసి తిరుమలకు వచ్చేస్తున్నారు. కొండపై ఇలా వైట్‌బోర్డులు తగిలించుకుని ప్రయాణీకులను ఎక్కించుకుని కొండంతా చుట్టేస్తుండటంతో ఏకంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించేస్తున్నారు. రెండు రోజులు క్రిందట తిరుమల ట్రాఫిక్ పోలీసులకు అనుమానం రావడంతో ఉన్న ఫళంగా రాంభగీచా బస్టాండు, వరాహస్వామి అతిథిగృహాలు, ఆర్టీసిబస్టాండు ప్రాంతాల్లో పలు కార్లు, ఇన్నోవాలు తనిఖీ చేయడంతో ఈ రహస్యం వెలుగుచూసింది. దీంతో తిరుమల పోలీసులను మస్కాకొట్టేలా కొందరు ట్యాక్సీల డ్రైవర్లు వ్యవహారం తయారైందని గుర్తించారు. దీనిపై తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేయడంతో దుమారం రేపింది. సొంత వాహనాల ముసుగులో ట్యాక్సీలను నడుపుకుంటూ తిరుమలలో పోలీసులను మస్కాకొడుతున్న మహా మాయగాళ్ల వ్యవహారం సంచలనంగా మారింది. తిరుమలకు ప్రతిరోజూ దాదాపు ఐదువేల పైగా వాహనాలు యాత్రికులతో వస్తున్నాయి. ఇందులో తిరుపతి, తిరుమలకు చెందిన వాహనాలు మూడువేల వరకు ఉన్నాయి. వీటిల్లో సగానికి పైగా నాలుగుచక్రాల వాహనాలు ట్యాక్సీలు(పసుపురంగు బోర్డు)రెండువందల లోపు సొంత వాహనాలు (వైట్‌బోర్డువి)తిరుగుతున్నాయి. తిరుమలలో ట్రాఫిక్ సమస్య అధిగమించేందుకు, యాత్రికులకు ఇబ్బంది లేకుండా సొంత వాహనాలను జిఎన్‌సి టోల్‌గేట్ నుంచి ఆర్టీసి బస్టాండు మీదుగా ఎస్ఎన్‌సి, ఎస్ఎంసి పద్మావతి విచారణ కార్యాలయం, శ్రీవారి ఆలయం వరకు అనుమతినిస్తారు. అదే ట్యాక్సీవాహనాలకు కొంత నిబంధనలు ఉన్నాయి. రింగురోడ్డుమీదుగా వరాహస్వామి అతిధిగృహాలు, శ్రీవారిపాదాలు, రాంభగీచా బస్టాండు సమీపంలో వరకు అనుమతిఉంది. ఈ కారణంగా ట్యాక్సీలు తిరుమల నుంచి యాత్రికులను తిరుపతికి దించడం, తిరుమలలో కొన్ని చోట్లవరకే పరిమితం. గిట్టుబాటు రావడంలేదని ఏకంగా ట్యాక్సీవాహనాలను వైట్‌బోర్డు వేసుకుని విచ్చలవిడిగా తిరిగేస్తున్నారు. సందట్లో సడేమియా అన్నట్లు మద్యంసేవించి డ్రైవర్లు వాహనాలను తిరుమలకు నడుపుతుండటం మరో సంచలనం. తరచూ జిఎన్‌సి టోల్‌గేట్‌లో ట్రాఫిక్ పోలీసులు బ్రీత్‌అనలైజర్‌తో తనిఖీలు మొదలుపెట్టారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతోనే

# సంక్షోభంలో వ్యవసాయం

## ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య

## ఉరవకొండ నుండి మొదలైన రైతు గర్జన ప్రచార జాత



ఉరవకొండలో రైతు గర్జన ప్రచార జాత ప్రారంభ సభలో మాట్లాడుతున్న రామచంద్రయ్య

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలవల్లే నేడు వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందని దీని ఫలితంగానే దేశ వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు వ్యవసాయం గిట్టుబాటుకాక ఆత్మహత్యలు చేసుకొంటున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య అన్నారు. తుంగభద్ర ఎగువ కాలువను ఆధునికీకరణ, హంద్రీనీవా కాలువ వెడల్పు, మరొక సమాంతర కాలువ నిర్మాణం, అప్పర్ భద్ర నవలి అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలు ఆపాలని, పంటనష్ట పరిహారం, గిట్టుబాటు ధరలు, పంట రుణాల మాఫీ ప్రకటించాలన్న డిమాండ్లతో సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేపట్టిన రైతు గర్జన ప్రచార జాతను అనంతపురం జిల్లా ఉరవకొండలో శనివారం ఉదయం ఆయనతోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రైవేటు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య మాట్లాడుతూ 140 కోట్ల మంది ప్రజలకు అన్నం పెట్టే రైతులను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, పంట రుణాలు, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలోనూ వివిధ కారణాలతో పంట నష్టపోతే పరిహారం అందించి ఆదుకోవడంలో విఫలమవుతున్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే స్వామినాధన్ కమీషన్ సిఫార్సులు అమలు చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం వాటిని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం వస్తుందని ప్రకటించడం శోచనీయమన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి తమ పార్టీ అధికారంలోకివస్తే 3,500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. అనంతపురం జిల్లాలో వర్షాలకు పండ్ల తోటలను సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయినా వారికి పరిహారం ఇవ్వలేదని వాపోయారు. తుంగభద్ర జలాశయం నుంచి కేటాయించిన నీరు రాకపోవడంతో రైతులకు నష్ట జరుగుతోందని, 54 టీఎంసీల నీటిని జల చౌర్యం చేశారని ఆరోపించిన రామచంద్రయ్య ఇప్పుడు అక్రమంగా అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మించడంవల్ల రాయలసీమతోపాటు బళ్లారి రైతులకు తీరని నష్టం కలిగించడానికి పూనుకొందన్నారు.

ఈ ప్రాజెక్టు పూర్తీ అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుందని అయితే అక్రమ నిర్మాణాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతమాత్రం స్పందించడం లేదన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రచార జాత అనంతరం 21న కలెక్టరేట్ ముందు రైతు గర్జన సభ ఉంటుందని రైతులు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.



నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి

# నారా లోకేష్‌ను కలిసిన ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి

**బద్వేలు, జూన్ 10 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్ర బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు క్రాస్ రోడ్‌కు చేరుకోవడంతో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మంత్రి నారా లోకేష్‌కు సాదర స్వాగతం పలుకుతూ ప్రత్యేకంగా సన్మానించారు. బద్వేలు నియోజకవర్గంలో పాదయాత్ర ముగింపు అయిన వెంటనే నెల్లూరు జిల్లాలోకి అడుగుపెట్టగానే మొదటగా వచ్చేది ఉదయగిరి నియోజకవర్గం అయినందున ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నారా లోకేష్‌తో కలిసి సంభాషణ కలిపారు. ఇక రెండు, మూడు రోజులలోనే ఉదయగిరి నియోజకవర్గంలో అడుగు పెడుతున్న సందర్భంగా నారా లోకేష్ పర్యటనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ముందుగా లోకేష్‌తో కలిసి మాట్లాడి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి రావడంతో నెల్లూరు జిల్లా రాజకీయాలలో ప్రకంపనలు మొదలయ్యాయి. బద్వేలు నియోజకవర్గంలో కూడానాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండడం వలన లోకేష్‌తో కలిసి పాదయాత్ర చేయడమే కాకుండా నెల్లూరు జిల్లాలోకి స్వాగతం పలికేందుకు వచ్చినట్లు తెలిసింది.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంకోసం, మార్కెట్లో కొనుగోలు సమయంలో జరిగేదోపిడీని అరికట్టేందుకు తప్పనిసరి ధరకు హామీఇచ్చేందుకు ప్రభుత్వం కనీసమద్దతు ధర విధానాన్ని అనుసరిస్తోంది.దేశంలోని రైతులందరికీ వారు పండించే పంటలకు కనీసమద్దతు ధరను కేంద్రప్రభుత్వం ప్రకటిస్తుంది.తద్వారా రైతులకు భరోసా కల్పించడంతోపాటు, దేశానికి ఆహార లోటు నుండి మిగులు వైపు నడిపించడంలో కనీస మద్దతు ధర కీలకంగా పనిచేసింది.గతంలో పంటల సాగుగిట్టుబాటుకాదన్న కారణంతో వరి,గోధుమ వంటి పంటలు పండించేందుకు రైతులు వెనుకాడేవారు.వీటిని పండించాలంటే నీటి వసతితో పాటు, అధిక శ్రమ కూడా అవసరం. కాబట్టి రైతులను ధాన్యం సాగు వైపు మళ్లించేందుకు ప్రోత్సాహం కింద కనీస మద్దతు ధర పద్ధతిని ప్రవేశట్టారు. 1966-67 ఆర్థిక సంవత్సరంలో మొట్టమొదటిసారి కేంద్రప్రభుత్వం కనీసమద్దతు ధరను ప్రకటించింది.గోధుమ పంటకు క్వింటాలుకు 54 రూపాయల చొప్పున కనీస మద్దతు ధరప్రకటించి ఈ విధానానికి శ్రీకారంచుట్టింది. తుపరి వరి, ఇతర పంటలకు కూడా క్రమేపీ కనీస మద్దతుధర పరిధిలోకి కేంద్రంతీసుకొచ్చింది. ఈ విధానం సత్ ఫలితాలను ఇవ్వడంతో ప్రస్తుతం మన దేశం గోధుమ, వరి ధాన్యంతో పాటు,వివిధ పంటల్లో స్వయంసమృద్ధి సాధించడంతో పాటు, ఎగుమతులు కూడా చేస్తోంది. సాధారణంగా ప్రతీ ఏటాఖరీఫ్,రబీ రెండుపంట కాలాలకు కేంద్రప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటిస్తోంది. ప్రస్తుతం కనీస మద్దతు ధర పరిధిలో 23పంటలు ఈ జాబితాలోఉన్నాయి. వాటిలో వరి,గోధుమ,సజ్జలు,మొక్కజొన్న,బార్లీ, రాగి, జొన్న,కందులు,శనగలు, మినుములు, పెసలు,పొద్దు తిరుగుడు,వేరుశెనగ, మొక్కజొన్న,ఆవాలు వంటివి ఉన్నాయి.వీటితోపాటు, వాణిజ్యపంటలైన పత్తి,జనపనార,చెరుకు,మిర్చి, ఎండుకొబ్బరి వంటివిఉన్నాయి. శ్రామికశక్తిసహా అనేకసూత్రాలు,నిపుణుల కమిటీ ఆధారంగా కేంద్రం కనీస మద్దతు ధరను ప్రకటస్తుంది.

# రైతుకు మద్దతు ధర కలిసొచ్చేనా?

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు ఎప్పుడూ నిరాశే ఎదురవుతోంది. కేంద్ర, రాష్ట్రాల వైఖరితో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు వ్యవసాయ పంటల నిమిత్తం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాని దుస్థితినెలకొంది. యేటా పెట్టుబడులు పెరుగుతున్నా, మద్దతు ధరలు మాత్రం ఆమేరకు పెరగడం లేదు. మద్దతు ధరలపై డాక్టర్ స్వామినాధన్ కమిటీ నివేదికను పట్టించుకోవడం లేదు. కేంద్ర ధరల నిర్ణయాక కమిటీ ఆధ్వర్యంలో 50 శాతానికి పైగా పెంచి మద్దతు ధరలను ప్రకటిస్తున్నట్లు చెబుతున్నా తక్కువ పెట్టుబడి పెడుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడం విచిత్రం. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులకు తోడు ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణంగా తగ్గిన దిగుబడులకు తోడు, గిట్టుబాటు కాని మద్దతు ధరలతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీనికి తగినట్లుగా మద్దతు ధర గిట్టుబాని కాని పరిస్థితుల్లో రాష్ట్రాలు తమవంతు అదనపు సాయం అందించేందుకు ముందుకు రావడం లేదు. దీంతో కనీస గిట్టుబాటు ధర దక్కక ఏటా నష్టాలను చవిచూస్తున్నారు. ఉత్పాదక ఖర్చులు బారెడుంటే, రాబడి మూరెడుగా ఉంటోంది. మద్దతు ధరలను నిర్ణయించే ముందు తక్కువ పెట్టుబడి ఉన్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడంతో ఎక్కువ పెట్టుబడి ఉన్న రాష్ట్రాల్లో రైతులకు ఇవి గిట్టుబాటు కావడం లేదు. కేంద్రం మద్దతు ధరలు ప్రకటించే ముందు ఉత్తరాది రాష్ట్రాల్లో పండించే పంటలకు, దక్షిణాది రాష్ట్రాల్లో పండించే పంటలకు చాలా తేడా ఉంటుంది. వ్యవసాయ ఖర్చులు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా ఉంటాయి. రాష్ట్రాల వారీగా సాగు ఖర్చులను పరిగణలోకి తీసుకోకుండా మద్దతు ధరను నిర్ణయించడంతో దక్షిణాది రాష్ట్రాల్లోని రైతులకు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఈ మేరకు ఇటీవల సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించిన ఖరీఫ్ పంటలకు సంబంధించి కనీస మద్దతు ధరలు చూస్తే రైతులకు మిగిలేది ఏమిటనేది ప్రశ్నార్థకమే అవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం 2023-24లో రైతులు పండించే పంటలకు మద్దతు అంతంత మాత్రమే. దీంతో రైతులకు మిగిలేది కష్టం, నష్టం అనేది స్పష్టమవుతోంది. రైతులు పంటల సాగు కోసం పెడుతున్న పెట్టుబడి ఖర్చులపై రాష్ట్ర వ్యయ, ధరల కమిషన్ (సీఏసీపీ)కి పంపింది. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో క్వింటా వరి సాధారణ రకం ధాన్యానికి అయితే 3,300 రూపాయలు, ఏ గ్రేడ్ ధాన్యం పండించాలంటే 3,400 రూపాయలు, పత్తికి 11 వేల రూపాయలు, మొక్కజొన్నకు 2 వేల రూపాయలు, సోయా పంటకు 4,500 రూపాయలు రైతులు గత ఏడాది పెట్టుబడి పెట్టారు. దీనికి తోడు విత్తనాలు, యంత్రాలు, డీజిల్, కూలీలు ఇతరత్రా అన్ని రకాల ఖర్చులు కలుపుకొంటే ఈ ఏడాది ఇంకా పెరుగుతాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోకుండా పెట్టుబడి ఖర్చులో కనీసం మూడొంతులైనా లేకుండా కొత్త మద్దతు ధరలు (2023-24) నిర్ణయించడం రైతులకు ఏ మాత్రం గిట్టుబాటు కాని పరిస్థితి. క్వింటాలుకు వరి ధాన్యం పండించాలంటే 3,300 రూపాయలు ఖర్చు అవుతుంటే, అంతకంటే 1,117 రూపాయలు తగ్గించి 2,183 రూపాయలు మాత్రమే మద్దతు ధర ఇస్తే రైతులకు నష్టం రావడం తప్పని సరి. వరి సాధారణ రకానికి కనీస మద్దతు ధర 2022-23 సంవత్సరంలో క్వింటాలుకు 2,040 రూపాయలు ఉండేది. తాజాగా ఇప్పుడు దానికి 143 రూపాయలు పెంచిది. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇప్పటి వరకూ 2,060 రూపాయలు ఉండగా దానికి 143 రూపాయలు పెంచి తాజాగా 2,203 రూపాయలకు పెంచింది. ఇక పత్తి పంట పరిస్థితి చూస్తే దీన్ని సాగు చేయాలంటే రైతులకు క్వింటాలుకు 11 వేల రూపాయలు ఖర్చవుతుంది. అయితే అంతకన్నా 3,980 రూపాయలు తగ్గించి కొత్త మద్దతు ధర ప్రకటించింది. ఇలా వివిధ పంటలకు మద్దతు ధర రైతులకు గిట్టుబాటు అయ్యే అవకాశం కనిపించడం లేదు. వీటిని బట్టి చూస్తే పత్తి పంట సాగు చేయడానికి రైతులు పెట్టుబడి ఖర్చును జాతీయ స్థాయిలో సగటు లెక్కగట్టి దానిపై 50శాతం కలిపి ఇస్తున్నామని కేంద్రంచెబుతున్నా క్షేత్ర స్థాయిలో రైతులకు గిట్టుబాటు అయ్యే అవకాశం కనిపించడం లేదు. అలాగే హైబ్రీడ్ జొన్నలు క్వింటాలుకు 2,970 రూపాయల నుండి 210 రూపాయలు పెంచి 3,180 రూపాయలు, రాగులకు 3,578 రూపాయలకు 268 రూపాయలు పెంచి 3,846 రూపాయలకు, వేరుశెనగకు 527 రూపాయలు పెంచి 6,377 రూపాయలు చేసింది. అంతకుముందు ఇది 5,850 రూపాయలుగా ఉండేది. బార్లీ ధరను 100 రూపాయలు పెంచడంతో క్వింటాలు ధర 1,735 రూపాయలు పెరిగింది. శనగలు కనీస మద్దతు ధరను 5,230 రూపాయల నుండి 5,335 రూపాయలకు, మైసూరు పప్పు పంట మద్దతు ధరను 500 రూపాయలు పెంచడంతో క్వింటాల్ ధర 6,000 రూపాయలు, ఆవాల కనీస మద్దతు ధరను 5,050 రూపాయల నుండి 5,450 రూపాయలకు పెంచింది. గోధుమలకు కనీస మద్దతు ధరను 110 రూపాయలు పెంచడంతో క్వింటాలు ధర 2,125 రూపాయలకు చేరింది. కుసుమ పంట మద్దత ధరపై 209 రూపాయలు పెంచింది. దీంతో క్వింటాలు ధర 5,650 రూపాయలకు పెరిగింది. ఉత్పత్తి వ్యయంపై కనీసం 50 శాతం అధికంగా రైతుకు గిట్టుబాటు కలిగేలా కనీస మద్దతు ధరను లెక్కించినట్లు కేంద్రం చెబుతోంది. సజ్జలు, కందులు, మినుములు, సన్‌ఫ్లవర్ గింజలు, సోయాబీన్స్,వేరుశెనగ పంటలకు కనీస మద్దతుధర ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం కన్నా ఎక్కువ లాభం వచ్చేలా ధరలు నిర్ణయించినట్లు స్పష్టం చేసింది. పెరిగిన ధరల ప్రకారం ఉత్పత్తి వ్యయంపై సజ్జలు85శాతం, కందులు 60 శాతం, మినుములు 59 శాతం, సన్‌ఫ్లవర్ గింజలు 56శాతం, సోయాబీన్స్ 53 శాతం, వేరుశెనగ 51 శాతం మేర కనీస మద్దతు ధర నిర్ణయించినట్లు కేంద్రం తెలిపింది.దేశీయ అవసరాలకు సరిపడినంత నూనె గింజలు, పప్పు దినుసుల ఉత్పత్తి లేకపోవడంతో దిగుమతులపై కూడా ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు వరి, గోధుమ వంటి పంటల విషయంలో అవసరాన్ని మించి దిగుబడివస్తోంది. అన్ని రకాల పంటలను దేశ అవసరాలకుసరిపడా దేశీయంగానే ఉత్పత్తి చేయాలని కేంద్రం భావిస్తోంది. ఆ మేరకు పప్పు దినుసులు, నూనె గింజల కనీస మద్దతు ధరలను పెంచడం ద్వారా రైతులను ఈ పంటల సాగు దిశగా ప్రోత్సహించవచ్చని ఆలోచన చేస్తోంది. ఇక కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రాష్ట్రంలో గిట్టుబాటుకాని నేపథ్యంలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు దానికి అదనంగా మరికొంత మొత్తాన్ని ప్రకటించడం సర్వసాధారణం. కర్ణాటక, తమిళనాడు, మహా రాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం ప్రకటించే మద్దతు ధరలకు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల నుండి 700 రూపాయల వరకూ భరిస్తూ రైతులకు నష్టంలేకుండా సహాయం చేస్తున్నాయి. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం రెండు ప్రభుత్వాలు అటువంటి అదనపు ఆర్థిక సాయాన్ని చేయకుండా చోద్యం చూస్తున్నాయి. దీంతో పెట్టుబడులు కూడా రాక చేసిన అప్పులు తీర్చలేకపోతున్నారు. ●




# ఉనికి పాట్లు!

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు, బిజెపి ఓటమి వచ్చే లోక్‌సభ ఎన్నికలకు కొత్త సమీకరణాలను సృష్టించనున్నాయా? అవుననే సమాధానమే వినిపిస్తోంది. కాంగ్రెస్ సాధించినఅఖండ విజయం బిజెపి, జెడిఎస్‌లను ఉలిక్కిపడేలా చేసింది. ముఖ్యంగా కింగ్ అవుదామనుకొన్న జెడిఎస్ కింగ్ మేకర్ కూడా కాలేకపోయింది. ఈ పరాభవం నుంచి మేల్కొనకపోతే, రానున్న సాధారణ ఎన్నికల్లో మరిన్ని మెట్లుదిగవలసి వస్తుంది. దేవెగౌడ, కుమారస్వామి నాయకత్వంలోని గతంలో చక్రం తప్పిన పార్టీయే అయినా, అతిగా పెరిగిన అతిశయం జెడిఎస్‌ను గట్టి దెబ్బ కొట్టినట్లుగా కనిపిస్తుంది. మేలో జరిగిన కన్నడ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ప్రధాని దేవెగౌడ ఒక ప్రకటన చేస్తూ ఇక తాము కింగ్‌మేకర్లం కాదనీ, కింగ్‌లు అవుతామనీ చాలా ధీమాగా అన్నారు. అయితే ఎన్నికల ఫలితాలు ఆయన ఆశలపై నీళ్లుచల్లాయి. మళ్లీ సిఎం కావాలనుకున్న కుమారస్వామి ఆశలు ఆవిరైపోయాయి. ఆయన సిఎం కాలేకపోవడమే కాదు, ఆ పార్టీ గతంలో తెచ్చుకొన్న సీట్లను కూడా కోల్పోయింది. ఒక్కమాటలో చెప్పాలంటే జీవచ్ఛవంలా నిలబడింది. ఇదే సరళి కొనసాగితే కొద్దినెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలు ఆ పార్టీ రెండో చెంపను కూడా పగులగొడతాయి. అందుకే ఎవరితో చేతులు కలిపి ఉనికిని కాపాడుకోవాలా! అని ఆలోచిస్తున్నట్లుగా కనిపిస్తోంది. దేవెగౌడ, కుమారస్వామి గత నెలరోజులుగా చేస్తున్న ప్రకటనల తీరుచూస్తే, వారు బిజెపికి దగ్గరవుతున్నట్లే అనిపిస్తుంది.బిజెపికి కావలసింది కూడా అదే. కాంగ్రెస్‌ను ఈసారి దెబ్బతీయాలంటే మరోప్రాంతీయ శక్తితో చేతులు కలపవలసిన అవసరాన్ని గ్రహించింది. అందుకే కావొచ్చు. సందర్భం వచ్చినపుడల్లా ప్రధాని మోడీ కూడా మాజీ ప్రధాని దేవెగౌడను ఏదో్కో విధంగా ప్రశంసించడం కనిపిస్తోంది. అయితే బిజెపితో జెడిఎస్ చేతులు కలిపితే బిజెపికి ప్రయోజనం ఎంత? జెడిఎస్‌కు కలిగే లాభమెంత? అన్నది పరిశీలించవలసి ఉంది. బిజెపికి వ్యతిరేకంగా, దేశవ్యాప్తంగా ఒక ప్రతిపక్ష కూటమి ఏర్పాటు చేయడానికి ఇప్పటికే ప్రయత్నాలు గట్టిగా జరుగుతున్నాయి. నితీష్‌కుమార్ కాలికి బలపం కట్టుకొని అన్ని రాష్ట్రాలు తిరుగుతూ బిజెపికి వ్యతిరేకం గా ఎందరు ముందుకువస్తారో ప్రయత్నిస్తున్నారు. ఇటు కెసిఆర్ కూడా మరోవైపునుంచి అటువంటి ప్రయత్నాలే చేస్తున్నారు. వారిద్దరు వేర్వేరుగా చేస్తున్న ఈ ప్రయత్నాలలో కుమారస్వామి తొలుత కెసిఆర్ వైపు మొగ్గు చూపినా, గతనెల ఎన్నికల తర్వాత నుంచి ఆయన వైఖరిలో చాలా మార్పు కనిపిస్తోంది. విపక్ష కూటమి ఏర్పాటు కంటె, బిజెపికి చేరువకావడమే మంచిదనే అభిప్రాయం తండ్రి, కొడుకులిద్దరిలోను స్పష్టంగా కనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో కూడా కొన్ని సీట్లు సాధించకపోతే కేడర్ దూరమయ్యే ప్రమాదం ఉన్నది గనుక, బలమైన పార్టీతో చేతులు కలపడమే మంచిదనేఅభిప్రాయం వారిలోకనిపిస్తోంది. బిజెపితోపొత్తు కుదుర్చుకొంటే కనీసం 3,4 ఎంపీ సీట్లయినా వచ్చే అవకాశం ఉన్నదిగనుక అదే మేలని భావించి విపక్షకూటమి యత్నాలకు దూరంగా ఉంటున్నారు.2019 ఎన్నికల్లో జెడిఎస్ ఒక్క ఎంపి సీటును మాత్రమే గెలుచుకొంది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 37అసెంబ్లీ సీట్లు గెలుచుకొని కర్ణాటకలో బలమైన రాజకీయ శక్తిగా నిలబడింది. ఆ ఎన్నికల్లో జెడిఎస్‌కు 18శాతంపైగా ఓట్లు లభించడం గమనించవలసిన విషయం.కానీ గతనెల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గట్టిదెబ్బనే తినవలసి వచ్చింది. అసెంబ్లీసీట్లు 18కి పడిపోయాయి. ఓట్ల శాతం కూడా 13కు తగ్గిపోతుంది. అందుకు చాలా కారణాలే కనిపిస్తాయి. 1999 ఎన్నికల్లో జెడియు నుంచి విడిపోయి జెడిఎస్‌గా అవతరించిన ఆ పార్టీ అతి తక్కువ స్థానాలను గెలుచుకున్నది కూడా ఈ ఎన్నికల్లోనే.2004లో 58స్థానాలను గెలిచి, బిజెపితో కలిపి అధికారంలోకి వచ్చిన జెడిఎస్ అప్పటినుంచి కింగ్‌మేకర్ పాత్రనే పోషిస్తోంది. 2008లో 28, 2013లో 40, 2018లో 38సీట్లను గెలుచుకొని ఒక ప్రబలమైన రాజకీయ శక్తి గానే నిలబడింది. గత ఐదు ఎన్నికల్లోరెండుసార్లు ప్రభుత్వ ఏర్పాటులో చక్రంతిప్పిన పార్టీగా కింగ్‌మేకర్ అనిపించుకొంది.ఈసారి కూడా తనకు సీట్లు అధికంగానే వస్తాయనీ,ఫలితాల తర్వాత కాంగ్రెస్, బిజెపిలలో ఎవరికైనా తనమద్దతు అవసరం కావొచ్చనీ భావించింది.కానీ కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీరావడం, తనకు అతి తక్కువసీట్లు రావడంతో జెడిఎస్ డీలాపడిపోయింది.అందుకే లోక్‌సభ ఎన్నికలకైనా బిజెపితో చేతులు కలిపి ఓనాలుగు సీట్లు సంపాదించాలనే ఆలోచన చేస్తోంది. గతవారం జరిగిన ఒడిశా రైలు దుర్ఘటన అనంతరం అన్నివిపక్షాలు రైల్వేమంత్రి అశ్విన్ రాజీనామాను డిమాండ్ చేస్తే,ఆయన చాలాబాగా పనిచేసున్నారంటూ దేవెగౌడ, కుమారస్వామి కితాబునిచ్చారు. కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవాన్ని ఇతర విపక్షాలు బహిష్కరించగా దేవెగౌడమాత్రం స్వయంగాహాజరయ్యారు.బలమైన ప్రభావంచూపినా, చూపకపోయినా దేవెగౌడ తీసుకొనేనిర్ణయం మాత్రం సంచలనమే కలిగిస్తుంది.ఆయన తాజావైఖరిఅందుకే అందరిలో అనుమానాలు కలిగిస్తోంది.కర్ణాటకలో చాలా బలమైన వర్గమైన వొక్కళిగల్లో జెడిఎస్‌కు ఇంకా మద్దతు బాగానే ఉన్నదిగనుక బిజెపి కూడా ఆపార్టీ పొత్తును కాదనక పోవచ్చు. గతంలో రెండుపార్టీలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనుభవం కూడా ఉంది. ఒకవేళ రెండుపార్టీల మధ్యపొత్తు ఏర్పడితే దానివల్ల బిజెపి కంటె జెడిఎస్‌కే ఎక్కువలాభం చేకూరుతుంది. దేవెగౌడ, కుమారస్వామి నుండి బిజెపికి ప్రతిపాదన వెళ్లిందనీ,వారి నుండి సమాధానం లభించవలసిఉన్నదనీ వినిపిస్తోంది.అదే జరిగితే జెడిఎస్‌తోకలిసి బిజెపి కొత్తవ్యూహం రూపొందించవచ్చు. ముందు ముందు సమీకరణాలు ఎలా మారుతాయో చూడాలి. ●


దేవెగౌడ

# నైతిక విలువలకే పట్టం

బ్రిటన్

**గన్ని మోహన్**


బ్రిటన్ కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడిగా ప్రధానిగా ఏడాదికంటే తక్కువ కాలమే పనిచేసి రాజీనామా చేసిన బోరిస్‌జాన్సన్ ఇపుడు ఎంపిగా కూడా రాజీనామా చేసారు. పాలనాపగ్గాలు చేపట్టినప్పటి నుంచి సవాళ్లు, సమస్యలతో ఎదురీదిన బోరిస్ తన కేబినెట్‌లోని ఆర్థికమంత్రి ఇతర మంత్రులతో అభిప్రాయభేదాలు రావడం ఆయనకు తీవ్రస్థాయి ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇపుడు ప్రధానిగా తాను పనిచేసిన కాలంలో పార్టీగేట్ కుంభకోణం అంటూ ఆయనపై ఆరోపణలు వెల్లువెత్తాయి. బ్రెగ్జిట్ అనంతర సమస్యలతోపాటు ప్రధానిగాయన ఉన్న కాలంలోనే కొవిడ్ నిబంధనలు ఉల్లంఘించారని, లాక్‌డౌన్ నిబంధనలు బేఖాతరుచేసి ఆయన నివాసం 10 డౌనింగ్‌స్ట్రీట్‌లో ఆయన సన్నిహితులకు పార్టీలు ఇచ్చారన్న దుమారం రేగింది. దీనితో తాను నిబంధనలు ఉల్లంఘించలేదని పార్లమెంటును సైతం తప్పుదారి పట్టించారని, ఆయన పార్టీతోపాటు ఎంపిలు కేబినెట్ సహచరుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. అంతటితో ఆగలేదు. ఈ ఆరోపణలు, కుంభకోణాలతోనే ఆయన కన్సర్వేటివ్ పార్టీప్రధానిగా పదవి నుంచి దిగిపోవాల్సి వచ్చింది. అలాగే ఆర్థిక వ్యవస్థలో పన్నుల విధింపుపరంగా కూడా ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. కొవిడ్ ప్యాకేజి అమలుపైనా ఆనాటి ఆర్థికమంత్రి రిషిసునక్‌తో బోరిస్‌కు విభేదాలు పొడసూపాయి. దీనితో అటు పార్టీపరంగాను ఇటు ప్రజల్లోను బోరిస్‌పై వ్యతిరేకత పెరిగింది. ప్రధానిగా రాజీనామా చేసిన బోరిస్ ఇపుడు ఏకంగా తన ఎంపి పదవికి సైతం రాజీనామా చేయాల్సి వచ్చింది. బ్రిటన్ పార్లమెంటు సభా హక్కుల కమిటీ ఆయనకు నోటీసు జారీచేసి సంజాయిషీ కోరింది. దీనిపై మనస్తాపానికి గురయిన బోరిస్ జాన్సన్ ముందస్తుగానే గౌరవప్రదంగా తప్పుకోవడం మంచిదని భావించి తక్షణమే అమలుకు వచ్చేవిధంగా రాజీనామా చేసారు. కేవలం అతికొద్ది మంది చేసిన కుట్రల కారణంగానే తాను వైదొలగాల్సి వస్తోందని, అందుకు తానేమీ బాధపడటంలేదని, తనదారిలో తాను వెళతానని చెప్పుకొచ్చారు. అయితే హక్కుల కమిటీ ఛైర్‌పర్సన్, సభ్యులు సైతం ఏకపక్షంగా సాక్ష్యాధారాలను పరిశీలించకుండానే పక్షపాతంతో తనపై వ్యాఖ్యలు చేయడం బాధించిందని బోరిస్ పేర్కొంటూ ఆయన రాజీనామా చేయడం బ్రిటన్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. అలాగే ఈ హౌస్‌కమిటీ ఒక కంగారూ కోర్టు తరహాలోనే వ్యవహరించిందని కూడా విమర్శలు చేసారు. ఉక్స్‌బ్రిడ్స్ అండ్ సౌత్ రూయిస్లిప్ స్థానం నుంచి ఎన్నికైన బోరిస్‌జాన్సన్ 2015 నుంచి ఆ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2010లో ఏర్పాటైన ఈ నియోజక వర్గం నుంచి జాన్సన్ గత ఎన్నికల్లో అతి తక్కువ మెజార్టీ అంటే 5034 ఓట్లతోనే గెలిచారు. ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లో కూడా జాన్సన్ అదే స్థానం నుంచి ఎన్నికయ్యారు. 7210 ఓట్లతో ఈసారి గెలిచారు. కాగా ఆరోపణల నేపథ్యంలో ఇపుడు రాజీనామా చేయడంతో ఉక్స్‌బ్రిడ్స్ సౌత్ రూయిస్లిప్ స్థానానికి అనివార్యంగా ఎన్నికలు నిర్వహించాల్సి వస్తోంది. 58 ఏళ్ల జనాకర్షక నాయకుడిగా ఎంపి ఎన్నికల్లో గెలిచిన బోరిస్ ప్రధాని అయినప్పటి నుంచి విపక్ష లేబర్‌పార్టీ నుంచే కాకుండా సొంత పార్టీ నుంచే విమర్శలు ఎదుర్కొన్నారు. జాన్సన్ పార్టీ 2019లో నిర్వహించిన ఎన్నికల్లో గ్రేట్ బ్రెగ్జిట్ కొనసాగిస్తాం అన్న హామీతోనే 80 సీట్ల ఆధిక్యంతో అధికారంలోకి వచ్చింది. యూరోపియన్ యూనియన్ పార్లమెంటులో విడాకులు తీసుకున్న తర్వాత నుంచి రాజకీయంగా బ్రిటన్ అస్థిరంగానే ఉందని చెప్పాలి. సొంత ఆర్థికవ్యవస్థ, సొంత విధానాలు, సొంత వాణిజ్య దౌత్యబంధాలు ఏర్పాటు చేసుకోవడంలోనే నిమగ్నం అయింది. వర్సిటీ స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు అలవరుచుకున్న అలెగ్జాండర్ బోరిస్ డి పెఫెల్ జాన్సన్ ఎటన్ కళాశాల తర్వాత ఆక్స్‌ఫర్డ్ వర్సిటీల్లో చదివి విద్యార్థి నేతగా కూడా కొనసాగారు. తర్వాత నుంచి టైమ్స్ పత్రికలో చేరి అక్కడ యాజమాన్య ఆగ్రహానికి గురయ్యారు. టైమ్స్ నుంచి వైదొలిగి టెలిగ్రాఫ్ పత్రికకు బ్రస్సెల్స్ ప్రతినిధిగా కూడా పనిచేసిన బోరిస్ అక్కడి నుంచి 1990లో యూరో సానుకూల వాదం బలపడుతున్న రోజుల్లోనే ఆయన కన్సర్వేటివ్ పార్టీ వైపు ఆసక్తి చూపించారు. అంతేకాకుండా బ్రిటన్ సార్వభౌమత్వానికి మచ్చతెచ్చే విధంగా యూరోపియన్ యూనియన్ ఫెడరల్ మెగా దేశంగా ప్లాన్‌చేస్తోందని తెలిసి కొంత వ్యతిరేకించారు. అనైతిక వైవాహిక బంధాలున్నాయన్న ఆరోపణలపై 2004లోనే ఎంపిగా ఎన్నికయిన బోరిస్‌ను ఆనాటి మైఖేల్ హోవార్డ్ తన షాడో కేబినెట్ నుంచి తొలగించారు. 2008నుంచి 2016వరకూ లండన్ మేయర్‌గా పనిచేసిన బోరిస్ జాన్సన్ యూరోపియన్ యూనియన్ సానుకూల నేతగా కొనసాగారు. అటు పిమ్మట బ్రిటన్‌లో నిర్వహించిన బ్రెగ్జిట్ రిఫరెండంలో సానుకూల మెజార్టీ ఎక్కువ రావడంతో అనివార్యంగా బ్రిటన్ యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలగాల్సి వచ్చింది. బ్రెగ్జిట్ వ్యవహారంతోనే అప్పటికి ఇద్దరు ప్రధానులు మారారు. డేవిడ్ కేమరూన్, ఆ తర్వాత థెరిస్సామే తర్వాత బ్రెగ్జిట్ తీర్మానం నెగ్గిస్తామన్న పట్టుదలతో బోరిస్ జాన్సన్ మూడో వ్యక్తిగా వచ్చారు. అయినా కూడా ఏడాది కంటే తక్కువ కాలంలోనే పార్టీగేట్ కుంభకోణం, ఇతరత్రా ఆరో పణలతో ఆయన పదవి నుంచి వైదొలగాల్సి వచ్చింది. ఇపుడు పార్లమెంటు సభాహక్కుల కమిటీ ఏకంగా ఆయనపై విచారణ చేసేందుకు నోటీసులు జారీ చేయడంతో బోరిస్ ఎంపి పదవికి సైతం రాజీనామా చేయకతప్పలేదు. అప్రతిహతంగా ఎన్నికవుతూ వచ్చిన బోరిస్ ఇపుడు భవిష్యత్తు రాజకీయ వ్యూహం ఏమిటన్నది కన్సర్వేటివ్ లకు సైతం అంతుబట్టకుండా ఉంది. ●


బోరిస్ జాన్సన్

# జీవో 111 ఎత్తివేత ఎవరికి లాభం?


మన్నారం నాగరాజు

హైదరాబాద్ మహా నగరం శివారు ప్రాంతాల్లో ఉన్న వందేళ్లనాటి రెండు పెద్ద చెరువులకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అత్యంత కీలకమైన చర్య తీసుకోవడం సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆ పెద్ద చెరువుల చుట్టూ 10 కిలోమీటర్ల దూరంలో నిర్మాణాలను నియంత్రించే జీవో 111ను వెనక్కు తీసుకుంటామని గతంలో ఆయన అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో గండిపేటగా పిలిచే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువుల భవిష్యత్తు ఎలా మారబోతోంది? ఇక హైదరాబాదీలకు వాటి నీళ్లు అక్కర్లేదా? అన్న అంశంపై ప్రస్తుతం అందరి మెదళ్లని తొలచివేస్తున్న ప్రశ్నలు. ఆ విషయాలపై స్పష్టత రావాలంటే మనకు అసలు ఆ చెరువులు ఎందుకు అక్కడ నిర్మించాల్సి వచ్చిందో తెలుసుకోవాల్సిన అవసరం మనందరిపైన ఎంతగానో ఉన్నది. వాస్తవానికి జంట జలాశయాలుగా హైదరాబాదీలు పిలిచే ఈ రెండూమానవ నిర్మితాలే.1908 మూసీ వరదల తరువాత నిజాం రాజు అప్పటి ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిపించి, మూసీ నదిపై సమగ్ర నీటి పారుదల వ్యవస్థను ఏర్పాటుచేశారు. అందులో భాగంగా ఈ జలాశయాలు నిర్మించి వరద నీటిని నిల్వ చేస్తూనే, హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించే ఏర్పాటు చేశారు. దాదాపు వందేళ్ల నుంచి ఈ జలాశయాలు హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీరుస్తూ వచ్చాయి. అయితే అసలు జీవో 111 ఎలా వచ్చింది? నిజానికి జీవో 111 ప్రభుత్వ సొంత ఆలోచన కాదు. దాని వెనుక ఒక కథ కూడా ఉంది. పరిశ్రమల ఏర్పాటుపై సరైన నిబంధనలు లేని, అమలు కాని రోజుల్లో 1990ల మధ్యలో ఇది జరిగింది. సురానా ఇండస్ట్రీస్ అనే సంస్థ హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి) నుంచి కాస్ట్రాయిల్ కాంప్లెక్స్ అనే టెక్నాలజీని తీసుకుని దాని తయారీ పరిశ్రమను గండికోట దగ్గర ఏర్పాటు చేసింది. అక్కడ వారి సొంత స్థలం ఉండడంతో ఫ్యాక్టరీ కట్టారు. కానీ అది రసాయన పరిశ్రమ కావడంతో హైదరాబాద్‌కు తాగునీరిచ్చే గండిపేట దగ్గర రసాయన పరిశ్రమ నిర్మించకూడదంటూ ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్ ఎంవి నాయుడు హైకోర్టుకు వెళ్లారు. కానీ హైకోర్టు తీర్పు పరిశ్రమకు అనుకూలంగా వచ్చింది. దీంతో వారు సుప్రీంకోర్టుకు వెళ్లారు. 'ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్' వాదనను సుప్రీంకోర్టు అంగీకరించింది. జంట జలాశయాల చుట్టూ నిర్మాణాలపై కఠిన ఆంక్షలు పెట్టాలని ఆదేశాలిచ్చింది. అప్పట్లో సిపిఎంబి కూడా అక్కడ ఒక ల్యాబ్‌ను నిర్మించింది. కానీ తర్వాత దాన్ని అక్కడ నుంచి మార్చేసింది. ఇలా సుప్రీం తీర్పుకు అనుకూలంగా జీవో 111 వచ్చింది. ముందుగా 1994లో జీవో 192 తెచ్చారు. దాన్ని 1996లో సవరించి జీవో 111గా మార్చారు. దీని ప్రకారం ఆ చెరువుల పరిధిలోని లే అవుట్లలో 60 శాతం ఖాళీ స్థలం వదలాలి. గ్రామ కంఠం మినహా మిగిలిన చోట్లా భూమిలో 10 శాతమే నిర్మాణాలు ఉండాలి. చుట్టుపక్కల క్రిమిసంహారక మందుల వినియోగంపై పరిశీలన ఉండాలి. జి+2 అంతస్తుల కంటే ఎక్కువ నిర్మాణాలు చేయకూడదు. ఇలా ఆ జీవోలో చాలా నిబంధనలు ఉన్నాయి. అయితే ఒకప్పుడు హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాలకు ఈ చెరువుల నీరు వెళ్లేది. కానీ కృష్ణా, గోదావరి నీరు అందుబాటులోకి వచ్చాక నీటి ప్రాధాన్యత కాస్త తగ్గింది. అయినప్పటికీ నీటి సరఫరా కొనసాగుతుంది. అలాగే వరద నీటి నిల్వ సామర్థ్యం కూడా ఉంది. ఇప్పటికీ ఈ చెరువులు పచ్చగా, కాలుష్యానికి దూరంగా ఉన్నాయి. మొత్తం 7 మండలాల్లోని 83 గ్రామాల్లో భూముల వినియోగంపై ఆంక్షలు ఉన్నాయి. శంషాబాద్ మండలంలోని 47 గ్రామాలు, మొయినాబాద్‌లోని 20 గ్రామాలు, చెవెళ్లలో ఆరు, శంకరపల్లిలో మూడు, రాజేంద్రనగర్‌లో మూడు, షాబాద్‌లో రెండు, కొత్తూరులో ఒక గ్రామంపై ఈ జీవో ప్రకారం ఆంక్షలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ భూములు చేతులు మారడం వంటి వాటిని పక్కనబెడితే పర్యావరణ పరంగా ఆ రెండు జలాశయాలు అత్యంత కీలకమైనవిగా చెబుతారు. మూసీ ప్రవాహం వరద నియంత్రణపరంగా, తాగు నీటి సరఫరా పరంగా, భూగర్భ జలకాలుష్యం పరంగా అనేక రకాలుగా వీటి పరిరక్షణ అత్యంత ముఖ్యం అనేది పర్యావరణ వేత్తల మాట. కుండపోత వానలు, వరదల నుంచి కాపాడేవి ఇవే. వాటి చుట్టుపక్కల అక్రమ కట్టడాలను ఆపకుండా జీవోనే తీసేస్తే ఎలా? అంటూ ఎంతో మంది పర్యావరణ పరిరక్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మల్లన్నసాగర్ నీరు సరిపోతాయని ముఖ్యమంత్రి వాదిస్తున్నారు. అసలు హైదరాబాద్‌కు ఎంత నీరు కావాలి? రానున్న దశాబ్దాల్లో నీటి లభ్యత ఎలా మారుతుంది? నది నీరు ఎలా వస్తుంది? దానికి ఏర్పాట్లేంటి? ఈ లెక్కల అధ్యయనం లేకుండా కేవలం మల్లన్న సాగర్‌ను చూపించి ఈ రెండు చెరువులను నాశనం చేస్తారా?అంటూ సాగు, తాగు నీటి వనరుల రంగనిపుణులు హెచ్చరించారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలోనూ పలుమార్లు ఈజీవో 111 ఎత్తివేతపై ఎంతగానో చర్చ సాగింది. అందుకే వైఎస్ఆర్ హయాంలో 2016లో దీనిపై కమిటీ వేశారు. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా ఈ జీవో ఎత్తేయాలని ప్రయత్నించారు. కానీ కుదరలేదు. అయితే పూర్తిగా జీవో ఎత్తేయకుండా మధ్యేమార్గంగా ఒక పరిష్కారం కనిపెట్టే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. మొత్తం నిర్మాణాలు అనుమతించకుండా గ్రీన్ జోన్ తరహా ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఈ జీవో పరిధిలో దాదాపు 538 చదరపు కిలోమీటర్ల భూమి ఉంది. ఇది హైదరాబాద్ నగర విస్తీర్ణం కంటే కాస్త తక్కువ. ఈ జీవో తీసేస్తే దాదాపు లక్షా 32వేల ఎకరాల భూమి అందుబాటులోకి వస్తుందని ఒక అంచనా. అంటే తెలుగుదేశం ప్రభుత్వం అమరావతి కోసం సేకరించిన భూమి కంటే ఇది నాలుగు రెట్లు ఎక్కువ. ఈ భూమిలో ప్రభుత్వానికి చెందినదే 18వేల ఎకరాలకుపైగా ఉంది. దీంతో హైదరాబాద్ విస్తరణ అవకాశం బాగా పెరుగుతుంది. దీన్ని జీవో సడలింపు వెనుక ఉన్న మరో కారణంగా చెబుతున్నారు. ఈ జీవో ఉన్నప్పటికీ వాస్తవానికి ఆ ప్రాంతంలో చాలా అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. అనేక రాజకీయ వివాదాలూ వచ్చాయి. అటు గ్రామస్తులు, వ్యాపారుల పోరాటం జాతీయ హరిత ట్రిబ్యునల్ వరకు వెళ్లింది. ఈ జీవోను సమీక్షించడానికి ఎన్జీటీ మూడేళ్ల కింద నిర్ణయం తీసుకుంది. జీవో విడుదల చేయడమే అశాస్త్రీయంగా జరిగిందని మరోవైపు స్థానికులు వాదిస్తున్నారు. చెరువులతో సంబంధం లేని దూరంగా ఉన్న ప్రాంతాలనూ జీవోలో కలిపారని, సరైన సర్వే జరగలేదనీ వారు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్‌తో సమానమైన పట్టణీకరణ తమ ప్రాంతంలో లేదని గ్రామస్తులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.అయితే ఎలాంటి పరిమితులులేకుండా జీవోను ఎత్తేస్తే ఈ రెండు చెరువులూ మరోహుస్సేన్‌సాగర్‌లా తయారవుతాయని పర్యావరణవేత్తలు అంటున్నారు. ఈ జీవో వల్ల వ్యవసాయానికి సమస్యలేదు.కేవలం భూవ్యాపారం కోసమే ఈ జీవోను తొలిగిస్తున్నారని ప్రభుత్వపెద్దలు వాదిస్తున్నారు. ఇదికోర్టు కేసులతో ముడిపడిన అంశం.అంత తేలికగా తెగదు. ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. 111ఎత్తేయడంపై సుప్రీంకోర్టు 2001లో ఇచ్చిన తీర్పును అతిక్రమించడమేనని రాజేంద్రసింగ్ చెబుతున్నారు. హించ్ లాల్ వర్సెస్ కమలాదేవి కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సయీద్ షా ఖాద్రీ, జస్టిస్ ఎస్ఎస్ ఫుఖాన్‌ల బెంచ్ 2001లో హిమాయత్‌సాగర్,గండిపేటల క్యాచ్‌మెంట్ ఏరియాను పరిరక్షిస్తూ తీర్పునిచ్చారని ఆయన గుర్తు చేస్తున్నారు. కాళేశ్వరం నుంచి లిఫ్ట్ చేయడం ద్వారా రానున్న వందేళ్ల వరకు కూడా ప్రభుత్వం నీళ్ల ఇవ్వలేదని,అందుకోసం భారీగా ఖర్చుచేయాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. వర్షాలతో సహజ ప్రవాహం,గ్రావిటీ ద్వారా వచ్చేనీటిని వదులకొని భారీఖర్చుతో నీటిని ఎత్తిపోయడం అర్థరహితమని నిపుణులు సైతం వెల్లడిస్తున్నారు. సహజ వనరుల పరిరక్షణ రాష్ట్రప్రభుత్వాల రాజ్యాంగ బాధ్యత అని, తెలంగాణ ప్రభుత్వం ఈ బాధ్యత నుంచి తప్పించుకుంటోంది. రాష్ట్ర సర్కార్ నిర్ణయంపై తాము సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని పలువురు ఇప్పటికే బహిర్గతంగా ప్రకటిస్తున్నారు. 111ను రద్దు చేయడంపై కాంగ్రెస్ సైతం తీవ్రంగా మండిపడుతున్నది. ●



# ఐఎఫ్‌పి విద్యాబోధనలో ప్రపంచంలోనే ఎపి ఫస్ట్

## -పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

**గుంటూరు, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం గుంటూరులో పర్యటించారు.. ఈసందర్భంగా ఆయన స్థానిక చౌత్రాసెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను పరిశీలించారు.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా విద్యలో అత్యున్నత సాంకేతికతో కూడిన మెరుగైన విద్యను ప్రభుత్వ పాఠశాలల నవీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన





గుంటూరు చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, చిత్రంలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

ఐఎఫ్‌పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్)లో పనితీరును పరిశీలించారు. ఈ తరహా బోధనా విధానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న ప్రపంచంలోని 3,800 రాష్ట్రాల్లో మొట్టమొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు.. గుంటూరు జిల్లాలోని 175 'నాడు-నేడు' ఫేజ్-1 పాఠశాలలకు 621 ఐఎఫ్‌పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్)లను 130 పాఠశాలలకు డిజిటల్ టివిలను ప్రభుత్వం అందించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, పాఠశాల విద్య ఆర్‌జేడీ వివిస్ సుబ్బారావు, డిఇఒ పి.శైలజ, సమగ్ర శిక్షా గుటూరు అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ మండలాల్లో విద్యుత్ విజిలెన్స్ దాడులు

### రూ3,89,400 అపరాధ రుసుం వసూలు : విద్యుత్ డిఇఇ అశోక్ కుమార్ వెల్లడి

**చిలకలూరిపేట, జూన్10,ప్రభాతవార్త:** చిలకలూరిపేట సెక్షన్‌లో సిఆర్‌డిఒ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయ్‌కుమార్ నేతృత్వంలో రూరల్ గ్రామాలలో విద్యుత్ దాడులు నిర్వహించినట్లు విద్యుత్ డిఈఈ ఆర్ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు టౌన్2, మరియు విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సిహెచ్ రమేష్, కెవియల్,యన్ మూర్తి ఆధ్వర్యంలో రూరల్ మండలాలలో 29 బృందాలుగా ఏర్పడి విద్యుత్ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. అదనపు లోడ్ వినియోగం 88 సర్వీసులకు రూ 3,89,400 అపరాధ రుసుం వసూలుచేసినట్లు తెలిపారు. పై అధికారుల అనుమతితో రాబోవు రోజులలో అనధికార విద్యుత్ వినియోగం చేసినట్లయితే తరచుగా దాడులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ దాడులలో ముగ్గురు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, 11మంది అసిస్టెంట్ ఇంజనీర్స్, మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారని అశోక్ కుమార్ తెలిపారు.



# మొద్దు నిద్రలో విద్యుత్‌శాఖ

**పొన్నూరు,జూన్ 10,ప్రభాతవార్త:** విద్యుత్‌శాఖాధికారులు మొద్దు నిద్ర పోతున్నారని, అందుకే పట్టణంలో అప్రకటిత విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయని, నాణ్యమైన విద్యుత్ ఆ దేవుడికే ఎరుక అని పట్టణ విద్యుత్ వినియోగదారులు అంటున్నారు. నాణ్యమైన విద్యుత్ అందిస్తామని చెప్పిన అధికారులు, నాయకులు వారి మాటలు ప్రకటనలకు, కాగితాలకే పరిమితమయ్యాయంటున్నారు. వేసవి కాలంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని అధికారులకు తెలిసినప్పటికీ అందుకు తగ్గట్టుగా చర్యలు చేపట్టడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం ప్రతి శనివారం విద్యుత్ కోత విధిస్తున్న అధికారులు మరమ్మత్తులు సక్రమంగా ఎందుకు చేయడం లేదంటున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఎప్పుడు వస్తుందో తెలుసుకోవడానికి ఫోన్ చేస్తే ఫోన్ ఔటాఫ్ ఆర్డర్ అని చెప్తుంది. ఏ ఒక్క అధికారి కూడా ప్రజలకు సమాధానం చెప్పేందుకు అందుబాటులో లేకపోవడం చాలా బాధాకరమని ప్రజానీకం చెప్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో లోవోల్టేజి సమస్య ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పిచ్చిమొక్కలు, చెత్తా చెదారాలు ఉన్నప్పటికీ వాటిని ఎక్కడా తొలగించిన దాఖలాలు కన్పించడం లేదంటున్నారు. అలాంటప్పుడు ప్రతి శనివారం మరమ్మత్తుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. రెండవ వార్డు ఎండీఒ కార్యాలయం వెనుకవైపు వరసిద్ధి వినాయకస్వామి గుడి వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తగలబడి పోతున్నప్పటికీ అధికారులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడలేదంటున్నారు. ఈ ప్రాంతంలో లో ఓల్టేజి సమస్య ఉందని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వెంట మంటలు వస్తున్నాయని అధికారులకు తెలియజేసినా వారు స్పందించడం లేదన్నారు. విద్యుత్ శాఖాధికారులు స్పందించకపోవడం వల్లే ఇక్కడ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అగ్నికి ఆహుతైందని ఆ ప్రాంత ప్రజలు చెప్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖాధికారులు నాణ్యమైన విద్యుత్ అందించే విధంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద వున్న పిచ్చిమొక్కలు, ముళ్ళపొదలు, చెత్తా చెదారాలను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజానీకం కోరుతున్నారు. నాణ్యమైన విద్యుత్ అందించడం అనేదాన్ని మాటలతో కాకుండా చేతల్లో చేసి చూపించాలని కోరుతున్నారు.



గుంటూరు వార్త

# 'సిపిఎస్ విధానాన్ని రద్దుచేయకుంటే ఉద్యమిస్తాం'

**గుంటూరు విద్య, జూన్ 10, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హామీ ఇచ్చిన విధంగా కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి,పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేయకపోతే ఈ రాష్ట్రంలో ఉన్న 13లక్షల మంది ఉద్యోగులు,ఉపాధ్యాయులు,కార్మికులు,పెన్షనర్లు ఉద్యమిస్తారని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు జోసెఫ్ సుధీర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఎస్టీయు భవన్‌లో జిల్లా అధ్యక్షుడు గేరా మోహనరావు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో సుధీర్‌బాబు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం తక్షణం సిపిఎస్ రద్దుచేస్తూ పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.గ్యారంటీడ్ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్) అని దాటవేస్తూ గత నాలుగేళ్ళుగా ఉపాధ్యాయులను ఉద్యోగులను మోసం చేయడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.ఈ ఎస్టీయు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు,ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు,ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటిప్పుడు,రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వాసిమళ్ళ ప్రసాదరావు,ఉపాధ్యాయ వాణి కన్వీనర్ షేక్ బాజీ,జిల్లా ఉపాధ్యక్షులు పేరేపల్లి శ్రీనివాసరావు,జి.జోజప్ప,డిఏ జోసెఫ్,ఎపి సుబ్బారావు,కె అనిల్‌కుమార్,వై.శ్యాంబాబు,కెండి.ప్రసాద్,దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణం వేగవంతం: అధికారులకు కలెక్టర్ ఆదేశం

**గుంటూరు, జూన్10, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిశనివారం నిర్వహించే హౌసింగ్‌డే లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఏటుకూరు లేఅవుట్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. పేదలందరికీ ఇళ్లు జగనన్న ఇళ్ల నిర్మాణంలో భాగంగా ఏటుకూరులోని 5 లేఅవుట్లలో ఇప్పటి వరకు గృహనిర్మాణ పనుల పురోగతిపై హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.వేణుగోపాల్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. 9,619 గృహాలకు మంజూరు ఉత్తర్వులు జారీ చేయగా, అందులో 6,621 గృహాలు బిలో బేస్ మెంట్ స్థాయిలో, 616 గృహాలు రూఫ్ లెవల్ వరకు, 146 గృహాలు స్లాబ్ దశవరకు, 857 గృహాలు కంప్లీషన్ దశ స్థాయి వరకు వచ్చాయని వివరించారు. రూఫ్ లెవల్, స్లాబ్ దశ వరకు వచ్చిన గృహాలను పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు చేపట్టాలన్నారు.. మూడవ ఆప్షన్ కింద నిర్మిస్తున్న గృహాలకు సంబంధించి ఏపిటిడ్కో బ్యాంకులో మిగిలిన లబ్ధిదారుల ఖాతాలను వెంటనే తెరవాలని అధికారులకు సూచించారు. లేఅవుట్‌లో మిగిలి ఉన్న ఎలక్ట్రికల్ లైన్ పనులనుపూర్తిచేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. మృతుల లబ్ధిదారుల స్థానంలో వారి కుటుంబంలోని చట్టబద్ధవారసులకు సంబంధించి అనుమతి ఉత్తర్వులు ఎప్పటికప్పుడు జారీ చేయటం జరుగుతుందని, ఆ మేరకు లబ్ధిదారులను చైతన్య పర్చి బ్యాంకు ఖాతాలను తెరిచేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేఅవుట్‌లో గృహనిర్మాణాల పనులు చేపట్టేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులైన సిమెంట్, ఇసుక, ఇనుము, విద్యుత్, నీరు ఏర్పాటు చేయటం జరిగినందున గృహనిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను సూచించారు. హౌసింగ్ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్‌రావు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషన్ర్ వెంకట కృష్ణయ్య, శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజ్, జిఎంసి నోడల్ అధికారి కొండారెడ్డి, గృహనిర్మాణ శాఖ సహాయ ఇంజనీర్లు, ఎమినిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు.



శనివారం ఏటుకూరులో లేఅవుట్లను పరిశీలించిన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 పరీక్షలు : జెసి

**గుంటూరు, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ గ్రూప్1 సర్వీసులకు సంబంధించి స్థానిక పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ నిరులా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్‌లోపరీక్షలు జరుగుతున్న పరీక్షాకేంద్రాన్ని జిల్లా జెసి జి.రాజకుమారి శనివారం పరిశీలించారు.. పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులపై చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.రాధికను



శనివారం ఏపిపిఎస్సీ గ్రూప్1 పరీక్షలు జరుగుతున్న పరీక్షాకేంద్రాన్ని పరిశీలించిన జెసి రాజకుమారి

అడిగి తెలుసుకున్నారు. శనివారం జరిగిన పరీక్షలకు 692 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 521 మంది అభ్యర్థులు హాజరయ్యారని వివరించారు. 171 మంది అభ్యర్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని అన్నారు. ఈకేంద్రంలో గ్రూప్ 1 పరీక్షలు జూన్ 3 నుంచి 10 వరకు సజావుగా సాగాయని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు శనివారంతో ముగిశాయని జెసి రాజకుమారి తెలిపారు.

# అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి

గుంటూరు కల్చరల్, జూన్ 10, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై గాయత్రి మహిళా సంగీత సన్మండలి ప్రధాన కార్యదర్శి ఎంవి శేషారాణి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం విద్వాన్ ఆయ్యగారి సత్యప్రసాద్,రాజమండ్రి వారిచే శాస్త్రీయ సంగీత కీర్తనల కచేరి జరిగింది.శ్రీ త్యాగరాజ స్వామి కృతులు,అనేక వాగ్గేయకార కీర్తనలను కీబోర్డుపై శ్రావ్యంగా పలికించి ప్రేక్షకులను అలరించారు.వీణపై విదుషి అయ్యగారి రాజ్యలక్ష్మి,రాజమండ్రి,మృదంగంపై కే.యోగేష్,రాజమండ్రి,ఘటంపై బుద్ధవరపు మారుతీ రఘురామ్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. తొలుత జరిగిన సభా కార్యక్రమాన్ని గైనకాలజిస్టు డాక్టర్ ఎం.సుమిత్ర,అవ్వమాలజిస్ట్ డాక్టర్ ఎం.శ్రీధర్ ఆలయ పాలకమండలి వారి జ్యోతిప్రకాశనం చేసి ప్రారంభించారు.ముఖ్యఅతిథిగా హిందూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.వి.దుర్గాప్రసాద్ పాల్గొని సంగీతం ఒత్తిడిని తగ్గించి ప్రశాంతత కల్పించే ఒక మంచి మందు అన్నారు.సాంప్రదాయ సంగీతమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్న గాయత్రి మహిళా సంగీత సన్మండలి వారి సేవలు ప్రశంసనీయమన్నారు.ముఖ్యఅతిథి చేతుల మీదుగా సంస్థ ఉపాధ్యక్షురాలు మాధవపెద్ది మీనాక్షి,పాటిబండ లలిత,కోశాధికారి రాజరాజేశ్వరి,కోశాధికారి విజయలక్ష్మి,కార్యదర్శి మంగాదేవిల ఆధ్వర్యంలో కళాకారులను అతిథులను సత్కరించారు.

# సిఎం పర్యటనకు శరవేగంగా ఏర్పాట్లు

### : మంత్రి అంబటి రాంబాబు

**క్రోసూరు, జూన్ 10 ప్రభాతవార్త :** ఈ నెల 12న క్రోసూరులో జరగబోయే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. క్రోసూరులోని మోడల్‌స్కూల్ సమీపంలో బహిరంగ సభాస్థలి వద్ద ఏర్పాట్లను మంత్రి అంబటి, పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నియోజకవర్గ పరిశీలకులు పైలా సోమినాయుడు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సిఎం




సభాస్థలిని పరిశీలిస్తున్న మంత్రి అంబటి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ తదితరులు

జగన్ పర్యటన విజయవంతం చేసేందుకు ప్రతి వైకాపా కార్యకర్త కృషి చేయాలని కోరారు. పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు కృషితో నియోజకవర్గానికి మంజూరైన రూ.217 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సిఎం జగన్ శంకుస్థాపన చేస్తారన్నారు. అమరావతి - బెల్లంకొండ డబుల్ లైన్ రోడ్డు, కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని సిఎం జగన్ ప్రారంభిస్తారన్నారు. అభివృద్ధి పనులు పూర్తైతే పెదకూరపాడు నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి వెనుక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కష్టముందన్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన వారు పార్టీలు మారుతూ పదవుల కోసం పాకులాడుతున్నారన్నారు. అభివృద్ధి చేతకాకున్నా వాళ్ళు గతంలో పెదకూరపాడులో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సభకు సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, తరలివస్తారన్నారు.

## ఎన్ఎస్‌పీ కాలువ కట్టకు రక్షణ కరువు

# యథేచ్ఛగా మట్టి తరలింపు

**కారంపూడి, జూన్ 10 ప్రభాతవార్త:** దీర్ఘకాలంపాటు రక్షణగా ఉండాల్సిన కాలువ కట్టలు గండ్లకు ప్రభావం చూపుతున్నాయి. నాగార్జున సాగర్ నుంచి ప్రకాశం జిల్లా వరకు సాగు, తాగునీరు అందించేందుకు సాగర్ కుడి కాలువను ఏర్పాటు చేశారు. కాలువ కట్టకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా ఉండేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. నేడు ఆ పరిస్థితి కనపడటం లేదు. ఎన్ఎస్‌పి కాలువకట్ట మట్టిని కొందరు అక్రమార్కులు రాత్రికి రాత్రే తరలించుకుపోతున్నారు. మండలంలోని చింతపల్లి గ్రామ సమీపంలో ఉన్న కాలువకట్ట మట్టి తరలింపు యథేచ్ఛగా కొనసాగుతోంది. మట్టి అమ్ముకోవడం, కాలువ కట్ట స్థలాన్ని ఆక్రమించి సాగు చేసుకోవడం గత పది రోజులుగా కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం కాలువ కట్ట మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని, రెవెన్యూ శాఖాధికారులకు సమాచారం అందింది. తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ సిబ్బందితో పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. మట్టి తవ్వుతున్న జేసీబీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్లు ఆ ప్రాంతానికి రాకుండా వెళ్లిపోయాయి. వైసీపీ నాయకులు ముసుగులో టీడీపీ నాయకులు కాలువకట్ట మట్టిని తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు నాయకులు స్టేషన్‌కు వెళ్లి జేసీబీని కూడా విడిపించుకొని వెళ్లినట్లు తెలుస్తోంది. అయినా అక్రమ మట్టి తరలింపు మాత్రం సజావుగా జరుగుతున్నా జలవనరుల శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో అక్రమ మట్టి యథేచ్ఛగా తరలిస్తూనే ఉన్నారు. గతంలో మండలంలోని నరమాలపాడు గ్రామ సమీపంలో వందల ట్రక్కుల మట్టి తరలింపు జరిగింది. కాలువ కట్ట పక్కనే కాలువ నీరు నిల్వ చేరి చెరువును తలపించింది. కట్టకు గండిపడే అవకాశం ఉండడంతో జలవనరుల శాఖాధికారులు ప్రత్యేకంగా వచ్చిన కథనాలకు గండిని పూడ్చే ప్రయత్నం చేశారు. అక్రమంగా తరలిస్తున్న మట్టిని నిలిపివేయాలని చింతపల్లి గ్రామానికి చెందిన కొందరు వైసీపీ నేతలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాలువ కట్టకు రక్షణ కల్పించాలని కోరారు. కాలువ కట్ట మట్టి తరలింపు జరుగుతున్నా, గండ్లు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రైతులు తెలుపుతున్నారు. జలవనరుల శాఖాధికారులు తక్షణమే స్పందించి కాలువ కట్టకు రక్షణ కలిపించి అక్రమ మట్టి తరలింపు వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



**ఎన్ఎస్‌పీ డీఈ ఆదినారాయణ...**

కాలువ కట్ట మట్టి తరలింపు విషయం ఇంత వరకు తమ దృష్టికి రాలేదని, కాలువకట్టను పరిశీలించి అక్రమంగా మట్టి తరలింపుపై పూర్తిస్థాయిలో విచారించి వారిపై కేసులు నమోదు చేస్తామని ఎన్ఎస్‌పీ డీఈ పసుపులేటి ఆదినారాయణ తెలిపారు. కాలువ కట్టలకు భద్రత కల్పించి అక్రమ మట్టి తవ్వకాలను నిలుపదల చేస్తామని తెలిపారు.

# రాష్ట్రంలోని పాలిటెక్నిక్,ఐటిఐల ఆధునీకరణ

## --విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఏపిఎస్ఎస్‌డిసి ప్రణాళికలు --ఎస్ఆర్ఎం వర్సిటీ సదస్సులో ఎండి వినోద్‌కుమార్ వెల్లడి

**మంగళగిరి, జూన్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్,ఐటిఐ కళాశాలలను త్వరలో ఆధునీకరించనున్నామని ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. వృత్తి విద్యాకోర్సులుపూర్తి చేసుకున్న పాలిటెక్నిక్,ఐటిఐ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని గుర్తించి ఆగస్టు 15న ఆయా కళాశాలల ఆధునీకరణ పనులు ప్రారంభిస్తున్నామన్నారు.ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం విద్యా,పారిశ్రామిక రంగ నిపుణుల ప్రత్యేక సదస్సు జరిగింది.వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా అధ్యక్షతన జరిగిన సదస్సుకు ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్‌కుమార్ గౌరవాతిథిగా హాజరయ్యారు.సదస్సుకు హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధులు,విద్యా నిపుణులనుద్దేశించి డాక్టర్ వినోద్‌కుమార్ ప్రసంగించారు.తిరుపతి,వైజాగ్ పట్టణాల్లో స్కిల్ కాన్సెప్టింగ్ ఏరో స్పేస్ కేంద్రాలను ప్రారంభించనున్నామని డాక్టర్ వినోద్ పేర్కొన్నారు.సాగర్‌మాల డెవలప్‌మెంట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అరోరా వర్సిటీ ప్రగతిని వివరిస్తూ,విద్యా,పరిశోధనల పరంగా దిలీప్ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాక్టికల్ అప్రోచ్ కూడా చేరుకున్న లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.విద్యార్థుల్లో కంప్యూటర్ సైన్స్ కోర్సుల పట్ల ఉన్న ఆసక్తి మిగతా కోర్సుల వైపు ఉండడం లేదని,కోర్ బ్రాంచ్‌ల మీద ఆసక్తి పెరిగేలా పారిశ్రామిక రంగ నిపుణులు సూచనలు చేయాలన్నారు.పరిశ్రమలు ఆశించే టెక్నాలజీని అభివృద్ధి చేయడానికి కృషిచేసే ప్రక్రియలో భాగంగానే ఈ తరహా 'ఇండస్ట్రీ అకడమియా కాన్‌క్లేవ్' నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం యూనివర్సిటీ డీన్లు డాక్టర్ భరద్వాజ్,డాక్టర్ విష్ణుపథ్,డాక్టర్ మీనా సింగ్‌లు ప్రసంగించారు.ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మనోజ్‌కుమార్ గౌరవాతిథులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు.సదస్సుకు హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధులు నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్,అకడమిక్ డీన్ డాక్టర్ వినాయక్ తదితరులు పాల్గొన్నారు.మధ్యాహ్నం నుంచి జరిగిన చర్చా కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొని విలువైన సూచనలిచ్చారు. అవసరమని,క్షేత్రపర్యటనల ద్వారా నేరుగా పరిశ్రమలను సందర్శించడం వల్ల వారిలోని సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుందన్నారు.సాగర్‌మాల కంపెనీ ద్వారా త్వరలో కోస్టల్ ఎకనామిక్ జోన్లు అభివృద్ధి చేయనున్నామన్నారు.సదస్సుకు అధ్యక్షత వహించిన వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్



# టిడిపి నాయకులు పొర్లు దండాలు పెట్టినా అధికారంలోకి రావటం జరగదు

**రేపల్లెరూరల్, జూన్ 10, ప్రభాతవార్త :** ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభల్లో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని సంక్షేమ పథకాలు మ్యానిఫెస్టులో పెట్టిన విధంగా అమలు చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణా రావు అన్నారు. శనివారం పట్టణంలోని 13వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు తాము అధికారంలోకి వస్తామంటూ పగటి కలలు కంటున్నారని, ప్రజలను మభ్యపెట్టేందుకు ఇతర రాష్ట్రాలలోని



మ్యానిపెస్టులను కాపీ కొట్టి తన సొంత మ్యానిపెస్టోగా ప్రచారం చేసుకుంటున్నాడని, చంద్రబాబునాయుడు మాటలు గానీ వారి సుపుత్రుడు లోకేష్ మాటలు గాని, అచ్చెంనాయుడు మాటలు గానీ ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరన్నారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయటం ఖాయమని ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియచేశారు. వార్డులో ఏ ఇంటికెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందినట్లు మహిళలు చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగాసుబ్బారావు, వన్నెకుల క్షత్రీయ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చెన్ను లక్ష్మణ్‌రావు, వైస్ చైర్మన్లు పికెవి గుప్తా, గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, వైసిపి పట్టణ కార్యదర్శి గద్దం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ కమీషనర్ విజయసారధి, కౌన్సిలర్లు, అభిమానులు పాల్గొన్నారు.

# సరస్వతి విద్యా మందిర్ పున:ప్రారంభం అభినందనీయం

**రేపల్లెరూరల్, జూన్ 10, ప్రభాతవార్త :** మండలంలోని క్యాట్రగడ్డ గ్రామంలోని సరస్వతి విద్యామందిర్ పాఠశాల పున:ప్రారంభించటం అభినందనీయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శనివారం పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరే



ప్రాంతంలో ఎంతో మందికి విద్యాబుద్దులు నేర్పిన సరస్వతి విద్యామందిరాన్ని పున:ప్రారంభించటం వలన అనేక మందికి లబ్ధి చేకూరుతుందని ఆయన తెలియచేశారు. ఈ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు అనేక రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, పాఠశాల ఉపాధ్యాయులు, కమిటి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

**రేపల్లెరూరల్, జూన్ 10, ప్రభాతవార్త :** పట్టణంలోని 2వ వార్డులో నివాసముంటున్న మందా సత్యనారాయణ గృహం శనివారం మధ్యాహ్నం అగ్నికి ఆహుతైంది. దీంతో సత్యనారాయణ కుటుంబం కట్టుబట్టలతో బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు మంటలు ఇతర



గృహాలకు వ్యాపించకుండా అదుపు చేశారు. స్పందించిన దత్తాత్రేయ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య సభ్యులు బాధితులకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు వడ్లమూడి హృదయ ప్రసాద్, కార్యదర్శి పియన్‌బి శర్మ, కోశాధికారి ఆర్.విజయసారధి, అగస్త్య తదితరులు పాల్గొన్నారు. సంఘటనా స్థలాన్ని తహశీల్దారు పరిశీలించి ప్రభుత్వం నుండి ఇవ్వవల్సిన బియ్యం, నగదును అందచేశారు.

# భట్టిప్రోలు ఈవోపిఆర్‌డిగా ఊహారాణి



**భట్టిప్రోలు, జూన్ 10, ప్రభాత వార్త :** మండల పరిషత్ కార్యాయ ఈవోపిఆర్‌డిగా టి.ఉషారాణి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈమె రేపల్లె మండలంలో ఈవోపిఆర్‌డిగా పని చేస్తూ ఇక్కడకు సాధారణ బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పని చేసిన ఈవోపిఆర్‌డి చొప్పర శేఖర్ బదిలీపై నియోజకవర్గ కేంద్రమైన వేమూరు ఎంపీడీవో కార్యాలయానికి బదిలీ అయ్యారు. పల్లెకోన పంచాయితీ కార్యదర్శి వివిడివి ప్రసాద్‌బాబు రేపల్లె మండలం కార్యాలయంకు, పెరవలిపువర్రు పంచాయితీ కార్యదర్శి ఎస్ రాజశేఖర్ రెడ్డి, చీరాల డివిజన్‌కు బదిలీపై వెళ్ళారు. మండల విద్యాశాఖ అధికారి పులిలాజరు తెలిపిన వివరాల ప్రకారం పల్లికోన, ఐలవరం ప్రధానోపాధ్యాయులుగా ఈగ మునయ్య, ఎస్.మోహన్‌రావులు బాధ్యతలు చేపట్టారు. వెల్లటూరు పాఠశాల హెచ్‌ఎంగా కె.అరుణకుమారి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ హెచ్‌ఎంగా పని చేసిన కనపర్తి నిరీక్షణరావు అమర్తలూరు పాఠశాలకు బదిలీ అయ్యారని ఎంఈవో తెలిపారు.

# నేడు విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**భట్టిప్రోలు, జూన్ 10, ప్రభాత వార్త :** మండల కేంద్రమైన భట్టిప్రోలులో ఆదివారం విద్యార్థులకు నోట్స్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు స్దానిక శ్రీసాయి ఆర్యవైశ్య విద్యా సేవా సమితి అధ్యక్షులు పులికొండ అక్కేశ్వర ప్రసాద్, కార్యదర్శి మానేపల్లి సుబ్బారావులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9గంటలకు శ్రీషిరిడి సాయిబాబా ఆలయ ఆవరణలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి మరియు బీటెక్ వరకు చదివే విద్యార్థినీ, విద్యార్దులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు, మరియు ఉపకార వేతనాలు అందించనున్నామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సేవా సమితి జాయింట్ సెక్రటరీ బూరెల అరుణకుమారి, కోశాధికారి మానేపల్లి సాయిగణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబానికి ఓ చేయూత

**మంగళగిరి, జూన్ 10, ప్రభాతవార్త :** నిస్సహాయ స్థితిలో ఉన్న ఓ కుటుంబానికి విజయ హెల్త్ కేర్ ట్రస్ట్,బిసి సంక్షేమ సంఘం చేయూతను అందించారు.మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి కాలనీకి చెందిన రమణ గత 10సంవత్సరాలుగా 2చెవుల వినికిడి పూర్తిగా తగ్గి పుట్టెడు చెవుడుతో చెవిటి మిషన్ ఆధారంతో కూలీపనిచేస్తూ జీవిస్తుంది .భర్త నారాయణకు మూర్ఛరోగం ఉండడంతో కుటుంబ భారం మొత్తం రమణ మీదనే పడింది.తాపీ పని



చేస్తూ జీవనం సాగిస్తున్న ఈమెకు గత 20రోజుల క్రితం కరెంట్ షాక్ తగలడం వల్ల చెయ్యి భుజం విరిగి పని చేసుకోవడానికి కూడా ఇబ్బందిగా మారింది.చెయ్యి విరగడమే కాకుండా గత 10సంవత్సరాలుగా ఉన్న చెవిటి మిషన్ కూడా విరిగిపోవడంతో ఎక్కడికి వెళ్ళినా ఏ పని కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడడంతో తినడానికి తిండి లేక జీవనోపాది ఇబ్బందిగా మారి చెవిటి మిషన్ కొనుక్కోవడానికి డబ్బులు లేక నానా అవస్థల పడుతున్నారని విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ కి సమాచారం అందడంతో హుటాహుటిన బిసీ సంక్షేమ సంఘం సహకారంతో కొత్త వినికిడి మిషన్,రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను నిరుపేద కుటుంబానికి అందించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో బిసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్,విజయహెల్త్ కేర్ ట్రస్టు ఫౌండర్ కాగితాల స్వాతి,జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్,బిట్రా ఈశ్వరీ,విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ మెంబర్ బొడ్డేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న వారికి సముచిత స్థానం కల్పించాలి

## -కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

**మంగళగిరి, జూన్ 10, ప్రభాతవార్త :** పార్టీ బలోపేతం,అభివృద్ధికోసం కారŕ్యకర్తగా పనిచేస్తూ సీనియర్ నాయకులుగా గుర్తింపు తెచ్చుకున్న కట్టెపోగు ఉదయభాస్కర్ లాంటి వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించాలని మంగళగిరి నియోజకవర్గ పార్టీ అభిమానులు,కార్యకర్తలు కోరుకుంటున్నారు.ఏకైక రాష్ట్ర రాజధాని అమరావతి అని రైతులు ఆందోళన చేస్తుంటే దీనికి దీటుగా పరిపాలన వికేంద్రీకరణ జరగాలని,మూడు రాజధానులు కావాలని వందలాది మహిళలతో ఉదయభాస్కర్ దీక్షా శిబిరంలో పాల్గొన్నారు.ప్రతిపక్ష పార్టీ సహకారంతో జరుగుతున్న రైతుల ఆందోళనకు దీటుగా మహిళలతో కలసి దీక్షలో పాల్గొన్నారు.వైసీపీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసే ఉదయభాస్కర్‌కి మరింత పనిచేసేందుకు తగిన ప్రోత్సాహం కల్పించాలని ఇటీవల ముఖ్యమంత్రిని కూడా ఉదయ్‌భాస్కర్ లాంటి వారికి ప్రభుత్వంలో తగిన పదవి ఇవ్వడం మంచిదని ఈ ప్రాంతవాసులు అభిప్రాయపడుతున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# విద్యుత్ చార్జీలతో ప్రజలు బేజారు

## - ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టిడిపి నాయకులు

**పొన్నూరు, జూన్ 10, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ఏడు సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలను బేజారెత్తిస్తుందని టిడిపి పోల్ మేనేజిమెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఒక్క



రూపాయి కూడా విద్యుత్ చార్జీ పెంచలేదని, అలాంటిది జగన్మోహనరెడ్డి ఏకంగా ఏడుసార్లు చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారు. టిడిపి హయాంలో 50యూనిట్ల వరకు యూనిట్‌కు రూ.1.45పైసలు కాగా, వైకాపా ప్రభుత్వంలో 75యూనిట్లకు మూడు రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. 2022-23ఏడాదికి గాను దేశవ్యాప్తంగా 300యూనిట్ల వరకు విద్యుత్ చార్జీలు సగటున రూ.5.91 ఉంటే సైకో పాలనలో మాత్రం అత్యధికంగా విద్యుత్ టారిఫ్ రూ.8.71గా ఉందన్నారు. స్మార్ట్ మీటర్ల, కస్టమర్ చార్జీల పేరుతో ప్రజల నుండి అధికంగా చార్జీలను వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వ విధానాలను పక్క రాష్ట్రాలు వ్యతిరేకించినప్పటికీ జగన్ మాత్రం తనపై ఉన్న కేసుల భయంతో కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో నాణ్యమైన విద్యుత్ ప్రజలకు, రైతులకు అందిస్తూ మిగులు విద్యుత్‌ను సాధించిన దక్షిణ భారతదేశంలో ఏపి మొదటి స్థానంలో ఉండగా, జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలను పెంచుతూ, నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు అందించలేకపోతున్నారన్నారు. అయ్యా జగన్మోహనరెడ్డి నిన్ను నమ్మి ఓట్లు వేసిన ప్రజానీకం ఇబ్బందుల గురించి ఆలోచన చేయాలని కోరారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు,పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, ఎద్దు సోంబాబు, ఆకుల సాంబశివరావు, అనిశెట్టి వీరబాబు, ఎండి గౌస్, గనిపిశెట్టి రామకృష్ణ, చలంశెట్టి సీతారామయ్య, మండవ గౌతమ్, మున్నంగి సుబ్బారెడ్డి, తమనం రవి, కరీముల్లా బాజి, మధు, లాడెన్, సుబ్రహ్మణ్యం తదితరులున్నారు.

# సహాయ సంచాలకులుగా రామకోటేశ్వరి



**పొన్నూరు, జూన్ 10, ప్రభాతవార్త:** పొన్నూరు వ్యవసాయ సహాయ సంచాలకులుగా(ఏడిఎ) కోటేశ్వరి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదలీలలో భాగంగా పొన్నూరుకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిహెచ్ తిరుమలాదేవి గుంటూరు వ్యవసాయ క్షేత్రంలోని ల్యాబ్‌కు బదిలీ అయ్యారు. కోటేశ్వరి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొనే విధంగా కృషి చేస్తానన్నారు. రైతులు కూడా వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. రైతు భరోసా కేంద్రాలను ఉపయోగించుకొని లబ్ది పొందాలని సూచించారు.

# జగనన్న గోరుముద్ద పక్కాగా అమలు చేయాలి

## - మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్

**పొన్నూరు, జూన్ 10, ప్రభాతవార్త:** పాఠశాల పున : ప్రారంభం రోజు నుంచి యథావిధిగా జగనన్న గోరుముద్దను పక్కాగా అమలు చేయాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్‌ఆదేశించారు. జగనన్న గోరుముద్ద పథకానికి వచ్చిన మెనూను సక్రమంగా స్టాకు రిజిష్టర్‌లో ఎంట్రీ చేసి



ఎప్పటి కప్పుడు స్టాకు వివరాలను నమోదు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పాఠశాలలు పున : ప్రారంభం రోజులన జెవికె కిట్లు పంపిణీకి సిద్దంగా ఉంచుకోవాలన్నారు. అందుకు సంబంధించిన షూలు, బెల్టులు, స్టాకు పాయింట్‌కు వచ్చాయన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాధ్యాయులు శక్తివంచన లేకుండా పనిచేసి సత్ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో అడ్మిషన్లను పెంచే విధంగా చూడాలన్నారు. బడిబయట పిల్లలను కూడా బడిలో చేర్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పరిశీలన కార్యక్రమంలో సిఆర్పీ దేవరపల్లి దాసు తదితరులున్నారు.

# నాడు-నేడుతో పాఠశాలల ఆధునీకరణ

**పొన్నూరు, జూన్ 10, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశలో భాగంగా శిథిలావస్థకు చేరిన పాఠశాలలను ప్రభుత్వం నాడు-నేడు పథకంతో ఆధునీకరిస్తుందని పేరెంట్స్ కమిటి చైర్మన్ షాహిద అన్నారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరుగుతున్న అదనపు తరగతి నిర్మాణ పనులను శనివారం ఆమెతోపాటు పలువురు నాయకులు పరిశీలించారు. రూ.1.54కోట్లతో 11అదనపు తరగతి గదులను ఏర్పాటు చేస్తున్నారు. శనివారం గదుల నిర్మాణానికి శ్లాబ్ వేసే పని జరుగుతుంది. ఈ పనులను పరిశీలించిన ఆమె నాణ్యతతో పనులను చేయాలన్నారు. ఈ నెలాఖరులోపు తరగతి గదులను వినియోగంలోకి తెచ్చే



విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, ప్రధానోపాధ్యాయురాలు జె.శివలక్ష్మి, ఎఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రాంగణంలోకి సెయింట్ థామస్ స్కూల్

**పొన్నూరు, జూన్ 10, ప్రభాతవార్త:** సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీషు మీడియం స్కూల్‌ను కూరగాయల మార్కెట్ సెంటర్ నుంచి మూడవ వార్డు మెయిన్ రోడ్డులోకి మార్చినట్లు ప్రిన్సిపాల్ రోస్ థామస్ తెలిపారు. స్థానిక పాఠశాల ఆవరణలో జరిగిన



విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. డప్‌పేటలో వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిన పాఠశాలను మూడో వార్డులోకి మార్చినట్లు చెప్పారు. దశాబ్దన్నర కాలంపాటు దిగ్విజయంగా కొనసాగుతున్న పాఠశాల ప్రస్తుతం సువిశాలమైన ప్రాంగణంలోకి మార్చినట్లు చెప్పారు. నూతన క్యాంపస్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం, ప్లే గ్రౌండ్, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్రీడల కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు చెప్పారు. ఈ నెల 12నుంచి తరగతులు ప్రారంబించనున్నట్లు చెప్పారు.

# మణికాంత్ దంపతులకు కల్పన శుభాకాంక్షలు

**పొన్నూరు, జూన్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాళ్ళపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మానుకొండ రవికాంత్-శృతి దంపతులకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ సతీమణి రావి కల్పన శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. కల్పన వెంట మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ షేక్ సుఫియా, మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్



బోయిన శివనాగరాజు, జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షుడు షేక్ షఫాయితుల్లా, బాపట్ల పార్లమెంట్ బూత్ కమిటి అధ్యక్షుడు అన్నవరపు కృష్ణచైతన్య, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ చింతలపూడి మురళకృష్ణ, మాజీ కౌన్సిలర్ షేక్ గౌసియా, నాయకులు షేక్ సుల్తాన్, జంగా రాజేష్, నాగళ్ళ శ్రీనివాస్, మర్రెడ్డి సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.

# మేడిశెట్టి కృష్ణ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరం

## ఎమ్మెల్యే శివకుమార్

**తెనాలి, జూన్ 10, ప్రభాత వార్త :** సమాజం పట్ల బాధ్యతగా యువతకు ప్రతినిధిగా వైఎస్ఆర్‌సిపి విజయం కోసం శ్రమించి అర్ధంతారంగా మన మధ్య నుంచి దూరమైన మేడిశెట్టి కృష్ణ భౌతికంగా లేకపోయినా కృష్ణ ఆలోచనలు, ఆశయాలు మనతోనే ఉంటాయని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. వైఎస్ఆర్‌సిపి యువ నాయకులు మేడిశెట్టి కృష్ణ



జయంతిని పురస్కరించుకుని శనివారం తెనాలిలో సముద్రాల పవన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఈ కార్యక్రమాల్లో పాల్గొని మేడిశెట్టి కృష్ణ పార్టీ కోసం అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. స్థానిక ఐతానగర్ అంబేద్కర్ విగ్రహం సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన కృష్ణ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన ప్రతిమకు పూలదండలు వేసి నివాళులిర్పంచిన ఎమ్మెల్యే శివకుమార్ అనంతరం వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, ఆహారం బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ మేడిశెట్టి కృష్ణ పార్టీ కార్యకర్తగా, ప్రజల్లో మమేకమవుతూ పార్టీ విజయం కోసం శ్రమించారని ఆయన సేవలు మరువలేనివని నివాళి అర్పించారు. సముద్రాల పవన్ మాట్లాడుతూ స్నేహానికి నిర్వచనం మేడిశెట్టి కృష్ణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బేతాళ ప్రభాకర్, కారుమంచి సునీల్‌సందీప్, జెట్టి బాగ్యారావు, వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

## మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

**తెనాలి, జూన్ 10, ప్రభాత వార్త :** నటుడుగా, నాయకుడుగా ప్రజాసేవకుడిగా తండ్రి నందమూరి తారక రామారావు వారసత్వాన్ని పునికి పుచ్చుకుని తనదైన పందాలో ప్రజాసేవలో మమేకమవుతున్న నందమూరి బాలకృష్ణ శత వసంతాలు వర్ధిల్లాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి ఆలపాటి



రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో శనివారం నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు బాలయ్య బర్తడే కేక్‌ను కట్ చేసి బాలయ్య బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నటవారసుడుగానే కాక రాజకీయాల్లోను పరిణితి చెందిన నాయకుడిగా రాణిస్తూ మరోవైపు పలు సేవా కార్యక్రమాలకు పెద్దపీత వేస్తున్న నందమూరి బాలకృష్ణ యువతకు స్పూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ స్దాయి సీనియర్ నాయకులు, బాలయ్య అభిమానులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**తెనాలి, జూన్ 10, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతుల విషయంలో సాచివేత దోరణి అవలంభిస్తుందని, సరైన గణాంకాలు ప్రభుత్వం వద్ద లేకపోవడం శోచనీయమని ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి వారందరికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కౌలు రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ



అన్నారు. కౌలు రైతుల జాతా నెల్లూరు జిల్లా నుండి తెనాలి వచ్చిన సందర్భంగా శనివారం ఐతానగర్‌లో మహిళా పాడి రైతులు, కౌలు రైతులు జాతకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. గ్రామ సచివాలయ పరిధిలో కౌలు రైతులను అధికారులు గుర్తించి గ్రామ సభల ద్వారా పంట సాగు హక్కు పత్రాలు ఇవ్వాలని, భూ యజమాని సంతకం చేయాలని, నిబంధనలు విధించడం ద్వారా కౌలు రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. కార్డులు లేకపోవడం వలన రైతు భరోసా, పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీలు, పంటల భీమా రావడం లేదన్నారు. ఈ క్రాప్‌లో నమోదు చేయకపోవడంతో ప్రభుత్వ రాయితీలు కౌలు రైతులకు రావడం లేదని తద్వారా పెట్టుబడులు పెరిగి కౌలు రైతులు ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడ్డపుడు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం గురించి కౌలు రైతులకు తగు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు జి.లక్ష్మీపతి, ముద్దన సాంబశివరావు, మేకల చిట్టిబాబు, జెట్టి బాలరాజు, యోగేశ్వరరావు, వేజండ్ల సభిత, వి.నాగేశ్వరరావు, తెనాలి శాంతకుమారి, కూచిపూడి శకుంతల, మేకల రజనీ, అత్తోట కమలమ్మ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించిన సిఎంకు ధన్యవాదాలు

## రాష్ట్ర బిసి వెల్ఫేర్ సంఘ అధ్యక్షులు కేసన



**తెనాలి, జూన్ 10, ప్రభాత వార్త :** తెలుగు రాష్ట్రాలు రెండు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా కొనసాగినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్టు పద్దతి ద్వారా ఉద్యోగులను నియమించే కార్యచరణను కొనసాగించిందని అప్పటి నుండి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా వారి సేవలను గుర్తించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా అవకాశం కల్పించలేదని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం అభినందనీయమని సిఎం జగన్మోహనరెడ్డికి రాష్ట్ర బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులు కేసన శంకరరావు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు. 1999వ సంవత్సరం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్టు పద్దతి ఉద్యోగాల నియామకం జరిగిందని, 2019ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీ మేరకు బిసి, ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లోని ఎంతో మంది కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా రాష్ట్ర వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేసి ప్రభుత్వ నిర్వహణలో వైద్య ఆరోగ్యశాఖలోనికి తీసుకోవడం ఫలితంగా 14,658మంది వైద్యవిధాన పరిషత్ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపబడతారని, ఇక నుండి వీరికి ప్రభుత్వం జీతబత్యాలు, ఇతర అలవెన్సులు, ఎపి సర్వీసు ప్రకారం అందుతాయని, ఫలితంగా వారి కుటుంబాల్లో కూడా ఆనందం వెల్లివిరిస్తుందన్నారు. 1998నుండి క్వాలిఫైడ్ టీచర్స్, 4,072మంది ఉద్యోగులు ఉన్నారని, 2,682మంది క్వాలిఫైడ్ టీచర్స్‌కు కూడా ఉద్యోగాలు ఇచ్చి వారి కుటుంబాల్లో కూడా వెలుగులు నింపడం శుభసూచికమన్నారు. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు రూ.10,117మందిని క్రమబద్ధీకరించి వారికి సమాజంలో గౌరవ స్థానం కల్పించిన ముఖ్యమంత్రి వర్యులకు కేసన ధన్యవాదాలు తెలిపారు.

# గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**భట్టిప్రోలు, జూన్ 10, ప్రభాత వార్త :** మండలంలోని వెల్లటూరు జగనన్న కాలనీలో నివాస స్దలాలు పొందిన లబ్ధిదారులు వారి వారి గృహాలను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు తెలిపారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా మండలంలోని వెల్లటూరు జగనన్న కాలనీలో లబ్ధిదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ లే అవుట్‌లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించామని, ఒక్కక్కరికి రూ.35వేలు బ్యాంకు రుణాలు సదుపాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తొలుత లే ఔట్లలో గృహాలకు శంఖుస్థాపన గావించారు. కట్టుబడిలో ఉన్న గృహాలను సందర్శించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఆయన వెంట తహశీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్, ఏఈ హౌసింగ్ రావూరి సౌమ్య, గ్రామ సర్పంచ్ కాటూరు లక్ష్మి, ఏఈపి ఆర్ రామచంద్రరావు, సెక్రటరీ సర్వేయర్ శ్రీనివాసరావు, యానిమేటర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన రత్తయ్య

**భట్టిప్రోలు, జూన్ 10, ప్రభాత వార్త :** మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన బొర్రా రత్తయ్య ఈనెల 1వ తేది నుండి కనబడటం లేదని అతని తండ్రి బర్రా అభిమాన్యుడు బుధవారం తెలిపారు. వివరాలు అడగగా ఒకటో తేది తెల్లారు ఝూమున సూరేపల్లి నుండి ట్రాక్టర్పఐ ముఠా కూలీలతో కలిసి చెరుకుపల్లి మండలం బలుసుపాలెం గ్రామానిక వరిమాసులకు వెళ్ళారు. మాసూలు అయిన పిదప రత్తయ్య ముఠా వారితో ట్రాక్టర్లు అందరూ కలసి ఎక్కక పోవడం వారు గుర్తించలేదు. అప్పటి నుండి ఇప్పటి వరకు కనిపించకపోవడంతో భట్టిప్రోలు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేసినట్లు అభిమన్యుడు తలెఇపారు. మరిన్ని వివరాలకు 9963828508సమాచారం తెలియజేయాలని కోరారు.

# ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

ఎమ్మెల్యే పీఆర్కే



**మాచర్ల, జూన్ 10 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 26వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న వీర్లగుడికి భూమిపూజలో ఆయన పాల్గొన్నారు. ఆధ్యాత్మికతతో మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. కక్షలకు దూరంగా ఉండి ప్రశాంతమైన జీవితం గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

**పలు కుటుంబాలకు సంతాపం**

మాచర్ల పట్టణంలోని 21వ వార్డుకు చెందిన అడిగే హనుమంతురావు అనారోగ్యంతో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పీఆర్కే వార్డుకు చేరుకొని హనుమంతురావు భౌతికకాయం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే వెల్దుర్తి మండలం శిరిగిరిపాడుకు చెందిన కుక్కమూడి వీరయ్య, మాచర్ల మండలం కొప్పునూరుకు చెందిన చింతలపూడి నాగిరెడ్డిలు కూడా అనారోగ్యంతో మృతిచెందడంతో వారి భౌతికకాయాలను సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

# విజేతలకు బహుమతులు అందజేత



**గురజాల, జూన్ 10 ప్రభాతవార్త:** పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి హిమభార్గవి ఆధ్వర్యాన వేసవి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా విజయం సాధించిన విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పీర్ అహ్మద్, స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం, కౌన్సిలర్ బండి రవి చేతుల మీదుగా ఈ బహుమతులు అందించారు.

# డబ్బులు డిమాండ్ అవాస్తవం

డీసీహెచ్ఎస్ రంగారావు



**గురజాల, జూన్ 10 ప్రభాతవార్త:** పట్టణ ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టంకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు అవాస్తవమని డీసీహెచ్ఎస్ రంగారావు అన్నారు. శుక్రవారం ఆసుపత్రిలో ఓ మృతదేహానికి పోస్టుమార్టం చేయడానికి వైద్యుడు రూ. 5 వేలు డిమాండ్ చేశారని మృతుని కుటుంబసభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగిన విషయం విదితమే. దీనిపై విచారించేందుకు శనివారం ప్రభుత్వాసుపత్రికి డీసీహెచ్ఎస్ రంగారావు వచ్చారు. ఆయన మాట్లాడుతూ ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# కోలాహలంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**మాచర్ల, జూన్ 10 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో శనివారం సినీనటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను టీడీపీ నేతలు కోలాహలంగా నిర్వహించారు . పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నటుడుగా, ఎమ్మెల్యేగా బాలకృష్ణ ప్రజల అభిమానాన్ని పొందారన్నారు. వందకు పైగా సినిమాల్లో నటించి అగ్ర కథానాయకునిగా కొనసాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, వజ్రంనాయక్, బండారు కృష్ణవేణి, వీరు, అంజి, పుల్లారావు, వేణు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో శరమాళ్ల మృతి



**గురజాల, జూన్ 10 ప్రభాతవార్త:** వైసీపీ నేత శరమాళ్ల శివన్నారాయణ (శివ) శనివారం వేకువజామున గుండెపోటుతో పట్టణంలోని తన స్వగృహంలో మృతిచెందారు. 48 యేళ్ల శివన్నారాయణ చిన్న వయసులోనే రాజకీయంగా గుర్తింపు తెచ్చుకున్నారు. కాపు నాయకునిగా సంఘ భలోపేతానికి కృషి చేశారు. పార్టీ అభ్యర్థుల విజయానికి శ్రమించి కీలక నేతగా మారారు. గతంలో ఈయన టీడీపీ నేతగా పనిచేసి జిల్లాస్థాయి నేతగా ఎదిగారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తనముద్ర వేశారు. గురజాల మండలంలో శరమాళ్ల మిత్ర మండలి అంటే తెలియని వారుండరు. ఈయన మృతిపట్ల ద్రిగ్భాంతి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి మురళీధరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలుపవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్ బడేజాని, కొమ్మినేని వెంకటేశ్వర్లుతోపాటు టీడీపీ, జనసేన నేతలు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు ఇబ్బంది

మాజీ ఎమ్మెల్యే యరపతినేని



**గురజాల, జూన్ 10 ప్రభాతవార్త:** వైసీపీ అధికారంలోకి వచ్చాక విద్యుత్ బిల్లులను అమాంతంగా పెంచి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెడుతోందని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌రెడ్డి తమ్ముడైన అవినాష్‌రెడ్డికి చెందిన షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ నుంచి రూ. 2624 కోట్లు ఖర్చు చేసి నాసిరకం విద్యుత్ పరికరాలను ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. వీటి వలన లోవోల్టేజీ విద్యుత్ కోతలు ఏర్పడి ప్రభుత్వానికి భారీ నష్టం వచ్చిందని, అవినాష్‌రెడ్డికి మాత్రం రెండింతలు లాభం వచ్చిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని ఎన్నికల సమయంలో ప్రకటించిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పారన్నారు. 2016 నాటికి గుజరాత్ తర్వాత గ్రామీణ ప్రాంతాలకు 100 శాతం విద్యుత్ సరఫరా చేసిన ఘనత ఏపీలో చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. 73 యేళ్ల చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రులు 22 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఒక్క చంద్రబాబునాయుడు 15 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలను పెంచలేదని గుర్తు చేశారు. జగన్‌ప్రభుత్వం ఇప్పటికి 7 సార్లు విద్యుత్ బిల్లులు పెంచిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రూ. 3669 కోట్ల భారాన్ని మోపిందన్నారు. లోడు అదనపు చార్జీల పేరుతో మరో రూ. 5 వేల కోట్ల భారం పడిందన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రభుత్వ కొత్త దోపిడిని ప్రజలు ఒప్పుకునే పరిస్థితిలో లేరన్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తూ జగన్ మాత్రం కేసులు నుంచి బయట పడేందుకు కేంద్రం చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. వ్యవసాయ, గృహ రంగాల కోసం ఒక్కో స్మార్ట్ మీటర్‌ను రూ. 18 వేలు చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఈ కొనుగోలులో రూ. 17 వేల కోట్ల కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే వ్యవసాయ, గృహ, వాణిజ్య పరిశ్రమ రంగాలకు అన్ని రాయితీలతో కూడిన నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని యరపతినేని చెప్పారు.

# ఏపీఆర్జేసీ నూతన ప్రిన్సిపాల్‌గా ఎన్ సరోజిని

**విజయపురిసౌత్, జూన్ 10 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ స్థానిక ఏపీఆర్జేసీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా నూతక్కి సరోజినీ శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఏ.వేణుగోపాల్‌రావు కళాశాల ప్రిన్సిపాల్‌గా ఇప్పటివరకు విధులు నిర్వహించిన తనకు సహకరించిన కళాశాల లెక్చరర్స్ అలాగే సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ లెక్చరర్స్ సిబ్బంది పూర్తి సహాయ సహకారాలను అందించాలని కోరారు. అనంతరం పూర్వ ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు నూతన ప్రిన్సిపాల్ ఎన్.సరోజినీని శాలువాలు, పుష్పగుచ్చాలతో కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలరావు, ఎల్లారెడ్డి, పుల్లయ్య, లాల్‌బహుదూర్, టి.రాజశేఖర్, సి.హెచ్.చంద్రశేఖర్, హనుమంతరావు, చిన్న వెంకటేష్, గోపయ్య, శరత్‌బాబు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# అభయాంజనేయస్వామికి ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రత్యేక పూజలు



**రొంపిచర్ల, జూన్ 10 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసరావుపేట మండలంలోని దొండపాడు గ్రామంలో ఆయన పర్యటించారు. 30 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 30 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్ఠించడం ఎంతో సంతోషమన్నారు. స్వామివారి దీవెనలతో గ్రామంలో రైతులు, ఇతర వర్గాల వారు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట లైఫ్‌లైన్ హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ పేరం రాజనందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమాలు రద్దు

**నకరికల్లు, జూన్ 10 ప్రభాతవార్త :** ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శనివారం తెలియజేశారు. ఈ నెల 12న క్రోసూరులో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించి విద్యాకానుకను అందజేస్తున్న సభా కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో స్పందన కార్యక్రమం రద్దు చేశామని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. అదే విధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. ప్రజలు గమనించాలని కోరారు.

# ఎమ్మెల్యే గోపిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డివిజనల్ పంచాయితీ అధికారి రమణయ్య



**నరసరావుపేట, జూన్ 10 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఆయన కార్యాలయంలో శనివారం నరసరావుపేట డివిజనల్ పంచాయితీ అధికారి రమణయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా పంచాయితీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రమణయ్య ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ నరసరావుపేట డివిజన్‌లో పంచాయితీలకు సంబంధించి ఉత్తమ సేవలను అందించాలని సూచించారు. పలువురు ఉద్యోగులు నూతన డివిజనల్ పంచాయితీ అధికారి రమణయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# శిక్షణ పొందిన డ్రైవర్లకు సర్టిఫికెట్లు



**నరసరావుపేట, జూన్ 10 ప్రభాతవార్త :** ఏపిఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న డ్రైవర్లకు సర్టిఫికెట్లను డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి అందజేశారు. స్థానిక నరసరావుపేట ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్ స్కూల్‌లో 12వ బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకుంది. డ్రైవర్లకు సర్టిఫికెట్లను అందజేసిన అనంతరం వీరాస్వామి మాట్లాడారు. 13వ బ్యాచ్‌కి సంబంధించి అడ్మిషన్స్ జరుగుతున్నట్లు తెలిపారు. డ్రైవర్లు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ సర్టిఫికెట్లు పొందేందుకు అవసరమైన శిక్షణను అందిస్తున్నామన్నారు. 13వ బ్యాచ్‌కి సంబంధించి 7382896038 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి కోరారు.

# నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటన



**నరసరావుపేట, జూన్ 10 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు ప్రాంతాల్లో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం పర్యటించారు. పాలపాడురోడ్డులోని సాయి బృందావనం నూతన అపార్ట్‌మెంట్‌కు జరిగిన భూమిపూజ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. బిల్డర్లకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా కేంద్రం కావడంతో ప్రజల అవసరాలు, నివాస గృహాలకు డిమాండ్ ఉంటుందన్నారు. వారి అభిరుచులకు అనుగుణంగా బిల్డర్లు నిర్మాణాలు చేయడం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే విధంగా పల్నాడురోడ్డులోని వరలక్ష్మి ఫుడ్‌కోర్టును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు – సుబ్బాయమ్మ, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# సేవా రంగంలో కృష్ణకుమారికి ఉత్తమ అవార్డు



**నరసరావుపేట, జూన్ 10 ప్రభాతవార్త :** సేవా రంగంలో పూనూరి కృష్ణకుమారికి ఉత్తమ అవార్డు లభించింది. హైదరాబాద్ హోలీ ప్రిన్స్ సంస్థ ఈ అవార్డును అందించింది. ఎన్నో సంవత్సరాల నుండి సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములుగా కొనసాగుతున్న వారిని గుర్తించి సంస్థ ప్రత్యేక అవార్డులను అందజేసింది. సేవా రంగంతో పాటు వివిధ రంగాలలో నిష్ణాతులకు అవార్డులను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వృద్ధులకు సంబంధించి ప్రత్యేక వసతి గృహాన్ని నిర్వహిస్తున్న కృష్ణకుమారికి అవార్డు రావడం పట్ల పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. అవార్డు గ్రహీత కృష్ణకుమారి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

**చేగు వెంకటేశ్వరరావుకు అవార్డు...**

హోలీ ప్రిన్స్ సంస్థ నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో చేగు వెంకటేశ్వరరావుకు ఉత్తమ సేవా అవార్డును అందజేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపి కంజ్యూమర్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు చేగు వెంకటేశ్వరరావును వారు అభినందించారు. బలగం సినిమా నటులచే అవార్డును అందుకోవడం పట్ల వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# టిడిపి కార్యాలయంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**నరసరావుపేట, జూన్ 10 ప్రభాతవార్త :** నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు అల్లంశెట్టి మోహన్‌రావు ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ వారసునిగా సినీ, రాజకీయ రంగాలలో బాలకృష్ణ కొనసాగుతున్నారని తెలిపారు. తనదైన శైలిలో ఆయన ఆయా గ్రామాల్లో ఉన్నతంగా ఎదిగారని తెలిపారు. నందమూరి బసవతారకం పేరుపై క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేసి ఎంతో మంది రోగులకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. రాజకీయాలలో వ్యక్తిగత ధూషణలు చేయకుండా ఆయన హుందాగా ఉంటారని తెలిపారు. పేద ప్రజలకు సేవ చేస్తూ ఆయన సంతోషంగా ఉండాలని డాక్టర్ అరవింద్‌బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొలుత కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కొట్టా కిరణ్, నారాయణ, ఆలీ, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొల్లా అక్రమాలు కోకొల్లలు రుజువు చేస్తా రాజకీయాలు నుంచి తప్పుకుంటారా....

... జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ సవాల్



**వినుకొండ, జూన్10, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారాన్ని అడ్డుపెట్టుకొని నాలుగేళ్ళలో చేసిన అవినీతి, అక్రమ భూ దందాలను ఆధారాలతో రుజువు చేసేందుకు తాను ఉన్నట్లు అలా రుజువు చేయలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని రుజువు చేస్తే ఎమ్మెల్యే బొల్లా రాజకీయాల నుంచి శాశ్వితంగా తప్పుకుంటారా అని జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఎమ్మెల్యే బొల్లాకు సవాల్ విసిరారు. శనివారం జీ.వీ నివాసం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ నాలుగేళ్ళలో ఎమ్మెల్యే బొల్లా నియోజకవర్గంలో చేయని అవినీతి, అక్రమ దందాలు లేవన్నారు. అన్యాయంగా ప్రభుత్వ భూములు కబ్జాలు చేయడం బెదిరించడం వ్యాపారుల నుంచి వాటాలు తీసుకోవడం వంటి అక్రమాలు కోకొల్లలని ధ్వజమెత్తారు. కల్తీ పాల వ్యాపారం చేసి కోట్లు గడించిన బొల్లా అనేక మంది పసి పిల్లలు తల్లుల ఉసురు పోసుకున్నారని విమర్శించారు. తెదేపా హయాంలో వచ్చిన నిధులతో పనులు చేస్తూ తానే చేస్తున్నట్లుగా బిల్డప్ ఇస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే బొల్లా నిజస్వరూపం వినుకొండ ప్రజానీకం గ్రహించారని చిత్తు చిత్తుగా ఓడించేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి సీఎం అసమర్ధతే కారణమన్నారు. సర్ చార్జిలు, యూజర్ చార్జిలు పేరుతో ప్రజలు వైకాపా దోపిడి చేస్తుందన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు మానుకొండ శివ ప్రసాద్, పెమ్మసాని నాగేశ్వరరావు, పఠాన్ ఆయూబ్‌ఖాన్, గోవిందునాయక్, గుంటూరు సాంబశివరావు, మీసాల మురళీకృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**వినుకొండ, జూన్10, ప్రభాతవార్త:** నటరత్న నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు స్థానిక తెదేపా కారా ్యలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు హాజరయ్యారు. భారీ కేక్ కటింగ్ చేసి అభిమానులకు, పార్టీ నాయకులకు పంపిణీ చేశారు. బాలకృష్ణ ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాలయ్య అభిమానులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిష్ట కార్యక్రమం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మక్కెన



**శావల్యాపురం ,జూన్10, ప్రభాతవార్త:** మండలంలోని పిచికలపాలెం గ్రామంలో గ్రామ దేవత స్వామి శిలా విగ్రహ మహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వినుకొండ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో సుఖంగా జీవించాలని భగవంతుని ఆశీసు ్సలు మెండుగా ఉండాలని కోరుకున్నారు.


# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి : అఖిలపక్షం



**నరసరావుపేట, జూన్ 10 ప్రభాతవార్త :** అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని అఖిలపక్షం నాయకులు ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్, టిడిపి నాయకులు కొల్లి బ్రహ్మయ్య, సిపిఐ నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కాసా రాంబాబు తదితరులు మాట్లాడారు. డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ బాధితుల సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలిచిన సిపిఐ నాయకులను అభినందించారు. తాము అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామన్నారు. రూ.5వేలు, రూ.10 వేలు ఆర్థిక సహాయం చాలా చిన్న మొత్తమని తెలిపారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు దాచుకున్న అగ్రిగోల్డ్ ప్రీమియం రూ.3 వేల కోట్లు ప్రభుత్వం చెల్లించడం పెద్ద విషయం కాదన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు.

# పాత్రికేయులకు వైద్యశిబిరం

విశాఖలో ప్రారంభించిన మంత్రి రజనీ



**చిలకలూరిపేట, జూన్10, ప్రభాతవార్త:** సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే పాత్రికేయుల పాత్ర సమాజంలో కీలకమైనదని విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం విశాఖలో జగదాంబ జంక్షన్ దగ్గర డాల్ఫిన్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో అక్రిడేటెట్ జర్నలిస్ట్‌లకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులతో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్‌లందరికి నూతనంగా మంజూరు చేసిన అక్రిడేషన్ కార్డులను మం త్రి రజిని అందచేశారు. మంత్రి మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఉన్నా జర్నలిస్ట్‌లు విలువలకోసం పనిచేస్తారని, వారి ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని అక్రిడేటెడ్ జర్నలిస్ట్‌లందరూ డాల్ఫిన్ డయాగ్నస్టిటిక్ సెంటర్‌లో రూ10వేల పైబడి ఖరీదు చేసే 56 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా చేయటం జరుగుతుందన్నారు. విశాఖ మేయర్ జి హరివెంకటకుమారి, ఎంపి ఎంవివి సత్యనారాయణ, శాసనసభ్యులు టి నాగిరెడ్డి, అవంతి శ్రీనివాసరావు. వియంఆర్‌డిఏ చైర్‌పర్సన్ ఎ విజయనిర్మల, నెడ్‌క్యాప్ చైర్మన్‌కెకె రాజు, ఆర్‌డిఓ హుసే ్సన్‌సాహెబ్ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యుత్‌కోతలు, ప్రజలపై విద్యుత్ చార్జీల భారం



**చిలకలూరిపేట, జూన్10, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో విద్యుత్ రంగం నిర్వీర్యమైనదని, విద్యుత్ కోతలతో ప్రజలు, రైతులు, తీవ్రంగా ఇబ ్బందులు పడుతున్నారని మాజీమంత్రి ప్రత్తిపాటి అన్నారు. శనివారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయంలో విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసి దేశంలో మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపామని ప్రత్తిపాటి అన్నారు. 2014సంవత్సరంలో 22.5 మిలియన్ యూనిట్లు విద్యుత్ లోటు ఉంటే 2019 నాటికి మిగులు విద్యుత్ సాధించామని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చాక 2022లో పవర్ హాలీడే ప్రకటించారని, 2022 ఏప్రిల్‌లో రోజుకు 40-40 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఎర్పడిందన్నారు. తక్కువ ఓల్టేజి విద్యుత్ సరఫరా కావడంవల్ల చేనేత కార్మికులు, ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులుపడ్డారని అన్నారు. రైతులకు 9గంటలు విద్యుత్ హామీని అమలు చేయడంలో వైకాపా విఫలమైనదని అన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కనీసం 3-4గంటలు విద్యుత్ కూడా అందడంలేదని ప్రత్తిపాటి తెలిపారు. వైఎస్ అవినాష్‌రెడ్డికి సంబందించిన షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ నుంచి నాసిరకం పరికరాలు కొనుగోలు చేశారని, ఆ పరికరాలు వల్ల విద్యుత్ కోతలలో లో ఓల్టేజి విద్యుత్ సరఫరా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ ఆదాయం 2022లో రెండింతలు పెరిగి రూ1350 కోట్లకు చేరిందన్నారు. విద్యుత్ చార్జీల పెంపుతో 1.47 కోట్ల కుటుంబాలపై విద్యుత్ భారం పడిందన్నారు. తెలుగుదేశంలో పార్టీ హయంలో విద్యుత్ ఛార్జీపై ఒక్కరూపాయి కూడాపెంచలేదని, సైకో జగన్ అధికారంలోకి వచ్చాక మొత్తం 7సార్లు విద్యుత్‌చార్జీలు పెంచారని ప్రత్తిపాటి విమర్శించారు.

# ప్రభుత్వ పథకాలను ఎగ్గొట్టేందుకు విద్యుత్ బిల్లుల మోత

## టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి

**కారంపూడి, జూన్ 10 ప్రభాతవార్త:** అధికారం చేపట్టిన నాలుగు సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల ప్రజలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేసి ప్రభుత్వ పథకాలను ఎగ్గొట్టేందుకు విద్యుత్ బిల్లుల మోతని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో విద్యుత్ బిల్లులు ఎక్కువయ్యాయని, అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు బిల్లులు తగ్గిస్తామని చెప్పి ఇప్పటికి ఏడుసార్లు బిల్లులు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని అన్నారు.



30 రోజులకు తీయవలసిన బిల్లులు 35 రోజులకు తీస్తూ కరెంట్ రీడింగ్ ఎక్కువ వస్తే కరెంట్ బిల్లుల పేరుతో ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తున్నారని అన్నారు. ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేసి లాభాల కోసం ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. రాష్ట్రంలో 95 శాతం పథకాలు అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం పథకాల అమలుపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోకి వెళ్లడానికి వాలంటీర్లు, పోలీసులను అడ్డుపెట్టుకొని వెళ్తున్నారే తప్ప అక్కడ ప్రశ్నిస్తే పోలీసులతో కేసులు నమోదు చేపిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేసుకుంటున్నారని, వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్‌లు పేరుకే సర్పంచ్‌లని అన్నారు. రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్ శాఖాధికారులు వైసీపీ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే అవినీతి అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, పంగులూరి అంజయ్య, చప్పిడి రాము, పంగులూరి పుల్లయ్య, గోళ్ల సురేష్‌యాదవ్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, కోదాడి ప్రభాకర్, నాగవరపు రాముడు, బొంకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**విజయపురిసౌత్, జూన్ 10 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ నందమూరి బాలకృష్ణ 63వ పుట్టినరోజు వేడుకలను విజయపురిసౌత్‌లో శనివారం మండల అధ్యక్షుడు నేరేటి వీరస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అనంతరం కార్యకర్తలతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ సినీ జీవితంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నట్లు తెలిపారు. హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవతో పాటు బసవతారకం క్యాన్సర్ వైద్యశాల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తూ ఎంతో మంది ఆదరాభిమానాలను పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్న వ్యక్తి నందమూరి బాలకృష్ణ అని అన్నారు. ఆయన వంద సంవత్సరాలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు కోటయ్య, ఎర్రిపల్లి వెంకటేశ్వర్లు, బొల్ల వెంకటేశ్వర్లు, మైలపల్లి అప్పలరాజు, చెల్లూరి అప్పలరాజు, ఎజ్జల ఏసుబాబు, పవన్‌కుమార్, రామచంద్రనాయక్, నూకరాజు, రావుల శ్రీను, కట్టరాజు, మన్నేపల్లి రామాంజనేయులు, రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**దుర్గి, జూన్ 10, ప్రభాతవార్త :** ఒబులేశునిపల్లె అడిగొప్పల మార్గ మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఒబులేశునిపల్లెకు కోటా లక్ష్మయ్య ద్విచక్రవాహనంపై పొలానికి బయలుదేరాడు. అదే సమయంలో ఈపూరు మండలం బొమ్మరాజుపల్లెకు చెందిన మరగాని శ్రీనివాసరావు, కటారు శ్రీనివాసరావు ద్విచక్రవాహనంపై మాచర్ల నుంచి స్వగ్రామం వెళ్తూ మార్గమధ్యలో నల్లవాగు వద్ద లక్ష్మయ్య ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికంగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకు నర్సరావుపేటకు తరలించారు.

# వేసవి శిక్షణా తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగం

**యడ్లపాడు, జూన్ 10, ప్రభాతవార్త :** వేసవి శెలవుల సమయంలో విద్యార్థులకు తరగతులు నిర్వహించటం వలన వారికి మంచి జ్ఞానాన్ని పెంపొందించిన వారవుతారని, దీనిని స్థానిక గ్రంథాలయాధికారి నిర్వహించటం అభినందనీయమని విశ్రాంత ఎండోమెంట్ అధికారి పోపూరి గంగయ్య చౌదరి పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా యడ్లపాడు శాఖా గ్రంథాలయాధికారిణి సిహెచ్ అంజమ్మ వివరిస్తూ గత నెల 8వ తేది నుండి నేటి వరకు విద్యార్థులకు వేసవి శిక్షణాతరగతులు నిర్వహించటం జరిగిందన్నారు.



ఈ కార్యక్రమంలో పాఠకులు మానుకొండ రామారావు, శివరామకృష్ణ, ముత్తవరపు సాంబశివరావు, వంశీ, దేసు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి పౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

**యడ్లపాడు, జూన్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జగ్గాపురం గ్రామానికి చెందిన పోపూరి వీరవెంకట బ్రహ్మయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ప్రత్తిపాటి పౌండేషన్ అధ్వర్యంలో అతని వైద్య ఖర్చుల నిమిత్తం 20వేల అర్థిక సహాయియాన్ని అందజేయటం జరిగిందని మండల టిడిపి అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు పేర్కొన్నారు.



పౌండేషన్ ద్వారా అరోగ్య సమస్యలతో బాదపడుతున్న వారిని గుర్తించి అర్థికసహాయాన్ని అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోపూరి శ్రీనివాస్, పోపూరి రంగారావు, ప్రశాంత్, పార్థు, ముద్దన రాము, పోపూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడులో టిడిపికి పూర్వ వైభవం

**సత్తెనపల్లి, జూన్ 10 ప్రభాతవార్త :** మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ రాకతో పల్నాడులో టిడిపికి పూర్వ వైభవం వస్తుందని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు నాయకత్వంలో రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ - టిడిపి మేనిఫెస్టో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా నాయకులు వర్ల రామయ్య, కన్నా లక్ష్మీనారాయణ, జి.వి.ఆంజనేయులు, మాజీ గుంటూరు మేయర్ కన్నా నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య, వందనాదేవి తదితరులు పాల్గొని మాట్లాడారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలిరావడంతో నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. సత్తెనపల్లితో పాటు పల్నాడు జిల్లాలోని టిడిపికి పూర్వ వైభవం వచ్చిందని, వైకాపా ఖాళీ అవుతుందని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**పెదకూరపాడు, జూన్ 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెదకూరపాడులో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రముఖ సినీనటులు, ఎమ్మెల్యే బసవతారక క్యాన్సర్ హాస్పటల్ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెల్లలచెరువు సురేష్ ఆధ్వర్యంలో కేక్‌ని కట్ చేసి వృద్ధులకు దుస్తులు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రమశిక్షణకు నందమూరి కుటుంబానికి నిబద్ధతతో క్రమశిక్షణతో అందరితో ఆప్యాయంగా మంచిగా మారుపేరుగా కలిగిన వ్యక్తి బాలకృష్ణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామ్‌గోపాల్, భాష్యం ఆంజనేయులు, గుడిపూడి బాబు, షేక్.అజముల, షేక్.ముంతాజ్, గంగినేని లీలావతి, మద్దినేని సత్యనారాయణ, ఏటుకూరి బ్రహ్మయ్య, ఎస్.కె.రఫీ, మిటలరీ మౌలాలి, కామేశ్వరరావు, గోగులపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులు సిఎంకు రుణపడి ఉంటారు

## : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**క్రోసూరు, జూన్ 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులు సిఎం జగన్‌కు రుణపడి ఉంటారని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. శనివారం కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎమ్మెల్యే శంకరరావును కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా తాము కొనసాగుతున్నామని తెలిపారు.



ప్రభుత్వంలో తమను ఉద్యోగులుగా గుర్తించి క్రమబద్ధీకరించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావును ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ఉద్యోగులు సత్కరించారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, జూన్ 10 ప్రభాతవార్త :** సినీనటులు బాలకృష్ణ జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ బాలకృష్ణ జన్మదిన కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ బాలకృష్ణ మరిన్ని పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.



కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జై భీమ్ భారత్‌పార్టీ కార్యక్రమం

**సత్తెనపల్లి, జూన్ 10 ప్రభాతవార్త :** జై భీమ్ భారత్‌పార్టీ ఆధ్వర్యంలో శనివారం పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్ కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు దగా ప్రభుత్వం పుస్తకాన్ని ఆవిష్కరించారు. బలహీన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. వారికి భవిష్యత్తు లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ రాష్ట్రాన్ని బాగు చేస్తారని నమ్మి ఆయనకు ఓటు వేశామని తెలిపారు. 27 పథకాలను రద్దు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా పలువురిపై దాడులు జరిగాయని తెలిపారు. తమ పార్టీ అధినేత జడా శ్రావణ్‌కుమార్ బాధితుల తరపున పోరాటం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాపయ్యచౌదరి, బి.ఎల్.చిన్నయ్య, కోటయ్య, శ్రీనివాసబాబు, దివ్వెల శ్రీనివాసరావు, నరిశేటి వేణుగోపాల్, ఖాజావలి, సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏసు మార్గంలో నడవండి : ఎమ్మెల్యే శంకరరావు

**క్రోసూరు, జూన్ 10 ప్రభాతవార్త :** ఏసు మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని పీసపాడులో ఎం.పి.నందిగం సురేష్‌తో కలిసి చర్చి ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అందరిని ప్రేమించాలని తెలిపిన ఏసుక్రీస్తు బోధనలను పాటించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎం.పి. నందిగం సురేష్



మాట్లాడుతూ చర్చి ప్రారంభోత్సవానికి హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే శంకరరావు పదేపదే తనకు ఫోన్ చేశారని, ఆయనపై ఉన్న ప్రేమతో ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ఎంతో మంచిమనిషి ఎమ్మెల్యేగా ఉండటం నియోజకవర్గ ప్రజల అదృష్టమని తెలిపారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 12న క్రోసూరుకు వస్తున్నారని ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎం.పి.నందిగం సురేష్ విజ్ఞప్తి చేశారు.

# వృద్ధ దంపతులకు నిత్యావసర సరుకులు అందజేత

**సత్తెనపల్లి, జూన్ 10 ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధ పడుతున్న వృద్ధ దంపతులకు అత్తులూరి సుబ్బారావు ఆసరాగా నిలిచారు. రూ.25 వేలు వెచ్చించి ఏడాదికి సరిపడ నిత్యావసర సరుకులను అందజేశారు. పసుమర్తి మోహన్‌రావు - శేషమ్మలకు ఇద్దరు సంతానం కాగా కొడుకు ఇటీవల మృతిచెందాడు. కుమార్తెకు వివాహం చేశారు. దీంతో వృద్ధ దంపతులు ఇరువురు ఒంటరివారిగా మిగిలారు. కనీసం వారి కుటుంబం గడవటం కూడా బాగా ఇబ్బందిగా మారింది. దీంతో సమాచారం తెలుసుకున్న అత్తులూరి సుబ్బారావు ఏడాదికి సరిపోను నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో కొత్త రామకృష్ణ, చకా ్ర రవి, సత్యనారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన

**పెదకూరపాడు, జూన్ 10 ప్రభాతవార్త :** మండలంలోని బలుసుపాడు గ్రామంలో చైల్డ్ గ్రూప్స్ గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ ఆధ్వర్యంఓల బాలలకు చైల్డ్ రైట్స్ గురించి చైల్డ్ ప్రొటెక్షన్ గురించి, చైల్డ్ సేఫ్ గురించి రెండు గ్రూపులు పిల్లలతో మాట్లాడటం జరిగింది. మానవ హక్కుల్లో భాగంగా బాలలకు నాలుగో హక్కులు



ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో కల్పించడం జరిగింది. దీనికి భారతదేశం కూడా 1992 సంవత్సరంలో చేయడం జరిగింది. బాలలకు హక్కుల గురించి ఒకటి, జీవించే హక్కు రెండు, రక్షణ పొందే హక్కు మూడు, అభివృద్ధి చెందే హక్కు నాలుగు భాగస్వామ్యపు హక్కు అలాగే గ్రామంలో ప్రతి నెలలో ఒకసారి గ్రామ కమిటీ ఏసి పిల్లల యొక్క సమస్యలు ఏవైతే ఉన్నాయో అక్కడే వారి సమస్యలను గ్రామంలో ఉన్న అధికారులు తీర్చవలసి ఉందన్నారు.

# నిరుపేదలకు, వృద్ధులకు భోజన ప్యాకెట్ల పంపిణీ

**సత్తెనపల్లి, జూన్ 10 ప్రభాతవార్త :** నిరుపేదలకు, వృద్ధులకు భోజన ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. దాతల యొక్క సహకారంతో దివ్వెల శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషమని పలువురు పేర్కొన్నారు. ఆత్మకూరు వెంకట చెంచయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొల్లిపర కాశీవిశ్వనాధం కుటుంబసభ్యులు 40 మంది నిరుపేదలకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. విశ్వనాధం వంటి పెద్దల ప్రోత్సాహంతోనే ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు శ్రీనివాసరావు తెలియజేశారు.



# సిఎం పర్యటనను విజయవంతం చేయాలి

**క్రోసూరు, జూన్ 10 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి క్రోసూరు పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు. శనివారం క్రోసూరు ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న కార్యక్రమాన్ని విజయవంతం



చేసేందుకు అన్నివర్గాల ప్రజలు తరలిరావాలన్నారు. ప్రజా సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలను, ప్రోత్సాహాన్ని అందిస్తున్న సిఎం జగన్‌కు ఘనంగా ప్రజలు స్వాగతం పలకాలన్నారు. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజా మద్దతు తెలపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే శంకరరావును కలిసిన ఎంపిడిఓలు

**క్రోసూరు, జూన్ 10 ప్రభాతవార్త :** పదోన్నతిపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులుగా వచ్చిన ఎంపిడిఓలు శనివారం పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. క్రోసూరు మండలానికి బి.మహేష్‌బాబు, అచ్చంపేట మండలానికి పి.శివ సుబ్రహ్మణ్యంలు బదిలీపై వచ్చారు. ఎమ్మెల్యే శంకరరావును ఈ సందర్భంగా వారు సత్కరించారు. ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ ప్రజలకు జాప్యం లేకుండా సేవలందించాలన్నారు. మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

# ప్రత్తిపాటి నివాసంలో ఘనంగా నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

**చిలకలూరిపేట, జూన్10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు కుమారుడు, హిందుపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలను శనివారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ అభిమానులు తెచ్చిన భారీ కేక్‌ను మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కట్ చేసి నందమూరి బాలకృష్ణకు శుభాకాంక్షలు



తెలిపారు. అనంతరం కేక్‌ను అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ బాలకృష్ణ హిందుపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవ చేస్తున్నారని, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. షేక్ కరిముల్లా, కందిమళ్ల రఘురామరావు, గుర్రం నాగపూర్ణచంద్రరావు, తొండెపి వెంకయ్య, శ్రీకాంత్, ముప్పసాని ఆదినారాయణ, షేక్ అజారుద్దీన్, ఆదినారాయణ, జవ్వాజి సాయితేజ, జీసి కరిముల్లా, అమరా మణి, పలువురు నందమూరి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశక్తి పథకం కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు మహిళ నేతలు

**చిలకలూరిపేట, జూన్10, ప్రభాతవార్త:** మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మహాశక్తి పథకం గురించి జరిగిన సమావేశంలో పట్టణానికి చెందిన టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా పాల్గొని ప్రసంగించారు. శనివారం జరిగిన ఈ సమావేశానికి టిడిపి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా పార్లమెంట్ మహిళా కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అన్నక్యాంటిన్ వద్ద అన్నదానం

**చిలకలూరిపేట, జూన్10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ నాయకుడు, హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా గడియారస్తంభం సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మొబైల్ అన్న క్యాంటిన్ వద్ద స్టేట్‌వైడ్ నందమూరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో 600 మందికి బాలకృష్ణ అభిమానులు



అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమాన సంఘాల నాయకుడు ఎన్టీఆర్ రఫీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అభిమానులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందించారు. కాగా 12వ రోజు అన్నదాన కార్యక్రమం 600మందికి నిర్వహించినట్లు నిర్వాహకులు తెలియచేశారు.

# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాన్సన్ కుటుంబానికి ఆర్థికసాయం

**చిలకలూరిపేట, జూన్10, ప్రభాతవార్త:** పసుమర్రు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కోట సుదర్శనం పెద్ద కుమారుడు జాన్సన్ ఇటీవల మరణించారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సూచనల మేరకు



శనివారం టిడిపి నాయకులు జాన్సన్ నివాసానికి వెళ్లి రూ 20వేలు ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా జాన్సన్ కుటుంబసభ్యులు ప్రత్తిపాటికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుమర్రు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా నేత గోపిదేశి వెంకటేశ్వర్లుకు ఘననివాళి

**చిలకలూరిపేట, జూన్10, ప్రభాతవార్త:** పట్టణంలోని 8వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు గోపిదేశి వెంకటేశ్వర్లు ఇటీవల మృతిచెందారు. కాగా శనివారం వారి నివాసంలో జరిగిన పెద్దకర్మ కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని వెంకటేశ్వర్లు



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి కౌన్సిలర్ కొత్తకుమారి, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, కందిమళ్ల రఘురామారావు, వార్డు పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బాలకృష్ణను కలిసిన ప్రముఖులు

**చిలకలూరిపేట, జూన్10, ప్రభాతవార్త:** హిందుపురం శాసనసభ్యుడు, ప్రముఖ నటులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు కుమారుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా పట్టణానికిచెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ అసిస్ట్ అసోసియేటెడ్ డైరక్టర్ జాష్టి హరీష్ నందమూరి బాలకృష్ణను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా టిడిపి నాయకుడు, హిందుపురం టిడిపి కో ఆర్డినేటర్ పావులూరి శ్రీనివాసరావు బాలకృష్ణను కలిసి బోకే అందచేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.



# ఉమేష్‌చంద్రకు 'ప్రత్తిపాటి' నివాళి

**చిలకలూరిపేట, జూన్10, ప్రభాతవార్త:** మండలంలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన సకల ఉమేష్‌చంద్ర ప్రమాదవశాత్తు మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం ఉమేష్ చంద్ర భౌతిక కాయం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఉండగా అక్కడకువెళ్లి ఉమేష్‌చంద్ర భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి



కుటుంబసభ్యులు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారుఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటనను విజయవంతం చేయండి

## : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అచ్చంపేట, జూన్ 10 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు జనసమీకరణపై దృష్టి సారించారు. గ్రామాల్లో పర్యటిస్తూ నాయకులను, కార్యకర్తలను కలుస్తున్నారు. అచ్చంపేట, అమరావతి మండలాల్లోని అచ్చంపేట, అమరావతి మండలాల్లోని అచ్చంపేట, తాళ్ళచెరువు, కోనూరు,



కస్తల, అమరావతి తదితర గ్రామాల్లో పర్యటించారు. స్థానిక నాయకులను స్వయంగా కలిసి ముఖ్యమంత్రి పర్యటనకు ఆహ్వానించారు. సిఎం పర్యటనను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పై ప్రజల్లో అపూర్వమైన ఆదరాభిమానాలున్నాయన్నారు. లక్షలాదిగా తరలివచ్చే ప్రజలకు, అభిమానులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 186, మృతి జీరో

### దేశంలో మొత్తం బాధితులు 4,49,92,648

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్10: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 186కేసులు నమోదయ్యాయి. మృతి నమోదుకాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితులసంఖ్య 4,49,92,648కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,58,259 మంది కోలుకోగా 2501మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,888 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు1.18శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 81,69,489కి చేరగా,80,20,783 మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్‌కేసుల సంఖ్య 69,06,677కి చేరింది.అందులో 68,33,418 మంది కోలుకున్నారు.71,934మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,512కిచేరింది.అందులో 40,48,084 మంది కోలుకు న్నారు.40,356మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 36,10,537కి చేరింది.అందులో 35,72,434మంది కోలుకున్నారు. 38,080 మంది మరణించారు.

# ఎన్‌సిపికి ఇద్దరు వర్కింగ్‌ప్రెసిడెంట్ల నియామకం

● కుమార్తె సుప్రియాసూలే, కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌కు కొత్తబాధ్యతలు ● అజిత్‌ను పక్కనపెట్టిన పవార్



న్యూఢిల్లీ, జూన్ 10: ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ పార్టీ కార్యవర్గాన్ని ప్రక్షాళనచేసారు. పార్టీ 25వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈమార్పులు చేర్పులకు అంగీకారం తెలిపారు. పిఎం సంగ్మాతో కలిసి 1999లో పవార్ నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి మహారాష్ట్రలో అప్రతిహతంగా కొనసాగుతున్న ఎన్‌సిపికి ఇటీవలే తన మేనల్లుడు అజిత్‌పవార్‌తో కొంతమేర చిక్కులు వచ్చాయి. తదనంతరం ఆయన మళ్లీ ఎన్‌సిపితోనే రావడం ఎంవిఎ ప్రభుత్వంలో డిప్యూటీ సిఎంగా కూడా పనిచేయడం వంటి సంఘటనలుజరిగాయి. అయితే పార్టీ ప్రక్షాళనలో ఇపుడు శరద్‌పవార్ తన సోదరుడు అజిత్‌ను పక్కన పెట్టారు. ఆయన స్థానంలో పవార్ కుమార్తె సుప్రియా సూలే, గతంలో కేంద్ర మంత్రిగాపనిచేసిన ప్రఫుల్‌పటేల్‌లను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమించారు. అంతేకాకుండా పటేల్‌కు మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, జార్ఖండ్, గోవా రాష్ట్రాల బాధ్యతలను అప్పగించారు. అలాగేతన కుమార్తె సుప్రియాసూలేకు మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్, మహిళలు, యువత, లోక్‌సభ సమన్వయం బాద్యతలను అప్పగించారు. వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా ఆమె ఈ బాధ్యతలునిర్వహిస్తారని పవార్ మీడియాకు తెలిపారు. వీరితోపాటే పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ తత్కారేకు ఒడిశా, పశ్చిమబెంగాల్, రైతులు, మైనార్టీ విభాగం బాధ్యతలు అప్పగించారు. పార్టీపరంగా అజిత్‌పవార్ సమక్షంలోనే శరద్‌పవార్ ఈప్రకటన చేసారు. మహారాష్ట్రలోని బారామతినుంచి సుప్రియాసూలే ఎంపిగా కొనసాగుతున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలపట్ల ఆమె సంతోషం వ్యక్తంచేస్తూ పార్టీకి మరింత అంకితభావంతోపనిచేస్తానన్నారు. ఎన్‌సిపి వార్షికోత్సవం సందర్భంగా తనతోపాటు ప్రఫుల్‌పటేల్ ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎన్నికయ్యామని, పార్టీకి ఎంతో రుణపడి ఉంటామన్నారు. ఎంతోనమ్మకంతో తనపై ఉంచి బాధ్యతలను శక్తివంచనలేకుండా నిర్వర్తిస్తానని చెప్పారు. ఎన్‌సిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులనుంచి కూడా తనకు గతంలో మంచి మద్దతు లభించిందని, భవిష్యత్తులోకూడా కొనసాగుతుందని ఆకాక్షించారు. అలాగే పవార్ జాతీయ అధ్యక్షుడిగా చేసిన రాజీనామాను వెనక్కితీసుకున్నారు. ఆయన నిర్ణయంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో నిరసనలు ఆందోలనలు వ్యక్తంచేసారు. పవార్ ఆఫర్‌ను తిరస్కరించిన పార్టీ కమిటీ ఆయనే అధ్యక్షుడుగా కొనసాగాలని తీర్మానించింది. మీరు చూపించిన ఆదరాభిమానాలను కాదనలేనని, మీపై ఉన్న గౌరవంతోనే రాజీనామా నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు పవార్ తెలిపారు. శరద్‌పవార్ మేనల్లుడు అజిత్‌పవార్‌కు ఈ కార్యవర్గంలో ఎలాంటి బాధ్యతలను అప్పగించలేదు. అయితే అజిత్ ఎంతమాత్రం నిరాశపడలేదని, మహారాష్ట్రకోసం పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన మద్దతుదారులు చెపుతున్నారు. అంతేకాకుండా పటేల్, సుప్రియాసూలేలకు అభినందనలు తెలిపారు. అంతకుముందు అజిత్‌పవార్ ఎన్‌సిపినుంచి బయటకు వచ్చి బిజెపితో చేతులు కలుపుతారన్న వార్తలు గుప్పుమన్నాయి. అయితే ఆ తర్వాత అజిత్ స్వయంగా తాను కాషాయదళంలో చేరడంలేదని స్పష్టతనివ్వడంతో ఆ పుకార్లకు తెరపడింది.

## బిజెపి అసహనానికి ఇదే నిదర్శనం: చిదంబరం



న్యూఢిల్లీ, జూన్ 10: ఒడిశా రైలు ప్రమాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్రమోడీకి ఇటీవల లేఖ రాశారు. దీన్ని కర్ణాటకకు చెందిన నలుగురు బిజెపి ఎంపీలు తీవ్రంగా విమర్శించారు. బిజెపి ఎంపిల విమర్శలపై తాజాగా కాంగ్రెస్ సీనియన్ నేత చిదంబరం తీవ్రంగా స్పందించారు. బిజెపి ఎలాంటి విమర్శలను సహించలేదని చెప్పడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఖర్గే రాసిన లేఖకు ప్రతిస్పందనగా బిజెపి ఎంపీలు విడుదల చేసిన లేఖలో ఎలాంటి వాస్తవాలు లేవని అన్నారు. సిబిఐ ఉన్నది నేరాలపై విచారణ జరపడానికని ప్రధానికి రాసిన లేఖలో ఖర్గే అన్నారు. రైలు ప్రమాద ఘటనలపై దర్యాప్తు చేయడం సిబిఐ పని కాదన్నారు. సాంకేతిక, వ్యవస్థాగత, రాజకీయ వైఫల్యాలను సిబిఐ తేల్చలేదన్నారు. అలాగే రైల్వే భద్రతకు అనేక చర్యలు తీసుకుంటున్నామంటూ ఇప్పటి వరకు చెబుతూ వచ్చిన ప్రభుత్వ డొల్లతనం తేటతెల్లమైందని విమర్శించారు. దీనిపై బిజెపి ఎంపీలు తేజస్వీ సూర్య, పిసి మోహన్, మునిస్వామి, సదానంద గౌడ ఘాటుగా స్పందించారు. వాట్సప్ యూనివర్సిటీ నుంచి వచ్చిన సమాచారంతో ప్రధానికి లేఖ రాయడం ఖర్గే స్థాయి నేతకు తగదని విమర్శించారు. బిజెపి ఎంపీల విమర్శలపై చిదంబరం స్పందిస్తూ, ఇది బిజెపి అసహనానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాజ్య సభలో ప్రతిపక్ష నేతగా ప్రధానికి లేఖ రాసే హక్కు ఖర్గేకు ఉందన్నారు. ప్రజా స్వామ్యంలో అలాంటి లేఖలకు ప్రధాని స్వయంగా స్పందిస్తారని ప్రజలు ఆశిస్తారని అన్నారు. కానీ మన ప్రజాస్వామ్యంలో మాత్రం ఇలాంటి లేఖలకు బదులివ్వడం తగదని ప్రధాని భావిస్తారని విమర్శించారు. పైగా దీన్ని బిజెపి ఎంపీలు తమ భుజాలపై వేసుకొని స్పందించడం ఏ మాత్రం సరికాదని అన్నారు.

# డికె శివకుమార్ పాదయాత్ర కేసు రద్దు



బెంగళూరు, జూన్ 10: కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మీద నమోదైన కేసుల నుంచి ఆయన ఒక్కొక్క కేసు నుంచి విముక్తి పొందుతున్నారు. కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉప ముఖ్య మంత్రి డికె శివకుమార్‌పై నమోదు అయిన ఒక కేసును కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. అయితే మరో రెండు కేసుల్లో స్టే విధించింది. ప్రస్తుతానికి డికె శివకుమార్ హైకోర్టు ఆదేశాలతో ఊపిరిపీల్చుకున్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే డికె కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుంది. తమిళనాడు సరిహద్దులో మేకే దాటు డ్యామ్ నిర్మాణ ప్రాజెక్టును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో డికె శివకుమార్‌చేపట్టిన పాదయాత్రలో కరోనా నిబంధనలను ఉల్లంఘించి అంటువ్యాధులు వ్యాపింప చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మీద బెంగళూరులోని ఉప్పరపేట పోలీస్ స్టేషన్‌లో గతంలో కేసు నమోదైంది. ఆ కేసును కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు జస్టిస్ ఎం.నాగప్రసన్న ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి తనపై దాఖలైన ఫిర్యాదును రద్దుచేయాలని డికె శివకుమార్ హైకోర్టును అభ్యర్థించారు. ఈ క్రమంలో డికె శివకుమార్ మీద దాఖలు చేసిన పిటిషన్‌ను ఆమోదించింది. అదే సమయంలో కొవిడ్ నిబంధ నలను ఉల్లంఘించారనే ఆరోపణలపై ప్రకృతి విపత్తు నిర్వహణ చట్టం కింద కనకపుర టౌన్ పోలీస్ స్టేషన్‌లో, బెంగళూరు లోని హలాసురు పోలీస్ స్టేషన్ నమోదు చేసిన రెండు వేర్వురు కేసుల విచారణ వాయిదా వేసిన కోర్టు ఆ రెండు కేసుల్లో స్టే విధించింది. తదుపరి చట్టపరమైన చర్యలను కోర్టు వాయిదా వేసింది. మరోవైపు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు మండ్యలో ప్రజాధ్వని యాత్ర సందర్భంగా కార్యకర్తలపై రూ.500 నోట్లు విసిరిన కేసుకు సంబంధించి మండ్య రూరల్ పోలీస్ స్టేషన్‌లో దాఖలు చేసిన పిటిషనర్ కేసును ఉపసంహరించు కున్నారు. కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టుకు పోలీసులు బి రిపోర్టు సమర్పిం చడంతో డికె శివకుమార్ మీద నమోదు చేసిన కేసు ఉపసంహరించుకున్నారు.

మేకేదాటు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2022 జనవరి 9 నుంచి 10 రోజుల పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. నడక సమయంలో కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా, అంటువ్యాధి వ్యాప్తికి కారణమయ్యారనే ఆరోపణలపై కర్ణాటక అంటు వ్యాధుల నివారణ చట్టంకింద డికె శివకుమార్ మీద కేసు నమోదుచేయబడింది.



## ఒకే రన్‌వేపైకి రెండు విమానాలు..

టోక్యో, జూన్ 10: జపాన్ రాజధాని టోక్యోలోని ఓ ప్రధాన విమానాశ్రయంలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. రన్‌వేపై రెండు కమర్షియల్ విమానాలు ప్రమాదవశాత్తూ ఒకదాన్నొకటి తాకాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని అధికారులు వెల్లడించారు. టోక్యోలోని హనేడా ఎయిర్‌పోర్టులో స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బ్యాంకాక్ బయల్దేరిన థాయ్ ఎయిర్‌వేస్ ఇంటర్నేషనల్ విమానం, తైపీకి బయల్దేరిన ఇవా ఎయిర్‌వేస్ విమానం రన్‌వేపై ఒకేసారి వచ్చి ఒకదాన్నొకటి తాకాయి. దీంతో పైలట్లు వెంటనే అప్రమత్తమై విమానాలను నిలిపి వేశారు. ఒకే రన్‌వేపై రెండు విమానాలు నిలిపిన దృశ్యాలు సామాజిక మాధ్యమా ల్లో వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలుకాలేదు. అయితే ఈ విమానం వింగ్‌లెట్ స్వల్పంగా దెబ్బతింది. ఆ వింగ్ బాగాలు రన్‌వైపై పడ్డాయి. కాగా ఈ ప్రమాదానికి గలకారణాలు తెలియరాలేదు. రెండు విమానాలను ఒకేసారి రన్‌వైపైకిఎలా అనుమతించాలన్న దానిపై స్పష్టతలేదు. దీనిపై ఎయిర్‌లైన్ సంస్థలు గానీ,ఎయిర్‌పోర్టు అధికారులు గానీ స్పందించలేదు. ఈ విమానాశ్రయంలో నాలుగురన్‌వేలు ఉన్నాయి. ప్రస్తుతానికి ఘటనజరిగిన రన్‌వేను తాత్కాలి కంగామూసి వేశారు. దీంతో కొన్ని విమానాల రాకపోకలు ఆలస్యమైనట్లు అధికారులు తెలిపారు.



## సెలవులో ఉన్న టీచర్లకు రిటైర్మెంట్!

### ఉత్తరాఖండ్ కీలక నిర్ణయం

డెహ్రాడూన్, జూన్ 10: ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించి ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విధులకు హాజరుకాకుండా సుదీర్ఘకాలం సెలవులో ఉన్న టీచర్లతో పదవీ విరమణ చేయించనుంది. వారి స్థానంలో కొత్త నియామకాలు చేపట్టనుంది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ధన్ సింగ్ రావత్ ఇటీవల ప్రకటించారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఆరు నెలలు అంతకంటే ఎక్కువ కాలం నుంచి స్కూళ్లకు రాకుండా విధుల నుంచి తప్పించుకుంటున్న ఉపాధ్యాయుల జాబితాను తయారుచేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి ఆదేశించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఇలాంటి వారు దాదాపు150 మంది ఉన్నారని, వారందరితో పదవీ విరమణ చేయించాలని సర్కారు నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. జాబితా పూర్తయిన తర్వాత వారికి రిటైర్మెంట్ ఇచ్చి కొత్త నియామకాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. కొండల ప్రాంతంలో ఉన్న జిల్లాల్లో నియామకాలు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో చాలా మంది విధులకు రావట్లేదు. రాకపోకలు ఇబ్బందిగా ఉన్నాయని చెబుతూ చాలా మంది దీర్ఘకాల సెలవులను తీసుకుంటున్నట్లు విద్యాశాఖ అధికారిక వర్గాలు తెలిపాయి. కొందరైతే జీతం లేని సెలవుల ఆప్షన్ కింద సంవత్సరాల తరబడి విధులకు గైర్హాజరవుతున్నట్లు తేలింది. అయితే ఇలా సుదీర్ఘకాలం సెలవుల్ల ఉన్న వారికి స్వచ్ఛంద పదవీ విరమణ సదుపాయం ఉన్నప్పటికీ, చాలా మంది రిటైర్మెంట్ తీసుకోకుండానే సెలవులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో ఈ తప్పనిసరి రిటైర్మెంట్ నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

# జులై 1 నుంచి అంత్యోదయ కార్డుదారులకు ఉచితంగా పది కిలోల బియ్యం

**కర్ణాటక ముఖ్యమంత్రి**

మైసూరు, జూన్ 10: అన్న భాగ్య పథకం కింద అంత్యోదయ కార్డుదారులకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఉచితంగా 10 కిలో బియ్యం సరఫరా చేయనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శనివారం తెలిపారు. ఈ పథకాన్ని మైసూరు జిల్లాలో వచ్చే నెల 1 నుంచి ప్రారంభించనున్నట్లు ఆయన అన్నారు. అదేరోజు.. 'గృహజ్యోతి' పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంటును కలబురగిలో ప్రారంభిస్తామన్నారు. ఇక్కడికి సమీపంలోని సుత్తూరు హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక సిద్ధరామయ్య ఈ జిల్లాలో తొలిసారిగా పర్యటిస్తున్నారు. కాగా, గృహలక్ష్మి పథకం కింద ఈ నెల 15 నుంచి మహిళలకు నెలవారి ప్రోత్సాహం కింద రూ. 2000 ఇవ్వనున్నట్లు ఇందుకోసం నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ పథకం ఈ యేడాది ఆగస్టు 15 నుంచి బెలగావిలో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివరించారు. ఎన్నికల్లో తాము ఏమైతే వాగ్దానాలు చేసామో వాటికికార్యరూపం ఇవ్వడం మొదలు పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన అయిదు హామీల్లో మొదటిది. శక్తి పథకం కింద రాష్ట్ర రవాణా బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నుంచి అందుబాటులోకి రానున్నదని అన్నారు. ఆదివారం ఉదయం 11-00 గంటలకు విధానసౌధ వద్ద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో డిప్యూటీసిఎం డి.కె.శివకుమార్, రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి పాల్గొంటారు. అలాగే మధ్యాహ్నం ఒంటిగంటకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు.

మరో హామీ యువ నిధికి సంబంధించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ.. 2022-23 విద్యా సంవత్సరంలో పట్టభద్రులై ఉండి గత ఆరు నెలలుగా నిరుద్యోగులుగా ఉన్న వారు ఈ నిరుద్యోగ భృతి ప్రయోజనానికి అర్హులు అని అన్నారు. అయితే నిరుద్యోగులు తమకు ప్రభుత్వ లేదా ప్రయివేటు రంగాల్లో ఉద్యోగం లభించిన తర్వాత వారికి లభిస్తున్న నిరుద్యోగ భృతిని నిలిపివేస్తారు. ఆ మేరకు నిరుద్యోగ యువకుల నుంచి నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ముందే డిక్లరేషన్లు తీసుకుంటామని, తద్వారా ఈ పథకం దుర్వినియోగం కాకుండా అరికట్టవచ్చని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. రుతుపవనాలు ఆలస్యం కావడం, వర్షాకాలానికి ముందుగా కురిసే వానలు పడకపోవడంతో రాష్ట్రంలో తాగునీటి తాజా పరిస్థితిని సమీక్షించేందుకు సోమవారం బెంగళూరులో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. జిల్లాల్లో నీటి సమస్యపై జిల్లాల డిప్యూటీ కమిషనర్లతో విడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తానని అన్నారు.

ప్రభుత్వ స్థలాల మంజూరు అంశాన్ని రెవెన్యూ మంత్రి కృష్ణబైరెగౌడ చేపడతారని సిఎం ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో మైసూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి హెచ్‌సి మహదేవప్ప, చామరాజనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి కె.వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే యతీంద్ర, పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## ప్రపంచదేశాల్లో 69.01 కోట్లకు పెరిగిన కేసులు

### 68.90 లక్షలకు చేరుకున్న మరణాలు

జెనీవా, జూన్ 10: ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు పెరుగుతున్నారు. మరోపక్క రికవరీలు కూడా ఆశాజనకంగా ఉంటున్నాయి. కొత్తకేసులతోపోలిస్తే రికవరీలు శరవేగంగాపెరుగుతుండటం కొంత ఉపశమనం కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 69.01 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.90 లక్షలమంది చనిపోయారు. మరో 37,637 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతంఅవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.95 కోట్లమందికి వైరస్‌సోకి 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5638 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.35 లక్షలమందిచనిపోయారు. మరో 6014 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.16 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా కేసులురాగా 15.47 లక్షలమందిచనిపోయారు. మరో 15,234 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.87కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56లక్షలమందిచనిపోయారు. మరో 10,104 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,30,802 మందిపరిస్థితి ఆందోళనకరంగామారింది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,782మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,80,562మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.44కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 28,511 మందిచనిపోయారు. రికవరీలు 1.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,38,314 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# ఆసియా క్రీడలు

## కేంద్ర మంత్రికి రెజ్లర్ల అల్టిమేటమ్

### బ్రిజ్‌భూషణ్‌ను తొలగించాలని డిమాండ్

### లైంగిక వేధింపులు నిజమే..రిఫరీ జగ్‌బీర్



న్యూఢిల్లీ, జూన్ 10: రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోకపోతే తాము ఈ ఏడాదిజరిగే ఆసియా క్రీడలను బాయ్‌కాట్ చేస్తామని నిరసన చేస్తున్న రెజ్లర్లు కేంద్రానికి అల్టిమేటమ్ ఇచ్చారు. రెండునెలలుగా తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నామని, అన్నివర్గాల మద్దతు ఉన్నప్పటికీ కేంద్రం మాత్రం మద్దతు ఇవ్వడంలేదని వారు నిరసన తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 15వరకూ కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్ సమయం ఇచ్చారని, తర్వాత భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. రోజు రోజుకూ మానసికంగా ఎంత బాధపడుతున్నామో ప్రభుత్వానికి అర్థం కావడంలేదన్నారు. హర్యానాలోని సోనిపట్‌లో రైతులు నిర్వహించిన ఖాప్ పంచాయత్‌లో రెజ్లర్లు పాల్గొన్నారు. స్టార్ రెజ్లర్లు భజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్ వినేశ్ పొగాట్‌లు ఈ పంచాయత్‌కు హాజరయ్యారు. ప్రభుత్వంతో జరిగిన చర్చలకు సంబంధించిన విషయాలను ఖాప్‌పంచాయత్‌లో రైతులతో పంచుకున్నారు. తాను భజరంగ్, వినేశ్ ముగ్గురం ఒక్కటిగానే ఉన్నట్లు సాక్షిమాలిక్‌చెప్పారు. ఎప్పటికీ ఇలాగే ఉంటామని ఆమె తెలిపారు. క్రీడలమంత్రితో ఐదు గంటలపాటు సమావేశం అయిన రెజ్లర్లు తమ డిమాండ్లను చెప్పారు. రెజ్లర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన కేంద్ర మంత్రి 15లోగా బ్రిజ్‌భూషణ్‌పై విచారణపూర్తిచేస్తామని చెప్పారు. అయితే లిఃతపూర్వక హామీలో ఆయన అరెస్టును మాత్రం స్పష్టంచేయలేదు. ఈ ఆరోపణలపై ఏర్పాటయిన ప్రత్యేక కమిటీ 180మందికిపైగా విచారణజరిపింది. మహిళా రెజ్లర్ సంగీతాఫొగాట్‌ను తీసుకెళ్లి బ్రిజ్‌భూషణ్ ఇంటివద్ద ఏవిధంగా వేధించాడన్న అంశంపై విచారించారు. పోలీసులు సీన్ రిక్రియేషన్‌కోసం వెళితే రెజ్లర్లు రాజీకోసం వెళ్లారన్న వార్తలపై వీరంతా అసహనం వ్యక్తంచేసారు. బ్రిజ్‌భూషణ్ అధికార బలానికి నిదర్శనమని సాక్షిమాలిక్ అన్నారు. పోలీసులు తమపై విరుచుకుపడే బదులు బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టుచేస్తే న్యాయం జరుగుతుందన్న ఆశ ఉంటుందని వినేశ్‌ఫొగట్ పేర్కొన్నది.

**నేడు బ్రిజ్‌భూషణ్ భారీ ర్యాలీ:** ఇదిలా ఉంటే రెజ్లింగ్‌సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్ ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో భారీ ర్యాలీని నిర్వహించనున్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం విజయవంతమైన తొమ్మిదేళ్లపాలన సందర్భంగా ఆయన ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తన మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలు, బిజెపి కార్యవర్గ నాయకులు, బ్లాక్‌చీఫ్‌లు, మున్సిపాలిటీలు,కౌన్సిలర్లు, జిల్లాపంచాయత్ సభ్యులు జిల్లా పంచాయత్ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు ఈర్యాలీలో పాల్గొని విజయవంతంచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు అయోధ్యలో జనచేతనా మహార్యాలీ నిర్వహించ తలపెట్టినా పోలీసులు అనుమతించలేదు. 11వ తేదీ ర్యాలీకి మధ్యప్రదేశ్ ఉన్నత విద్యాశాఖమంత్రి మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా వస్తారని బ్రిజ్‌భూషణ్‌ప్రకటించారు.

**బ్రిజ్‌భూషణ్ అసభ్యప్రవర్తన నిజమే:** రెజ్లర్లపట్ల అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణల్లో వాస్తవం ఉందని అంతర్జాతీయ రిఫరీ జగ్‌బీర్ స్పష్టంచేసాడు. రెజ్లర్లపట్ల బ్రిజ్‌భూషన్ ఎలా వ్యవహరించేవాడో తాను స్వయంగా చూసానని చెప్పాడు. అయితే మైనర్ రెజ్లర్ తండ్రి యూటర్న్‌పై తానేమీ స్పందించనని చెపుతూ మహిళా రెజ్లర్లపట్ల అనుచితంగాను, అసభ్యంగాను ప్రవర్తించేవారని జగ్‌బీర్ వెల్లడించారు. ఈనేపథ్యంలో పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై లోతుగా దర్యాప్తును చేపట్టారు.

## ఎంపి పదవికి బోరిస్‌జాన్సన్ రాజీనామా



లండన్, జూన్ 10: బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ ఎంపిగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రధానిగా ఉన్న కాలంలో పార్టీగేట్ కుంభకోణాలతోపాటు కేబినెట్ మంత్రులతో ఏర్పడిన అభిప్రాయబేధాలతో ప్రధాని పదవికి రాజీనామాచేసి ఎన్నికలకు వెళ్లిన తర్వాత ఎంపిగా వచ్చిన బోరిస్ తనపై వచ్చిన ఆరోపణలకు గాను బ్రిటన్‌పార్లమెంటును తప్పుదారిపట్టించారన్న విమర్శలతో యుకె పార్లమెంట్ హక్కుల కమిటీ ఆయనకు నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులను ప్రస్తావిస్తూ బోరిస్ తనపై కొద్దిమందిచేసిన కుట్రలవల్లనే హక్కుల కమిటీ పక్షపాతంతో కూడిన నిర్ణయానికి వచ్చిందని, సాక్ష్యాధారాలను పరిశీలించకుండానే ఏకపక్షంగా నిర్ణయాన్ని ప్రకటించడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తంచేస్తూ ఎంపి పదవికి రాజీనామాచేసారు. విచారణకమిటీ బోరిస్‌పై అభియోగాలను విచారించి ధృవీకరిస్తే పదిరోజులపాటు ఆయన్ను సస్పెండ్‌చేసే అవకాశం ఉంది. తనపై వచ్చిన విమర్శలన్నింటినీ కొట్టి పారేసిన బోరిస్ నైతికంగా తన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకుంటూ ఎంపి పదవికి రాజీనామాచేసారు. కాగా గ్రేటర్ లండన్‌లోని ఉక్స్‌బ్రిడ్స్ అండ్ సౌత్ రూయిస్లిప్ నుంచి 2015నుంచి ఎన్నికవుతూ వచ్చారు. 2019లో జరిగిన ఎన్నికల్లోకూడా ఏడువేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో గెలిచిన బోరిస్ అనతికాలంలోనే పార్టీనుంచి, కేబినెట్‌నుంచి ఇతర విపక్షం అయిన లేబర్‌పార్టీనుంచి విమర్శలు ఎదుర్కొంటూ వచ్చారు. వీటన్నింటినీ అధిగమించడంతోపాటుబ్రెగ్జిట్ సాధనకు కీలకంగాచేసిన కృషి ఆయనకు ప్రధానిగా మంచి పేరుతెచ్చింది. ఏడాదికంటే తక్కువ కాలంలోనే ప్రధాని గా పనిచేసిన బోరిస్ జాన్సన్ ఇపుడు ఎంపి పదవికికూడా రాజీనామాచేసి తన గౌరవాన్ని నిలబెట్టుకున్నారు. కొవిడ్‌నిబంధనలను ఉల్లంఘించి లాక్‌డౌన్ కాలంలో డౌనింగ్‌స్ట్రీట్ నివాసంలో భారీ ఎత్తున విందులు వినోదాలు ఏర్పాటు చేసారన్న విమర్శలు ఆయనకు ప్రతికూలంగా మారాయి.

## 35కుపైగా యుద్ధ విమానాలతో విన్యాసాలు.. సత్తాచాటిన నౌకాదళం!

న్యూఢిల్లీ, జూన్ 10: భారత నౌక దళం తన సత్తాను మరోసారి చాటుకుంది. రెండు యుద్ధవిమాన వాహక నౌకలతోపాటు జలంతర్గాములు, ఇతర యుద్ధనౌకల కార్యకలాపాలను ఏకకాలంలో సమన్వయం చేస్తూ ట్విన్ క్యారియర్ సిబిజి ఆపరేషన్స్'ను విజయవంతంగా నిర్వహించింది. అంటే రెండు వాహక నౌకలతో కూడిన యుద్ధ బృందంతో ఏకీకృత కార్యకలాపాలు నిర్వహించడం. అరేబియా సముద్రంలో ఈ మేరకు విన్యాసాలు చేపట్టింది. దీనికి సంబంధించిన ఫొటోలను భారత నౌకాదళం ట్విట్టర్ వేదికగా పంచుకుంది.' భారత నౌకాదళం అరేబియా సముద్రంలో 35కుపైగా యుద్ధ విమానాలతో ట్విన్ క్యారియర్ సిబిజి ఆపరేషన్'లు చేపట్టింది. ఈ కార్యకలాపాలు దేశ ప్రయోజనాలను పరిరక్షించడంలో నౌకాదళ నిబద్ధతను చాటి చెబుతూనే, సముద్ర జలాల్లో వైమానిక సేవల దీటైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయి. రెండు వాహక నౌకలు ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌లతోపాటు ఇతర యుద్ధనౌకలు, జలాంతర్గాములు ఇందులో భాగమయ్యాయి. వీటి కార్యకలపాల మధ్య ఏకీకరణ, సముద్ర ఆధారిత వైమానిక శక్తికి, సముద్ర జలాల్లో భారత్ సామర్థ్యానికి బలమైన నిదర్శనం' అని నౌకాదళం పేర్కొంది.

## గంజాయితో వస్తున్న డ్రోన్‌ను పంజాబ్ సరిహద్దుల్లో కూల్చివేత



అమృత్‌సర్, జూన్ 10: పాకిస్థాన్‌వైపునుంచి డ్రగ్స్‌తో వస్తున్న డ్రోన్‌ను పంజాబ్ సరిహద్దుల్లో భద్రతాదళాలు కూల్చివేసాయి. సరిహద్దుల్లో పహారాకాస్తున్న బిఎస్ఎఫ్ బృందాలు డ్రోన్ రాకను గుర్తించారు. అమృత్‌సర్ గ్రామంలోని రాయ్ గ్రామంవద్ద ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల్లో డ్రోన్ వస్తున్నట్లు సంకేతాలు రావడంతో బిఎస్ఎఫ్ దళాలు వెంటనే అప్రమత్తం అయ్యాయి. అంతకుముందే రాయ్‌గ్రామంలో ముందురోజు తెల్లవారుఝామున మరొక డ్రోన్ డ్రగ్స్‌తో రావడాన్ని గుర్తించిన సిబ్బంది కూల్చివేసి మొత్తం మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పంజాబ్‌ఫ్రాంటియర్ పిఆర్‌ఒ ఈ ఘటనపై ఒక ప్రకటన విడుదలచేసారు. మొత్తం ఈప్యాకెట్ బరువు 5.5 కిలోలుగా ఉందని, పాకిస్తాన్ వైపునుంచి ఒక డ్రోన్ వస్తు న్నట్లు గుర్తించి దళాలు ముందుగానే అప్రమత్తం అయ్యాయన్నారు. డ్రోన్‌శబ్దాన్ని పసిగట్టి కూల్చివేసినట్లు తెలిపారు. పసుపురంగు టేప్‌ను చుట్టిన ఒక ప్యాకెట్‌ను దళాలు స్వాధీనం చేసుకున్నాయి. రాయ్‌గ్రామం సరిహద్దుల్లో వ్యవసాయ పొలాల్లో డ్రోన్ పడినట్లు గుర్తించారు. ఒక పెద్ద ప్యాకెట్‌ను విప్పితే 5.5కిలోల గంజాయిని గుర్తించామన్నారు.గడచిన రెండురోజుల్లోను పాకిస్థాన్‌నుంచి నిరంతరం డ్రోన్లసాయంతో మత్తు పదార్థాలను పంపిస్తున్నట్లు గుర్తించినట్లు బిఎస్ఎఫ్ ఫ్రాంటియర్ విభాగం పిఆర్‌ఒ తెలిపారు. స్థానిక పోలీసులతో కలిసి బిఎస్ఎఫ్ గాలింపుజరిపింది. ముందు రోజుజరిపిన ఈ గాలింపుచర్యల్లో అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలోనే రీర్ కక్కర్‌గ్రామం వద్ద 5.26కెజిల గంజాయిని స్వాధీనంచేసుకున్నట్లు బిఎస్ఎఫ్ అధికారులు తెలిపారు.

## మీడియా ప్రతినిధికి కేంద్రమంత్రి స్మృతి ఇరాని బెదరింపులు



న్యూఢిల్లీ, జూన్ 10: కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఒక విలేఖరిపై మండిపడుతున్న విడియో ఇపుడు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్‌చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్‌లో ఈ విడియోన ్షేర్‌చేసి స్మృతి ఇరానిపై విమర్శలు గుప్పించింది. మీడియాపై స్మృతి ఇరానీ బెదిరింపులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టింది. స్మృతి ఇరానీ ఉత్తరప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గమైన అమేథిలో పర్యటిస్తోంది. ఆమెను మీడియా చుట్టుముట్టిప్రశ్నలు అడిగారు. అదే సమయంలో ఓ విలేకరిపై ఆమె మండిపడ్డారు. తన నియోజకవర్గ ప్రజలను అవమానిస్తున్నావంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు నెట్‌లో చక్కర్లు కొడుతోంది. తన నియోజకవర్గప్రజలను అవమానిస్తే తాను ఊరుకోని ఆమె అన్నారు. దీనికి విలేకరి బదులిస్తూ నేను ఎవరినీ కించపరచట్లేదు. మీచర్యల గురించి ప్రశ్నిస్తున్నాను అంతే. మీరు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా లేరని అన్నాడు. దీనికి ఆగ్రహించిన స్మృతి మరోసారి నా నియోజకవర్గ ప్రజలను అవమానిస్తే చూస్తూ ఉండనని, మీకు ప్రజలను కించపరిచే హక్కులేదని, మీరు పెద్ద రిపోర్టర్ కావొచ్చు. కానీ ఇంకోసారి ఇలాచేస్తే మీపై అధికారికి కాల్‌చేయాల్సి ఉంటుంది. వాళ్లే అన్నీచూసుకుంటారు జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ విడియోను షేర్‌చేసిన కాంగ్రెస్ సమాధానం చెప్పలేకి విలేకరులను బెదిరిస్తున్నారని విమర్శించింది. వారి ఉద్యోగాలను ఊడగొట్టాలని చూస్తున్నారని ఎద్దేవా చేసింది.

# అవినీతి నిర్మూలనలో యువత అత్యంత బాధ్యతగా వ్యవహరించాలి

## మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ వెంకయ్యనాయుడు



**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** అవినీతి నిర్మూలనలో యువత అత్యంత బాధ్యతను నిర్వహించాలని భారత దేశ పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఉద్భోదించారు. శనివారం ఆంధ్ర లయోలా కళాశాల ఆడిటోరియంలో శ్రీధర్స్ సీసీ విజయోత్సవ సభలో ఆయన కీలక ప్రసంగం చేసారు. సామాజికంగా నీతివంతమైన వ్యవస్ధ ఏర్పాడాలంటే అందుకు క్రీయాశీలకంగా వ్యవహరించాలన్నారు. స్వచ్ఛమైన, నీతివంతమైన, పారదర్శక సమాజ నిర్మాణ బాధ్యతను యువత చేపట్టాలన్నారు. దేశంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. ఇటువంటి పరిస్ధితులు మారాలంటే అందరు నీతిమంతులుగా మారాలన్నారు. స్వార్ధం లేకుండా ప్రతి ఒక్కరు పౌర బాధ్యతను నిర్వహించారు. దేశీయ ఆహారపు అలవాట్లును నేటి యువత ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ఈ పరిస్ధితి మారాలన్నారు పాశ్చాత్య దేశాల ఆహారానికి అలవాటు పడటం మంచిది కాదన్నారు. బారతదేశపు ఆహారపు అలవాట్లుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సెల్‌ఫోన్ యువత బానిస కాకూడదన్నారు. వ్యాయమం, శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. రాజకీయాల నుంచి తప్పుకున్న తరువాత ఆరోగ్యంపైన శ్రద్ధ పెట్టానన్నారు. చదువు, వ్యాయమానికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నట్లు చెప్పారు. అత్యవసర పరిస్థితి ‘(ఎమర్జెన్సీ) సమయంలో జైలుకు వెళ్ళానన్నారు. అది తన జీవితాన్ని మార్చివేసిందన్నారు. లాయర్ అవ్వాలనుకున్నా తాను రాజకీయ నాయకుడిని అయ్యానన్నారు. ప్రతి ఒక్కరూ పనిచేసే ప్రాంతంలో, విద్యాలయాల్లో ఎక్కువ మంది స్నేహితులను సంపాదించుకోవాలన్నారు. మాతృభూమిని, మాతృ భాషని మరిచిపోయేవాడు మానవుడే కాదన్నారు. ప్రతి ఒక్కరు మాతృభాష పట్ల శ్రద్ధ పెట్టాలన్నారు. తెలుగులో పటుత్వం సాధిస్తే ఇతర భాషలపైన అవగాహన పెరుగుతుందన్నారు. తెలుగుభాష కళ్ళు అయితే ఇంగ్లీషు భాష కళ్ళద్దాలు వంటివన్నారు. ప్రతి ఒక్కరు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.



శనివారం గుంటూరు చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

# ఐఎఫ్‌పి విద్యాబోధనలో ప్రపంచంలోనే ఎపి ఫస్ట్

## పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

**గుంటూరు, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం గుంటూరులో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన స్థానిక చౌత్రాసెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను పరిశీలించారు.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యలో అత్యున్నత సాంకేతికతో కూడిన మెరుగైన విద్యను ప్రభుత్వ పాఠశాలల నవీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన ఐఎఫ్‌పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్)లో పనితీరును పరిశీలించారు. ఈ తరహా బోధనా విధానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న ప్రపంచంలోని 3,800 రాష్ట్రాల్లో మొట్టమొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు.. గుంటూరు జిల్లాలోని 175 నాడు-నేడు’ ఫేజ్-1 పాఠశాలలకు 621 ఐఎఫ్‌పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్)లను 130 పాఠశాలలకు డిజిటల్ టివిలను ప్రభుత్వం అందించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, పాఠశాల విద్య ఆర్జేడీ విఎస్ సుబ్బారావు, డిఇఒ పి.శైలజ, సమగ్ర శిక్షా గుటూరు అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్‌ను కలిసిన ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి



నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి

**బద్వేలు, జూన్ 10 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్ర బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు క్రాస్ రోడ్‌కు చేరుకోవడంతో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మంత్రి నారా లోకేష్ కు సాదర స్వాగతం పలుకుతూ ప్రత్యేకంగా సన్మానించారు. బద్వేలు నియోజకవర్గంలో పాద యాత్ర ముగింపు అయిన వెంటనే నెల్లూరు జిల్లాలోకి అడుగుపెట్టగానే మొదటగా వచ్చేది ఉదయగిరి నియోజకవర్గం అయినందున ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నారా లోకేష్‌తో కలిసి సంభాషణ కలిపారు. ఇక రెండు, మూడు రోజులలోనే ఉదయగిరి నియోజకవర్గంలో అడుగు పెడుతున్న సందర్భంగా నారా లోకేష్ పర్యటనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ముందుగా లోకేష్‌తో కలిసి మాట్లాడి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి రావడంతో నెల్లూరు జిల్లా రాజకీయాలలో ప్రకంపనలు మొదలయ్యాయి. బద్వేలు నియోజకవర్గంలో కూడా భారీగా బంధు వర్గం ఉండడమే కాకుండా ఇక్కడ నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండడం వలన నారా లోకేష్‌తో కలిసి పాద యాత్ర చేయడమే కాకుండా నెల్లూరు జిల్లాలోకి స్వాగతం పలికేందుకు వచ్చినట్లు తెలిసింది. దీంతో బద్వేలు టీడీపీ నాయకులు, కార్యకర్తలలో కూడా ఉత్సాహం రెట్టింపు అయింది. ఇప్పటికే నియోజకవర్గంలో అడుగు పెట్టిన నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ స్వాగతం ఏర్పాట్లు చేస్తుంటు ఇటువంటి సందర్భంలో బద్వేలుకు ఆనుకొని ఉన్న నియోజకవర్గం ఉదయగిరి కావడంతో భారీ స్వాగత ఏర్పాట్లపై మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నిమగ్నమైనట్లు తెలిసింది.



# జనసేన వారాహి యాత్ర పోస్టర్ విడుదల

**అమలాపురం,జూన్ 10, ప్రభాతవార్త:** జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లో ఆయన చేపట్టనున్న వారాహి యాత్ర పోస్టర్‌ను డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం కూనవరంలో శనివారం విడుదల చేశారు. ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ నాయకులు, జనసైనికులు నినాదాలిచ్చారు. ఈనెల 14వ తేదీ అన్నవరం నుంచి ప్రారంభం అయ్యే ఈ వారాహి యాత్ర అమలాపురంలో 21వ తేదీన భారీ బహిరంగ సభ జరుగుతుందని అమలాపురం నియోజవర్గ పార్టీ ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు పేర్కొన్నారు. నియోజకవర్గంలో యాత్ర 21, 22 తేదీల్లో జరుగుతుందని, ఈ యాత్రతో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పర్యటనను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. 21వ తేదీ మధ్యాహ్నం అమలాపురంలో రోడ్‌షో, సాయంత్రం 4గంటలకు గడియార స్తంభం సెంటర్లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ నాయకులు, జనసైనికులతో కలిసి జరిగిన ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కత్తిపూడిలో వారాహి యాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

# 14న కత్తిపూడిలో బహిరంగ సభ


## ప్రచార రథాలు ప్రారంభించిన మధుసూదన్‌రెడ్డి

**శంఖవరం, జూన్ 10 ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను పురస్కరించుకుని వాల్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. శంఖవరం మండలం కత్తిపూడిలో శనివారం సాయంత్రం జనసేన పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మరియు వారాహి యాత్ర బాధ్యులు చిలకం మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా వారాహి యాత్ర ప్రచార రథాలు , వాల్ పోస్టర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 13వ తేదీ ఉదయం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం వారాహి వాహనం బయలు దేరి రాత్రికి అన్నవరం చేరుకుంటుందన్నారు. 14వ తేదీ ఉదయం అన్నవరంలో వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ అధ్యక్షులు స్వామిని దర్శించుకుని ముఖ్య నేతలతో పార్టీ కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశాన్ని జనసేన పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు వారాహి యాత్ర ప్రత్తిపాడు నియోజకవర్గ బాధ్యులు అక్కల గాంధీ, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండల పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, కత్తిపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడు పోసిన శ్రీను, కత్తిపూడి జనసేన నాయకులు డాక్టర్ ఇంధన సత్తి వీరరాజు, డాక్టర్ రమేష్, చిన బాబి, బొజ్జ చిన్న, రాజు, వెంకటేష్ కుమార్, పలువురు జనసేన నాయకులు, జన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాంతీయ పార్టీలతో అధోగతి జాతీయ పార్టీతోనే అభివృద్ధి

## రాష్ట్రంలో అవినీతి అరాచకపాలన

## మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి



**తొట్టంబేడు, జూన్ 10 ప్రభాతవార్త:** ప్రాంతీయ పార్టీలతో రాష్ట్రం అధోగతి పాలవుతోందని జాతీయ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోఅవినీతి, అరాచకపాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీకాళహస్తిలో జరిగిన తిరుపతి పార్లమెంటు జిల్లా మహాజన సంపర్క్ అభియాన్ సభను నిర్వహించారు. ఈసభకు ముఖ్యఅతిధిగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా(జగత్ ప్రకాష్‌నడ్డా) హాజరయ్యారు. సభకు తిరుపతి జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారికిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తాను బిజెపిలో ఇటీవలే కొత్తగా చేరానని తన ముందు ఉండేది రెండు అంశాలని ప్రజాజీవితంలో ఉండలా లేదా అని తెలిపారు. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు రాష్ట్రాలను సర్వనాశనం చేస్తున్నాయని మండిపడ్డారు. తాను సిఎంగా ఉన్నపుడు చిత్తూరు జిల్లాలో కరువు, నీటి సమస్య ఉండేదని దీంతో తాను ఈసమస్యను తీర్చేందుకు రూ.7,400 కోట్లతో కండలేరు నుంచి శ్రీకాళహస్తి నుంచి మదనపల్లి, కుప్పం, పలమనేరుకు 6.61టిఎంసిల నీటిని తీసుకువచ్చేందుకు టెండర్లు కూడా పిలి చామని దీనిపై తనకు, హరీష్‌రావుకు వాగ్వివాదం జరిగిందని గుర్తుచేసుకున్నారు. తాను నీరు జిల్లాకు ఇస్తే అప్పటి తెలుగుదేశంపార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రద్దు చేయించారని ఆతర్వాత వైకాపా ప్రభుత్వం ఇంత వరకు పట్టించుకోలేదని ఎందుకని అడగలేదన్నారు. రాష్ట్రంలో అవినీతికి మారుపేరుగా రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని తెలిపారు. తిరుపతిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు బిసిసిఐ మరియు ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ నిధులు ఇస్తామని చెప్పినా భూసమస్య వల్ల రద్దయిందన్నారు. ఇదేకాకుండా అంతర్జాతీయ కన్వెన్షన్‌కు అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీతో శంకుస్థాపన చేశామని దీని వల్ల 30వేల ఉద్యోగావకాశాలు వస్తాయని అయితే ఇది కూడా రద్దయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాంతీయ పార్టీలతో ఒరిగేదేమీ లేదని వారి స్వార్ధం కోసం దాచుకుని దోచుకుంటా రన్నారు. భవిష్యత్తు ఉండేది బిజెపి ప్రభుత్వం నరేంద్రమోడీతోనే సాధ్యమన్నారు. అవినీతి పరులను ఏరివేస్తున్నారని తెలిపారు. బహిరంగసభ సందర్భంగా శ్రీకాళహస్తికి రావడం సంతోషంగా ఉందన్నారు. కేంద్రమాజీ మంత్రి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పురందేశ్వరి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చి 9ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రజాహితం కోరేది ఒక్క బిజెపి ప్రభుత్వమేఅన్నారు. నరేంద్ర మోడీ పధకాలు నిరుపేదలకు అందిస్తున్నామని సగర్వంగాచెప్పుకో వచ్చున్నారు. దేశంలో 78శాతం నరేంద్రమోడీ వైపే ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రపధకాలతో రాష్ట్రం సోకులు చేసుకుంటోందన్నారు. ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ మోడీ సేవలను గుర్తించుకోవాలని ప్రపంచదేశాలు సైతం ‘శభాష్ మోదీ’ అని అంటున్నారన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో 23,200మంది భారతీయులను క్షేమంగా తీకువచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వానిదే అన్నారు. రాజ్యసభ సభ్యుడు టిజి.వెంకటేష్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత డిక్లరేషన్ పది అంశాలు తమకు గుర్తు ఉన్నాయని, బిజెపి ఏపార్టీతో పొత్తుపెట్టుకోవాలో నిర్ణయించేది అధిష్టానమే అన్నారు. జగన్‌తో ప్రభుత్వాన్ని దించివేయడమే అన్నారు. బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ మాట్లాడుతూ ఎపిలో అరాచక, అవినీతి పాలన సాగుతోందన్నారు. జగన్ సొంత ఊరు పులివెందులలో 19వేలు ఇండ్లు మంజురు చేస్తే ఇప్పటి వరకు కేవలం 1982ఇండ్లు పూర్తిచేయడం సిగ్గుచేటన్నారు. బటన్ నొక్కడం ఉత్తుదే అని విమర్శించారు. అబద్దాలు చెప్పి ఓట్లు వేసుకున్న జగన్ పాలనకు చరమగీతం పాడి బిజెపికి అవకాశం కల్పించాలన్నారు. జగన్‌ను నల్లమల అడవుల్లో వదిలిపెట్టి ఆయన మాట్లాడితే ఆకులు రాలిపోతాయని ఇందుకు నిదర్శనం ఆయన చెప్పే అబద్దాలే అన్నారు. అసమర్ధ సిఎం రాష్ట్రాన్ని తిరోగమనంలో పయనించేలా చేస్తున్నారన్నారు. అనంతరం బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి.నడ్డాను భారీ తామరపూల మాలతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, ఎంపి సిఎం రమేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోలా.ఆనంద్‌కుమార్, పార్లమెంటు నాయకులు డాక్టర్‌చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలపై పెట్టిన కేసులు తక్షణమే ఉపసంహరించాలి : మంద కృష్ణమాదిగ

### కాపునాడు, తెలంగాణా ఉద్యమాల కేసులు రద్దుచేశారు, ఎంఆర్‌పిఎస్‌పై ఎందుకు వివక్ష?

### ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మంద కృష్ణమాదిగ అల్టిమేటమ్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ

**జగ్గయ్యపేట, జూన్ 10, ప్రభాతవార్త :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) ఉద్యమంలో శాంతియుతంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలపై ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహనరెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర్ వివక్షత ప్రదర్శిస్తున్నారని, తమ వినతిని పట్టించుకోకుంటే రాబోవు రోజుల్లో ఎంఆర్‌పిఎస్ రెండు రాష్ట్రాల్లో పోరాటాలకు సిద్ధమవుతుందని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి శనివారం విచ్చేసిన కృష్ణమాదిగ ఆర్ అండ్ బి అతిధిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. కాపునాడు కార్యకర్తలు విధ్వంసం సృష్టించిన హింసాత్మక కేసులు సైతం ఏపి ప్రభుత్వం ఎత్తివేసిందని, శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలపై బనాయించిన కేసులను మాత్రం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అలాగే తెలంగాణా ఉద్యమంలో కూడా అల్లర్లు, హింసాత్మక సంఘటనలు జరిగిన సందర్భాల్లో నమోదుచేసిన కేసులను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసిందని, తమ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేయకుండా వివక్షత ప్రదర్శిస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. సాధ్యమైనంత త్వరలో తమ కార్యకర్తలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని లేకుంటే రెండు ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై ఎంఆర్‌పిఎస్ పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. అలాగే ఎస్‌సి వర్గీకరణ విషయంలో కూడా ఇరురాష్ట్రాల పాలకులు నిజాయితీగా వ్యవహరించటంలేదని ఆరోపించారు. ఎస్‌సి వర్గీకరణకు సహకరించని ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పటం తథ్యమన్నారు. కాగా సమావేశంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ కన్వీనర్ మాతంగి దావీదుమాదిగ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నె పాక కాంతారావు, నియోజకవర్గ కో-కన్వీనర్ జిల్లేపల్లి రమాకాంత్ మాదిగ, ఉమ్మడి కృష్ణా జిల్లాల సమన్వయకర్త మంద వెంకటేశ్వరరావు మాది, ఎన్‌టిఆర్ జిల్లా కన్వీనర్ యండ్రాతి కోటేశ్వరరావు, మాదిగ ఎంఎల్‌సి జిల్లా కో-కన్వీనర్ పిచ్చయ్యమాదిగ, టిఎన్‌టియుసి కార్యదర్శి మాడుగుల సురేష్‌మాదిగ, అన్నెపాక దుర్గామహేశ్వరరావు, తోళ్ళ రవి, మాగి శ్రీనివాసరావు, ఆర్ధయ్య, జగ్గయ్యపేట ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

## తెలుగు రాష్ట్రాల్లోనూ ఓ మోస్తరు వానలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** దేశంలోని పలు ప్రాంతాలకు భారత వాతారణ శాఖ భారీ వర్ష సూచన చేసింది. ఈ నెల 11 నుండి 14వ తేదీ మధ్య అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అలాగే అండమాన్ నికోబార్ దీవులు, గోవా, అరుణాచల్ ప్రదేశ్, లక్షద్వీప్‌లో కూడా భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. వీటితో పాటు, మధ్య కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో కూడా వర్షాలకు అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ ప్రకటించింది. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రెండు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలోని హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రెండు రోజుల పాటు వర్షాలు పడతాయని తెలిపింది.

# బహనాగ రైల్వే స్టేషన్‌కు సిబిఐ సీల్

## రైలు దుర్ఘటనపై విచారణ ముగిసే వరకు స్టేషన్‌లో రైళ్లు ఆగవు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగా రైల్వే స్టేషన్‌కు సిబిఐ అధికారులు శనివారం నాడు సీల్ వేశారు. ఈ నెల రెండవ తేదీన కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఈ స్టేషన్‌లో లూప్‌లైన్‌లో ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొన్న దుర్ఘటనలో 288 మంది దుర్మరణం చెందగా 1200 మందికిపైగా గాయపడడం తె లిసిందే. ఈ స్టేషన్‌లో సిగ్నల్ వ్యవస్థను గుర్తు తెలియని వ్యక్తులు ట్యాంపరింగ్ చేశారని, దీనివల్లే కోరమండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్ లైన్‌కు బదులు లూప్‌లైన్‌లో వెళ్లి అ క్కడ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొన్నట్లు రైల్వే శాఖతో పాటు స్థానిక పోలీసుల ప్రాథమిక విచారణలో తేలడం విదితమే. దీంతో ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ చేసేం దుకు ఈ కేసును రైల్వే శాఖ సిబిఐకి అప్పగించింది. బహనాగా రైలు దుర్ఘటనపై రైల్వే శాఖ ఆదేశాలు అందిన వెంటనే రంగంలో దిగిన సిబిఐ అధికారులు ఇప్పటికే కీల క ఆధారాలు సేకరించారు. ఇదే ఘటనకు సంబంధించి సిబిఐ అధికారులు శనివారం నాడు బహనాగా రైల్వే స్టేషన్‌లోని లాగ్ బుక్, రిలే ఇంటర్ లాకింగ్ ప్యానెల్ సహా ఇతర పరికరాలను విచారణ నిమిత్తం జప్తు చేశారు. స్టేషన్‌లో రైలు ఆగాలంటే రిలే ఇంటర్ లాకింగ్ ప్యానెల్ తప్పనిసరి కావడం, దీనిని సిబిఐ అధికారులు జప్తు చేయ దంతో బహనాగా స్టేషన్‌లో రైళ్లను ఆపడాన్ని శనివారం నుంచి రద్దు చేశారు. సాధారణ రోజుల్లో భద్రక్..బాలేశ్వర్, హౌరా...భద్రక్, ఖరగ్‌పూర్...ఖుర్దా రోడ్ సహా ఏడు ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల సహా కొన్ని గూడ్స్ రైళ్లు ఇక్కడ ఆగేవి. ఈ స్టేషన్‌కు సిబిఐ అధికారులు సీల్ వేయడంతో ఇక్కడ ఎలాంటి రైళ్లు ఆగవని దక్షిణ, తూర్పు రైల్వే చీఫ్ ఆదిత్య కుమార్ చౌదరి తెలిపారు. సిబిఐ విచారణ పూర్తయిన తరువాత తదుపరి ఆదేశాలు వచ్చాక ఈ స్టేషన్‌లో రైళ్లు ఆగుతాయని ఆయన వెల్లడించారు. ఈ స్టేషన్ మీదుగా నిత్యం 170 రైళ్ల రాకపోకలు సాగిస్తుంటాయి.

# మణిపూర్‌లో శాంతిస్థాపనకు కమిటీ ఏర్పాటు

**ఇంఫాల్, జూన్ 10:** హింసాత్మక సంఘటనలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో కేంద్రహోంశాఖ తాజాగా కమిటీని నియమించింది. మణిపూర్ గవర్నర్ అధ్యక్షతన ఏర్పాటయిన ఈ శాంతిస్థాపక కమిటీలోముఖ్యమంత్రి బీరేన్‌సింగ్, కొందరు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజాసంఘాల నేతలు సభ్యులుగా ఉంటారని కేంద్రహోంశాఖ ప్రకటించింది. జాతులమధ్య వైరంనుంచి శాంతిస్థాపన ప్రక్రియను సులభతరంచేసేందుకు వారిమధ్య చర్చులనిర్వహణకు ఈ కమిటీ చొరవచూపుతుందని ప్రభుత్వం ప్రకటన విడుదలచేసింది.

# శాంతి కోసం శివయ్యను.. సంపద కోసం వెంకటేశ్వరుని వేడుకుంటున్న భక్తులు

## ఎటుచూసినా భక్త జన సందోహమే

**శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త:** సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న రుగ్మతలతో దేవాలయాలు కిటకిట లాడుతున్నాయి. ముఖ్యంగా తిరుపతిజిల్లాలోని కలియుగ దైవం వెలసిన తిరుమల, పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిటలాడుతున్నాయి. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కాలుమోపటానికి వీలు లేని విధంగా కదలి వచ్చారు. శాంతి కోసం భోళాశంకరుని, సంపద కోసం ఎదురుగా వెలసిన అభయ వెంకటేశ్వరుని తమ జోలికి రావద్దని శనీశ్వరుని వేడుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శివనామస్మరణతో పునీతమైన దివ్యక్షేత్రం:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విశేషాలంకారాలు

అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు. సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:** కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహాకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహు కేతు దోషనివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓవైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి , టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడాలేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈనేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.

## నేడు 'మాస్టర్‌మైండ్స్' ప్రతిభా పురస్కారాలు

**గుంటూరు విద్య, జూన్ 10, ప్రభాతవార్త :** మార్చి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 10వ తరగతి విద్యార్థులకు మాస్టర్ మైండ్స్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందించనున్నట్లు సంస్థ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు.ఏపి స్టేట్ సిలబస్‌లో 550కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు,సిబిఎస్ఈ సిలబస్‌లో 450కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు,ఐసిఎస్ఈ సిలబస్‌లో 550మార్కులకుపైగా సాధించిన విద్యార్థులు ఈప్రతిభా పురస్కారాలు పొందడానికి అర్హులని ఆయన పేర్కొన్నారు.ఆయా విద్యార్థులకు జ్ఞాపికతోపాటు నగదు పురస్కారం ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందన్నారు .విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యేటప్పుడు టెన్త్ మార్కుల మెమో ఇంటర్నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుంది తీసుకురావాలని అలాగే ఆధార్‌కార్డు కూడా వెంట తెచ్చుకోవాలని సూచించారు.ఈ నెల 11వ తేది ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు స్థానిక బ్రాడీపేటలోని 3/7లోని పవనపుత్ర క్యాంపస్ లో ప్రతిభా పురస్కారాల ప్రధానం జరుగుతాయన్నారు.



## ఏపిలో భారాస బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ

: డాక్టర్ తోట చంద్రశేఖర్

**గుంటూరు, జూన్ 10, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో దూసుకు పోతూ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని నిజాంపేట్ మేయర్ కొలనుసీలా గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.ఆంధ్ర సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ కు శనివారం ఘన సన్మానం జరిగింది.సీఎం కేసిఆర్ భారాస ఏపి అధ్యక్షుడిగా డాక్టర్ తోట



చంద్రశేఖర్‌ను నియమించినందుకు జంట నగరాల్లో స్థిరపడ్డ సీమాంధ్రుల ఆధ్వర్యంలో సనా ్మన కార్యక్రమం జరిగింది.హైదారాబాద్‌లోని ప్రగతి నగర్ సుందరయ్య భవన్‌లో కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసే పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనన్నారు. ఏపి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు.వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి వలన ఆంధ్ర రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ లో బిఆర్ఎస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామన్నారు.రానున్నకాలంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీ కమిటీలను నియమిస్తామని చెప్పారు. డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్,కార్పొరేటర్లు అర్పిత,రాజేశ్వరీ,అడుసుమిల్లి వెంకటేశ్వరరావు,కూనపరెడ్డి వెంకటరావు,రాఘవేంద్ర ప్రసాద్,శ్రావణ్‌కుమార్,చంద్రగిరి సతీష్,షేక్ రఫియా బేగం,భారాస శ్రేణులు,హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఆంధ్రప్రాంత ప్రజానీకం,ఏపి నుండి బిఆర్ఎస్ నేతలు తోట సుబ్బారావు,అలమూరు రఫీ,మెహబూబ్ భాష,తెనాలి భాష,తలారీ శ్రీనివాస్,పెద్దఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు. సిహెచ్ శ్రీకాంత్ అధ్యక్షత వహించారు.

## 'ప్రధాని రాజీనామాచేయాలి'

**గుంటూరు విద్య, జూన్ 10, ప్రభాతవార్త :**

దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తూ దేశ సంపదను కార్పొరేట్ పరంచేస్తూ మైనార్టీ మతాలు క్రైస్తవ ముస్లీం ప్రజల సంక్షేమం చూడకుండా, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే రాజీనామా చేయాలని,రాజీనామా చేయకుంటే దేశం మత సంఘర్షణలతో అల్లకల్లోలమై, అమాయక ప్రజలు చనిపోయే ప్రమాదం ఉందని ప్రముఖ సామాజికవేత్త,దళిత నాయకుడు డాక్టర్ గోళ్ళమూరి రాజసుందరబాబు ఆరోపించారు



.నగరంపాలెం మూడు బొమ్మల సెంటర్ నుంచి చలో కలెక్టరేట్‌లో భాగంగా వందలాది మంది కార్యకర్తలతో మోడీకి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ గుంటూరు కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు.నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో గిరిజన కులానికి చెందిన భారత రాష్ట్రపతిని పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవంలో ఆహ్వానించకపోవడంపై ఎసీ ్స,ఎస్టీ చట్టప్రకారం కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. అనంతరం జిల్లా ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి ఆర్డిఓకి వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యూత్ రాష్ట్ర కార్యదర్శి మట్టుపల్లి చిన్నబాబు,పెద్దమక్కెన పెద్దగొట్టిపాడు సాంఘీక బహిష్కరణ బాధితులు దళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన 'మేడ్' రాష్ట్ర అధ్యక్షుడు 'మురికిపూడి'

**గుంటూరు కల్చరల్, జూన్ 10, ప్రభాతవార్త :** తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయిస్ ఏపి "మేడ్" రాష్ట్ర అధ్యక్షులు మురికపూడి దేవపాల్ కలసి రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర ఉద్యోగులకు అనుకూలంగా తీసుకొనిన నిర్ణయాల విషయమై కృతజ్ఞతలు తెలిపారు. సిపిఎస్ రద్దు,కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరించడం,12వ పిఆర్‌సీ కమిటీ ఏర్పాటు,ఉద్యోగులకు బదిలీలు పదోన్నతులు కల్పించడం లాంటి ఉద్యోగ అనుకూల నిర్ణయాలతో రాష్ట్ర ఉద్యోగుల హృదయాలను గెలుచుకున్నారని అన్నారు.రానున్న రోజుల్లో ఇంకా విప్లవాత్మకమైన నిర్ ్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలుపుతూ క్యాబినెట్ నిర్ణయాలు అన్ని 60రోజుల కాలవ్యవధిలో పరిష్కరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో రాష్ట్ర సచివాలయ ఉద్యోగ సంఘ అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి,ఏపిజిఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవపాల్,ఏపిజిఈఎఫ్ సభ్య సంఘాల రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



## 'ప్రజల హృదయాల్లో నిలిచిన ఆచార్య ఎన్జీ రంగా'

**గుంటూరు కల్చరల్, జూన్ 10, ప్రభాతవార్త :** జాతీయోద్యమ అగ్రశ్రేణి నాయకుడు దేశక్షేమాన్ని,ప్రత్యేకంగా రైతులు,వ్యవసాయ కార్మికులు,చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషిచేసిన ఎన్జీ రంగా దేశప్రజల హృదయాల్లో చిరంజీవిగా ఎప్పటికీ నిలిచిపోతారని అవగాహన సంస్థ కార్యాలయంలో ఉత్తమ పార్లమెంటేరియన్,రైతునేత ఎన్జీ రంగా వర్థంతి నిర్వహించారు .కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ప్రతిఫలం అశించకుండా తన జీవితాంతం ప్రజాసేవకే అంకితం చేసిన నాయకుడు రంగా అన్నారు.1930నుంచి 1991వరకు ఉత్తమ పార్లమెంటు సభ్యునిగా అందరి ప్రశంసలు అందుకుంటూ కొనసాగారన్నారు.ఉత్తమరైతు పురస్కార గ్రహీత బండారు శ్రీనివాసరావు, చంద్రయ్య,ఘనశ్యామాచార్యులు,వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.



## శ్రావ్యంగా శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి

**గుంటూరు కల్చరల్, జూన్ 10, ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ కళావేదికగా కార్యదర్శి నేతి విశ్వేశ్వరరావు నిర్వహణలో నెలవారీ కార్యక్రమాల్లో భాగంగా శనివారం సాయంత్రం విద్వాన్ అభిలాష్ గిరిప్రసాద్,చెన్నై శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి జరిగింది.కచేరిలో పలు వాగ్గేయకార కీర్తనలను శ్రావ్యంగా ఆలాపించి సంగీతాభిమానులను అలరించారు.వయోలిన్‌పై విశ్వేష్ చంద్రశేఖర్,చెనై ్న,మృదంగంపై నేతి రామకృష్ణ యుఎస్‌ఎ, ఘటంపై డాక్టర్ కందుల అనిల్‌కుమార్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.సహకార్యదర్శులు గిరిజాశంకర్,కృష్ణకిషోర్‌ల నిర్వహణలో కళాకారులను సత్కరించారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుక

**గుంటూరు సిటీ, జూన్ 10, ప్రభాతవార్త :**

నటసింహ నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా శనివారం ఎస్టీసెల్ నాయకులు రవి



ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్,రాష్ట్ర నాయకులు ధారు నాయక్ హాజరయ్యారు. భారీ కేక్‌ను కత్తిరించి,వచ్చిన టిడిపి కుటుంబ సభ్యులకు,నందమూరి అభిమానులకు పంచిపెట్టారు. డేగల ప్రభాకర్ మాట్లాడుతూ సినీ నటుడిగా కళామతల్లికి,క్యాన్సర్ హాస్పటల్ చైర్మన్ గా సమాజానికి,శాసనసభ్యునిగా ప్రజలకు సేవ చేస్తూ అందరి మన్ననలు పొందుతున ్న బాలకృష్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుకున్నారు.కార్యక్రమంలో ఎర్రగోపు నాగేశ్వరరావు,తాడివాక సుబ్బారావు,కేఎంఈ హుస్సేన్,కొండెపు శేఖర్,బత్తుల శంకర్,ముకుందరావు,ఎద్దుల రమేష్,అరవపల్లి శ్రీను,నారాయణ,రాము,కోటి,సుందరం బాబు,మహిళా నాయకురాలు గుడిపల్లి వాణి,గంజి లోకేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## 'ఉక్రెయిన్‌లోని కఖోవ్కా డ్యామ్ పేల్చివేత అమానవీయ చర్య'

**గుంటూరు కల్చరల్, జూన్ 10, ప్రభాతవార్త :** 470రోజులుగా జరుగుతున్న రష్యా ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచాన్ని కూడా అతలాకుతలం చేస్తుందని తాజాగా రెండురోజుల క్రితం స్థానికంగా విద్యుత్,సాగు,తాగు నీటి అవసరాలకు చాలా ముఖ్యమైన ఉక్రెయిన్‌లోని కఖోవ్కా ఆనకట్ట పేల్చివేత ఈ కర్కశ కథనంలో దారుణ ఘట్టంగా నిలుస్తుందని ఇది ఆమానవీయ చర్యఅని అవగాహన సంస్థ సభ్యులు ఖండించారు. యుద్ధం ఎవరిదైనా అందులో ఎవరి చేయి పైనా కిందా అయినా చివరకు నష్టపోయేది ప్రజలేనని యుద్ధం సాకుతో సాధారణ పౌరులపైన కీలకమైన ప్రాథమిక వసతి సౌకర్యాల పైన దాడులు ఏరకంగానూ సమర్ధనీయం కాదని ఆనకట్ట ద్వంశాన్ని అందరూ నిరసించాలని విజ ్ఞప్తిచేశారు.

## కాల్వల్లో సిల్ట్ తొలగించాలి

: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 10,ప్రభాతవార్త**

వర్షాకాలం మొదలవ్వక ముందే మురుగు కాల్వల్లో సిల్ట్ తొలగించే ప్రక్రియ నూరు శాతం పూర్తవ్వాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అధికారులతో కలిసి పశ్చిమ నియోజక వర్గం పరిధి లోని 53వ డివిజన్ కొత్తపేట,గాంధీహిల్ పక్కన అవుట్‌పాల్ డ్రెయిన్,34వ డివిజన్ కేదారేశ్వరపేట గుంట కాలనీ తదితర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ మేజర్ అవుట్‌పాల్ డ్రెయిన్స్,అండర్ గ్రౌండ్ డ్రైనేజి,ప్రధాన,అంతర్గత రోడ్ల యందలి పారిశుధ్య నిర్వహణ విధానం,సైడ్ డ్రెయిన్స్ నందలి మురుగునీటి పారుదల విధానాన్ని పర్యవేక్షించి అధికాఉలకు పలు ఆదేశాలిచ్చారు. అవుట్ పాల్ డ్రెయిన్‌కు ఏర్పాటు చేసిన ఐరన్ స్క్రీన్‌ను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణకు అవరోధంగా కాల్వల మీద ఆక్రమణలను తొలగించడం ,డ్రెయిన్స్ నందు పూర్తి స్థాయిలో సిల్ట్ తొలగించడం,కాల్వల్లో చెత్త వ్యర్థ పదార్థాలు పడకుండా చూడాలని అధికారులను



ఆదేశించారు. ప్రధానంగా ఇంజనీరింగ్,ప్రజారోగ్య,పట్టణ ప్రణాళికా విభాగం వారు సమన్వయంతో పని చేసి రోడ్లపై నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మ్యాన్ హోల్,కల్వర్ట్ మూతలు తీసి శుభ్రపర్చి,నీటి పారుదల సక్రమంగా ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. అనంతరం 34వ డివిజన్ కేందారేశ్వరపేట గుంట కాలనీ తదితర ప్రాంతాలల్లో ఆయా మేజర్ అవుట్‌ఫాల్ డ్రెయిన్స్‌లో సిల్ట్ తొలగింపు పనులు యుద్దప్రాతిపదికన చేపట్టి మురుగునీరు సక్రమంగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రెయిన్‌లో సిల్ట్ తొలగించే సమయంలో వాహనాలను ఏర్పాటు చేసి నేరుగా అక్కడ నుండి సిల్ట్ తొలగించాలని సూచించారు. సైడ్ డ్రెయిన్‌లలో మురుగునీటి పారుదలకు అవరోధకరంగా ఉన్న చెత్త,వ్యర్థాలను తొలగించి డ్రెయిన్‌ల ద్వారా మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. డివిజన్ పరిధిలో మంచినీటి సరఫరా విధానానికి సంబంధించి వాటర్ పైప్‌లైన్ లీకేజీలు లేకుండా చూడాలని,యుజిడి నందలి మురుగునీటి పారుదలలో ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణమూర్తి,ప్రజారోగ్య అధికారులు,శానిటరీ ఇనస్పెక్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీజీ పర్వతంపై నక్షత్ర ప్రదర్శనశాల ప్రారంభం

: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్


**విజయవాడ కార్పొరేషన్,జూన్ 10,ప్రభాతవార్త**గాంధీజీ పర్వతంపై రూ.80 లక్షల వ్యయంతో పునరుద్దీకరణ జరిగిన నక్షత్ర ప్రదర్శనశాలను శనివారం మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ పర్వతంపై నక్షత్ర ప్రదర్శన శాలను రూ.80 లక్షలతో పునరుద్ధరీకరించామన్నారు. అభివృద్ధి చేసిన ప్లానిటోరియం లోపల సీట్లను,నక్షత్రాలు,గ్రహాలు,ఇతర ఖగోళ వస్తువుల చిత్రాలను



ప్రదర్శించే స్క్రీన్‌ను పరిశీలించారు. గాంధీజీ పర్వతం ఒక టూరిస్ట్ ప్రదేశంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంగా నగరపాలక సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధిపరుస్తోందన్నారు. ఎంతో చరిత్ర కల్గిన ఈ గాంధీ కొండ చుట్టూ తిరిగే ట్రైన్,గ్రంథాలయం,లైటింగ్ సౌండ్ సిస్టం,పిల్లలకు ఆకర్షణీయంగా ఉండేలా ఆట పరికరాల ఏర్పాటు వంటి అంశాలపై దృష్టి సారించి వాటిలో నేడు కొన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని ఆయన వివరించారు. నక్షత్ర ప్రదర్శనాలను వారం రోజుల్లో ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి,డిప్యూటీ సిటీ ప్లానర్,ప్లానింగ్ జుబిన్ శిరన్ రాయ్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్,ఏడిహెచ్ శ్రీనివాస్,శానిటరీ ఇనస్పెక్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర బైక్‌ల దొంగ అరెస్ట్

**ఎ కొండూరు, జూన్ 10, ప్రభాత'వార్త' :**ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా ఆదేశాల మేరకు డిసిపి వేజెండ్ల అజిత, ఎసిపి మారగాని రమేష్ పర్యవేక్షణలో ఎ కొండూరు మండలం, ఎ కొండూరు తండా గ్రామానికి చెందిన బాణావతు మురళీనాయక్ అనే అంతరాష్ట్ర బైక్ చోరీల దొంగను ఎస్సై రాజులపాటి అంకారావు సిబ్బందితో అరెస్ట్ చేశారు. ఎసిపి మారగాని రమేష్, తిరువూరు సిఐ ఆర్ భీమరాజు ఎ కొండూరు పోలీస్ స్టేషన్‌లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో వరుసగా మోటార్ సైకిల్ చోరీలు ఎక్కువగా జరుగుతుండటంతో పలుచోట్ల బైక్ చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ బాణావతు మురళీని పోలీసులు ఎంతో చాకచక్యంతో అరెస్ట్ చేసి ఈ కేసులో అత్యంత ప్రతిభ కనబర్చిన ఎ కొండూరు ఎస్సై ఆర్ అంకారావు, ఐడి పార్టీ ఎఎస్సై జి.వెంకటేశ్వర్లరావు, ఎ కొండూరు పోలీస్ కానిస్టేబుల్స్ గంటా ఆకాష్, ఎస్‌కె బాషా, ఎం రమేష్ తెలిపారు. ఈ అంతరాష్ట్ర దొంగ మురళీ నాయక్ నుండి 11 బైక్‌లు, 1 టాటా ఏస్ ట్రాలీ మొత్తం రూ.10 లక్షల విలువల చోరీసొత్తును స్వాధీనపర్చుకున్నట్లు ఎసిపి ఎం.రమేష్ తెలిపారు.



## ఒఎంఆర్ విధానంలోనే సీటెట్ పరీక్ష

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్)-2023 పరీక్షను ఈసారి నుంచి ఓఎంఆర్ విధానంలోనే నిర్వహించ నున్నారు. ఈ యేడాది జనవరిలో నిర్వహించిన పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వ హించిన సంగతి తెలిసిందే. అయితే ఏమైందో ఏమో తెలియదు కానీ సీటెట్17వ ఎడిషన్ పరీక్షను ఒఎంఆర్ విధానంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు పరీక్షను నిర్వహించే సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ప్రకటించింది. 17వ ఎడిషన్‌ను ఆగస్టు 20న నిర్వహించనున్నట్టు ప్రకటించింది. సీటెట్ పరీక్షను ప్రారంభంలో ఆఫ్‌లైన్(ఓఎంఆర్)లోనే నిర్వహించారు. అనంతరం గత 4 ఏళ్లుగా ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ)గా నిర్వహించారు. తిరిగి ఇప్పుడు ఓఎంఆర్(ఆఫ్‌లైన్) విధానంలో నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారు 60 వేల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉంటుంది.

## ధరణి పోర్టల్‌పై సిఎం కెసిఆర్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలు

### పెరిగిన అవినీతి, పైరవీలు, హత్యలు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** కొండ నాలుకకు మందెయ్యబోతే ఉన్న నాలుక ఊడిందనే సామెత లెక్కనే సిఎం కెసిఆర్ తీసుకుని ధరణి వెబ్‌సైట్ ఉందని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఎన్నికలు సమీపించే సరికి బయటకు వచ్చిన కుంభకర్నుడు ధరణిపై మాయమాటలు చెప్తున్నాన్నారు. 99శాతం రైతులకు మేలు జరిగిందట అంటున్నారన్నారు. దళారీ, పైవరీకారుల వ్యవస్థ బంద్ అంటూ వేదాలు వల్లిస్తున్నాడన్నారు. మళ్లీ అధికారం ఇవ్వకపోతే ధరణిని ఆపేస్తారని, అప్పుడు రైతు బంధు, రైతు భీమా రాదంటూ అబద్దాలు అదనంగా చెప్తున్నారన్నారు. వేల ఎకరాలను కావాల్సిన వాళ్లకు కట్టబెడుతున్నారన్నారు. ధరణి రాకముందు గ్రామంలో 10 సమస్యలుంటే ఇప్పుడు 150 అయ్యాయని, 2014 కంటే ఈ తొమ్మిది సంవత్సరాలలో కెసిఆర్ తీసుకుని వచ్చిన ధరణి కారణంగా భూ సమస్యలు వెయ్యిరెట్లు పెరిగాయన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన పట్టా పాసుబుక్కులు కలర్లు మార్చి ఇచ్చారని, కొత్తగా ఇచ్చింది ఏమీలేదన్నారు. పక్కా పారదర్శకంగా ఉన్న రైతుల భూములను వివాదాస్పద జాబితాలోకి నెట్టేసారని, వందేళ్ల నుంచి సాగుచేసుకుంటున్న భూములపై హక్కులు లేవని వివాదాస్పద భూములని కొత్త రికార్డులను తెచ్చారన్నారు. కాగా ధరణి తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేస్తే సిఎం సొంత జిల్లాలోనే 35శాతం సర్వే నెంబర్లు గల్లంతు అయినట్లు తేలిందన్నారు. ధరణి పోర్టల్‌లో పట్టాలకు హద్దుల్లేవు, సర్వేతోపాటు మ్యాపులు లేరు, సర్వేయర్లు లేరు, డిజైన్ చేసే అధికారులు లేరు, సమస్యలపై దరఖాస్తులు తీసుకునేవారు కూడ లేరు, ధరణి వెబ్‌సైట్‌లో లక్షలాది సర్వేనెంబరు కనిపించ కుండా పోయాయయన్నారు. దీంతో రైతులు మీ సేవా కేంద్రాలు, రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు.

## పెళ్లి కోసం ఒత్తిడి చేయగా హత్య

### నిద్రిస్తుండగా కారులోనే రాయితో మోది చంపాడు

### రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్న పోలీసులు

### నిందితుడు వెంకటసాయికృష్ణకు 14 రోజుల రిమాండ్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జూన్ 10, ప్రభాత వార్త :** ప్రియురాలితో పూజారి ప్రేమ వ్యవహారానికి సంబంధించి పలు ఆసక్తికరమైన విషయాలను పోలీ సులు వెల్లడించారు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తీవ్రం కావడంతో చిరాకు చెందిన పూజారి హత్యకు పథకం రూపొందించాడు. గూగుల్లో వెతికి హత్య ఎలా చేయాలో ప్రణాళిక రూపొందిం చుకున్నాడని పోలీసుల దర్యాప్తులో వెల్లడించినట్లు సమాచారం. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉం టున్న బంగారు మైసమ్మ దేవాలయం పూజారి వెంకటసాయికృష్ణ తన ప్రియురాలు అప్సరను హత్య చేసిన ఉదాంతం గురించి రిమాండ్ రిపోర్టులో పలు విషయాలు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. యేడాది క్రితం దేవాలయంలో ఏర్పడిన పరిచయం ఇద్దరి మధ్య ప్రేమగా మారింది. ప్రేమ కారణంగా ఇరువురి మధ్య వాట్సప్ మెసేజ్‌ల పరంపర కూడా కొనసాగింది. కాగా గత యేడాది నవంబర్లో గుజరాత్‌లోని సోమనాథ్, ద్వారక దేవాలయానికి కూడా వెంకటకృష్ణసాయి అప్సరలు సందర్శించారని దీంతో ఇద్దరి మధ్య బంధం మరింత బలపడినట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది. కాగా ఇటీవల కాలంలో తనను వివాహం చేసుకోవాలని అప్సర ఒత్తిడి తీవ్రం చేసింది. వివాహమై ఇద్దరు సంతానం ఉన్న పూజారి ఈ విషయం బయటకు తెలిస్తే పరువు పోతుందనే ఆలోచనతో అప్సరను వదిలించుకునేందుకు అనేక మార్గాలను వెతకడం ప్రారంభించాడు. ఈ క్రమంలో వదిలించుకునేందుకు చివరకు హౌ టు కిల్ హ్యూమన్ బీయింగ్ అంటూ గూగుల్లో వెతికి చంపడానికి ప్రణాళిక రూపొందించుకున్నాడు. అయితే తనను కోయంబత్తూరు తీసుకువెళ్లాలని కోరడంతో హత్య చేసేందుకు అదే సరైన స్థలం అని భావించిన పూజారి జూన్ మూడవ తేదీన కోయంబత్తూర్ టికెట్ అప్సరకు తెలిపాడు. ఈ గ్రామంలో రాత్రి 9 గంటలకు కోయంబత్తూర్‌కు బస్సు ఉందని నమ్మించి అదే రోజు రాత్రి 8గంటల సమయంలో సరూర్‌నగర్ నుంచి వెంకటసాయికృష్ణ తన కారులో శంషాబాద్ వైపు తీసుకువెళ్లాడు. శంషాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న తర్వాత టికెట్ బుక్ చేయలేదని గోశాలకు వెళ్దామని నమ్మించి రాళ్లగూడ వద్ద ఆగారు. కాగా అనారోగ్యంతో ఉన్న అప్సర ఆ సమయంలో వారికి కూడా చేసుకుంది. అర్థరాత్రి 12 గంటల సమయంలో సుల్తాన్‌పల్లి వద్దకు చేరుకున్న సమయంలో అప్సర నిద్రిస్తోంది. అది గమనించిన పూజారి ఆమెను రాళ్లతో మోదీ హత్య చేసినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో వివరించారు. 9న మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. శనివారం అప్సర కుటుంబ సబ్యులకు అప్పగించారు. శనివారం ఆమె అంత్య క్రియలు నిర్వహించారు.

**పూజారికి 14 రోజుల రిమాండ్**

ప్రియురాలు అప్సర హత్యకు కారణమైనట్లుగా భావించిన పోలీసులు పూజారి వెంకటసాయికృష్ణను రాజేంద్రనగర్ న్యాయస్థానంలో హాజరపరిచారు. న్యాయ స్థానంలో పూజారికి 14 రోజుల రిమాండ్ విధిస్తున్నట్లు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. దీంతో పూజారిని చీరపల్లి జైలుకు తరలించారు. ఈనెల 22వ తేదీ వరకు పూజారి చర్లపల్లి జైల్లోనే ఉంటారని పోలీసులు వెల్లడించారు. మృతురాలు అప్సర తన కొడుకును మూడు నెలలుగా వేధిస్తున్నదని పూజారి వెంకటసాయికృష్ణ తండ్రి తెలిపారు.

## నేడు కొత్తగూడెంలో సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభ

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు(ఆదివారం) లక్ష మందితో కొత్తగూడెంలో ప్రజాగర్జన బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో దశాబ్ధి ఉత్సవాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర విభజనలో కేంద్రం ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ కూడా అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. కృష్ణా, గోదావరి జలాల మీద కేంద్రం బోర్డులను ఏర్పాటు చేసి రాష్ట్రం యొక్క హక్కులను కాలరాసిందని విమర్శించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం వెనుకబడిన జిల్లాలకు ఆర్థిక సహాయం చేయలేదన్నారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్యలు, ధరణిలో చోటుచేసుకున్న లొసుగులను సవరణ చేయకపోవడం, ఇతర సంక్షేమ పథకాలు ఇంకా పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం వేలాది పోరాటాలు చేసిందని, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో రెండు ప్రాంతాల్లో ఒకే తెలంగాణ నినాదంతో రాష్ట్ర సాధన కోసం కృషి చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా ప్రజాసమస్యలపైన కమ్యూనిస్టు పార్టీ అలుపెరగని ఉద్యమాలు చేస్తుందని చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. నేడు కొత్త గూడెంలో జరిగే ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని చాడ వెంకట్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఈ నెలాఖిరుకు మండల కమిటీలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయనున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శనివారం ఇందిరాభవన్‌లో టిపిసిసి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిపిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఎఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్, అంజన్‌కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్‌కుమార్ మాట్లాడుతూ బూతుస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు. మండల కమిటీలను ఈనెలాఖరు వరకు ఫైనల్ చేయాలని ఆదేశించామన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌ను వాడుకోవాలన్నారు. రాచరిక పాలన, అవినీతి, కుటుంబ పాలన ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని చెప్పామన్నారు. మొన్నటి వరకు ఏఐసిసి సెక్రటరీగా ఉన్న బోసురాజు కర్ణాటకలో మంత్రి అయ్యారని, నదీమ్ జావిద్ కూడా బదిలీ అయ్యారాన్నరు. వారికి అభినందనలు తెలుపుతూ తీర్మానం చేసినట్లు తెలిపారు. విష్ణునాథన్ కొత్తగా ఏఐసిసి సెక్రటరీగా వచ్చారని, కర్ణాటక యువ నాయకుడు మన్సూర్ అలీ కూడా వస్తున్నారన్నారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తన పాదయాత్రను వెయ్యికిలోమీటర్లు పూర్తిచేసుకున్నారని, నల్గొండంలో భట్టి యాత్ర సాగుతుందన్నారు. కొంత మంది ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు తెలంగాణ సంపదను లూటి చేస్తున్నారన్నారు. కర్ణాటక తరహాలో తెలంగాణలో అధికారం వచ్చేలా పనిచేయాలని చెప్పడం జరిగిందన్నారు.

## ఐపిఎల్ క్రికెట్టా.. జట్టుకు ఆడటమా?



### బిసిసిఐ కొత్తరూల్ తీసుకురావాలి: రవిశాస్త్రి

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ టాప్ ఆర్డర్ గోరంగా విఫలం కావడంపై తీవ్ర విమర్శలువచ్చాయి. ఐపిఎల్‌లో అదరగొట్టిన కోహ్లీ, గిల్ వంటి ఆటగాళ్ల తేలిపోవడంపై టీమిండియా మాజీ ప్రధానకోచ్ రవిశాస్త్రి కఠిన వ్యాఖ్యలుచేసాడు. విరాట్ 14పరుగులుచేస్తే గిల్ 13 పరుగులకే క్రీజును వీడాడు. దీనితో బిసిసిఐముందు రవిశాస్త్రి కొన్ని ప్రతిపాదనలు తెచ్చాడు. ఆటగాళ్లు భారత జట్టుకు ఆడేందుకు ఆసక్తిగా ఉన్నారా ఫ్రాంచైజీ క్రికెట్‌ఖు మాత్రమే ఆడతారా అనే క్లాజ్‌ను ఐపిఎల్‌కాంట్రాక్టుల్లోపొందుపరిచేవిదంగా బిసిసిఐ నిర్ణయించాలని సూచించాడు. ఆటగాళ్ల ప్రాదాన్యత ఫ్రాంచైజీ క్రికెట్టా, భారత్‌జట్టు తరపున ఆడటమా అన్న నిర్ణయం తెలపాలని కేవలం ఫ్రాంచైజీ క్రికెట్ అంటే ఇక డబ్ల్యుటిసి ఫైనల్‌గురించి మరిచిపోవాలని అన్నాడు. ఒకవేళ ఇదే ముఖ్యమని భావిస్తే బిసిసిఐ కీలకనిర్ణయం తీసుకోవాలి. అందుకోసమే ఐపిఎల్ కాంట్రాక్టుల్లో ఒక క్లాజ్‌ను చేర్చాలని అన్నాడు. భారత్‌తరపున ఆడాల్సివస్తే ఐపిఎల్‌నుంచి బయటకు రావాలన్న నిబంధన ఉండాలని, ఫ్రాంచైజీనుంచి అనుమతి కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని, భారీ మొత్తం ఇన్వెస్ట్‌చేసి ఆటగాళ్లను కొనుగోలుచేస్తారని, కస్టోడియన్ బిసిసిఐ కాబటి తుదినిర్ణయం తీసుకోవాలని రవిశాస్త్రిసూచించాడు.

## టాలీవుడ్ డైలాగులతో అదరగొట్టిన స్టీవ్‌స్మిత్



**లండన్:** ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు మరోక్రికెటర్ ఇపుడు తోడయ్యాడు. వార్నర్ తెలుగు సినిమాల్లో పాటలకు డ్యాన్సులుచేస్తూ డైలాగులు చెపుతూఊరిస్తున్న సంగతి తెలిసిందే. ఇపుడు అదే కోవలో మరో స్టార్ స్టీవ్ స్మిత్ తయారయ్యాడు. తెలుగుసినిమాల్లోని మాస్ డైలాగులు చెపుతూ అలరించాడు. అపాయింట్‌మెంట్ లేకుండా వస్తే వెకేషన్ చూడను,లొకేషన్ చూడను. ఫ్లూటు జింకముందు ఊదు సింహం ముందుకాదు. డోంట్‌ట్రబుల్‌ది ట్రబుల్ ఇఫ్‌యు ట్రబుల్‌ది ట్రబుల్.ట్రబుల్‌ట్రబ్స్‌యూ ఐయామ్‌నాట్‌ది ట్రబుల్. ఐయామ్‌ది ట్రూత్ అంటూ హీరో నందమూరి బాలకృష్ణ డైలాగులు వల్లెవేసాడు స్మిత్.కొన్ని ఎంతో స్పష్టంగా చెప్పిన స్మిత్ మరికొన్ని డైలాగులకు తడబడ్డాడు. ఓవల్‌లోజరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లో తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీచేసిన స్మిత్ ఆస్ట్రేలియా భారీ స్కోరుచేయడంలో తన వంతుపాత్రపోసించాడు. రెండో ఇన్నింగ్స్‌లోనే 19 పరుగులుచేసి వెనుదిరిగాడు.

## ఓవల్ పిచ్‌పై శార్దూల్ అసంతృప్తి



**లండన్:** డబ్ల్యుటిసి ఫైనల్ మ్యాచ్ నాలుగోరోజుకు చేరింది. ఈక్రమంలో మ్యాచ్ జరుగుతున్న కెన్నింగ్టన్ ఓవల్‌పిచ్‌పై టీమిండియా ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్ కీలక వ్యాఖ్యలుచేసాడు. పిచ్‌ను సరిగ్గా సిద్ధంచేయలేదన్న శార్దూల్ 2021లో ఇక్కడ తాము ఆడిన పిచ్‌కంటే భిన్నంగా ఉందన్నాడు. ఆ మ్యాచ్‌లో భారత్ 157 పరుగులతేడాతోమ్యాచ్‌గెలిచింది. అందులో శార్దూల్ రెండు ఇన్నింగ్స్‌లోనూ అర్ధసెంచరీలతో రాణించాడు. ఇపుడు ఫైనల్‌పిచ్‌పై స్పందిస్తూ ఆటకొనసాగుతున్నపుడు గంతలో రోలర్లను ఉపయోగించడంతో పిచ్ ఫ్లాట్‌గా మారింది. కానీ ఈ సారి అలాజరగడంలేదు. పిచ్ అంతగా సిద్దంగా లేనట్లుతెలుస్తోంది. గత రెండురోజులను చూస్తే కాస్త ఎగుడు దిగుడుగా ఉందన్నాడు. ఐసిసి ఫైనల్ లాంటి మ్యాచ్‌ల్లో ఇదే సరైన టోటల్ స్కోర్ అని ఎవరూ చెప్పలేరన్నాడు. మంచి భాగస్వామ్యం ఉంటే చాలని 450 పరుగులైనా ఛేదించవచ్చన్నాడు. ఇక్కడ గత ఏడాది ఇంగ్లండ్ ఎక్కువ వికెట్లు కోల్పోకుండానే 400 పరుగులను ఛేదించిందని శార్దూల్ పేర్కొన్నాడు.

# ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసిన ఆసీస్


## భారత్‌ముందు 444 పరుగుల టార్గెట్



**లండన్:** ఓవల్ వేదికగా జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌లో ఆస్ట్రేలియా తన రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేసింది. 84.3 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 270 పరుగులవద్ద ఆసీస్ డిక్లేర్‌చేసింది. దాంతోభారత్‌ముందు 444 పరుగుల భారీ టార్గెట్‌ను ఉంచింది. అలెక్స్ క్యారీ 105 బంతుల్లో ఎనిమిది ఫోర్లతో 66 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆతడికి మిచెల్ స్టార్క్ ఏడు ఫోర్లతో 41 పరుగులుచేసిమంచి సహకారం అందించాడు. ఇద్దరూ ఏడో వికెట్‌కు 93 పరుగులుజోడించారు. దాంతో ఆస్ట్రేలియా ఆధిక్యం 400 పరుగులు దాటింది. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లుతీసాడు. ఉమేష్‌యాదవ్, సిరాజ్‌లకు రెండేసి వికెట్లు లభించాయి. షమీ ఒక వికెట్‌సాధించాడు. ఓవర్‌నైట్ స్కోరు నాలుగు వికెట్లకు 123 పరుగులతో నాలుగోరోజు ఆటను కొనసాగించిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే పెద్ద షాక్ తగిలింది. ఓవర్‌నైట్ బ్యాటర్ లబుషేన్ నాలుగోరోజు ఒక్కపరుగు చేయకుండానే పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఈదశలోక్రీజులోకి వచ్చిన అలెక్స్ క్యారీ, గ్రీన్‌తో కలిసి నెమ్మదిగా ఆడాడు. దాంతో స్కోరుబోర్డు నెమ్మదిగా కదిలింది. ఈ క్రమంలో బౌలింగ్‌కు వచ్చిన జడేజా గ్రీన్‌ను ఔట్‌చేసాడు. ఇక్కడినుంచి క్యారీ తన బ్యాట్‌కుపనిచెప్పాడు. వేగంగాపరుగులుచేసాడు.లంచ్‌తర్వాతకూడా స్టార్‌వేగం తగ్గించలేదు. స్కోరుబోర్డు వేగంగా కదిలింది. బౌలింగ్ వచ్చిన షమీ మిచెల్‌స్టార్క్‌ను ఔట్‌చేసాడు. కాసేపటికే కమిన్స్‌కూడా ఔట్ అయ్యాడు. అనంతరంఆస్ట్రేలియా డిక్లేర్‌చేసింది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 69.4 ఓవర్లలో 296 పరుగులుచేసి ఆలౌట్ అయింది. అజింక్యారహానె 129 బంతుల్లో 83 పరుగులుచేసాడు. శార్దూల్‌ఠాకూర్ 109 బంతుల్లో 51పరుగులుచేసి అర్ధసెంచరీతో రాణించాడు. రవీంద్రజడేజా 48 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియా బైలర్లలో ప్యాట్‌కమిన్స్‌మూడు వికెట్లుతీసాడు. బొలాండ్, గ్రీన్ స్టార్క్ తలా రెండు వికెట్లు సాధించారు. నాథన్ లయన్‌కు ఒక వికెట్ లభించింది. ప్రస్తుతం ఆస్సేట్లఇయాకు 173 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 121.3 ఓవర్లలో 469 పరుగులకు ఆలౌట్ అయింది. మహ్మద్‌సిరాజ్ నాలుగు వికెట్లతో ఆసీస్ నడ్డివిరిచాడు. షమీ, శార్దూల్‌ఠాకూర్‌లకు చెరో రెండు వికెట్లు దక్కాయి. రవీంద్రజడేజాకు ఒక వికెట్ దక్కింది. ఆస్ట్రేలియా బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్ 174 బంతుల్లో 163పరుగులుచేసాడు. స్టీవ్ స్మిత్ 121పరుగులుచేసి సెంచరీలతో కదం తొక్కారు. అలెక్స్ క్యారీ 48, డేవిడ్ వార్నర్ 43 పరుగులతో పర్వాలేదనిపించారు. అయితే ఇపుడు టెస్ట్‌మ్యాచ్ గెలవాలంటే భారత్ టార్గెట్ ఏకంగా 444 పరుగులు,. ఒకటిన్నర రోజులుమాత్రమే మిగిలి ఉన్నా చరిత్ర తిరగరాస్తే తప్ప భారత్ గెలిచే సూచనలు లేవు. ఓవల్‌పిచ్‌చరిత్రలో ఇప్పటివరకూ 300 సమీపంలో టార్గెట్‌ను ఏ ఒక్కజట్టు కూడా ఛేజ్‌చేయలేదు. చివరిగా 1902లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 263పరుగుల టార్గెట్‌ను ఇంగ్లండ్‌ఛేజింగ్‌చేసింది. ఆసీస్ విధించిన 444 పరుగుల టార్గెట్‌ను ఛేదించడం భారత్‌కు అత్యంత కష్టంగానే భావించాలి. టీమిండియా బ్యాటర్లు డిఫెన్సివ్‌గా ఆడితే లక్ష్యం ఛేదించే వీలులేదు. కచ్చితంగా భారత్ ఆటగాళ్లువేగం పెంచాలి. రోహిత్ ఫామ్‌లో లేకపోవడం, ఇంగ్లండ్‌లో ఆడిన అనుభవం గిల్‌కు లేకపోవడం కొంత ఆందోళనకలిగించేదే. మరోసారి పుజారా, కోహ్లీలపైనే భారత్‌బ్యాటింగ్ ఆధారపడాల్సి ఉంది. వారుకూడా ఫెయిల్ అయితే ఈమ్యాచ్‌లో భారత్ ఓటమి ఖాయం అని ఫ్యాన్స్ అంచనాలు వేస్తున్నారు.

## పెళ్లిచేసుకుంటావా గిల్?

### స్టేడియంలో యువతి ప్రపోజల్




**లండన్:** టీమిండియాలో అన్ని ఫార్మాట్లలోరాణిస్తున్న శుభ్‌మన్‌గిల్‌కు అమ్మాయిల ఫాలోయింగ్‌కూడా ఎక్కువే. తన బ్యాటింగ్‌తోప్రిన్స్ అని పేరు సంపాదించిన గిల్‌ను అమ్మాయిలు ఇపుడు తెగ ఇష్టపడుతున్నారు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్ ఆడుతున్న గిల్‌కు మైదానంలోనే ఒక యువతి ప్రపోజ్‌చేసింది. నన్ను పెళ్లిచేసుకుంటావా గిల్ అంటూ ప్లకార్డును చేతబట్టుకుని మరీ ప్రదర్శించింది. ఈ అమ్మాయి చేష్టలు మొత్తం కెమేరాల్లో పడ్డాయి. డబ్ల్యుటిసి ఫైనల్‌లోభాగంగా మూడోరోజు ఈఘటన జరిగింది. యువతిప్రతిపాదనను చూసి శుభ్‌మన్‌గిల్ తెగ సిగ్గుపడిపోయాడు. అమ్మాయి ప్రపోజల్‌ప్రభావమో ఏమోకానీ తర్వాత గిల్ ఒక సునాయాస రనౌట్‌ఛాన్స్‌ను మిస్‌చేసాడు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో సిరాజ్ బౌలింగ్‌లో మార్నస్ లబుషేన్ ఆడిన సాట్‌నేరుగా గిల్‌చేతికి వెళ్లింది. సమన్వయ లోపంతో ఇద్దరూ బ్యాటింగ్‌వైపే పరుగెత్తారు. స్లిప్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న గిల్ అది గమనించకుండా ఫీల్డర్‌లేని చోటుకు బంతిని విసిరాడు. దీనితో సులువుగా రనౌట్‌చాన్స్ మిస్ అయింది. ఐపిఎల్‌లో పరుగులు వరద పారించిన గిల్ ఇంగ్లండ్ మ్యాచ్‌లోమాత్రం తొలి ఇన్నింగ్స్‌లో స్వల్పస్కోరుకే ఔట్ అయ్యాడు. బోలాండ్ వేసిన బంతిని తప్పుగా అంచనావేసి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. 13 పరుగులుచేసి వెనుదిరిగాడు.

## గిల్ ఔట్‌పై సందేహాలు?



**లండన్:** డబ్ల్యుటిసి ఫైనల్‌లోభాగంగాఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియాకు షాక్ తగిలింది. 44 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్‌కు గిల్ రోహిత్‌లు మంచి బోణీ ఇచ్చారు. ఇద్దరూ కలిసి తొలి వికెట్‌కు 41పరుగులుజోడించారు. టీబ్రేక్‌కు ముందు టీమిండియాకు ఊహించని షాక్ తగిలింది. స్కాట్‌బోలాండ్ బౌలింగ్‌లో షాట్ ఆడే క్రమంలో గిల్ స్లిప్‌లో ఉన్న క్రికెటర్‌కు క్యాచ్‌ఇచ్చి వెనుదిరిగాడు. దీనితో టీమిండియా తొలి వికెట్ నష్టపోయింది. అయితే గిల్ ఔట్‌పై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. క్యాచ్‌తీసుకునే క్రమంలో డైవ్‌చేసిన గ్రీన్‌బంతిని అందుకున్నప్పటికీ ఫోర్స్‌కు బంతిని నేలకు తాకించినట్లు కనిపించింది. దీనితో గిల్ రివ్యూకువెళ్లాడు. అల్ట్రా ఎడ్జ్‌లో కెమేరా యాంగిల్‌పరిశీలించగా గ్రీన్ బంతిని అందుకున్నప్పటికీ నేలకు తాకినట్లు కనిపించింద.ఇ అయితేగ్రీన్‌చేతివేలు బంతికింద ఉన్నట్లు థర్డ్ అంపైర్‌మైక్‌లో చెప్పి బిగ్‌స్క్రీన్‌పై ఔట్ అని ప్రకటించారు. థర్డ్ అంపైర్‌నిర్ణయం గిల్‌తోపాటు కెప్టెన్ రోహిత్‌ను విస్తుపోయేలాచేసింది. ఫ్యాన్స్‌కూడా థర్డ్ అంపైర్‌పై ట్రోల్స్ వెల్లువెత్తించారు. థర్డ్ అంపైర్ ఆసీస్ పక్షపాతి అంటూ అందుకే నాటౌట్ అని క్లియర్‌గా కనిపిస్తున్నా ఔట్ ఇచ్చాడని, కళ్లకు గంతలు కట్టుకుని తన నిర్ణయం చెప్పాడని ప్యాన్స్ విమర్శలుచేసారు రిప్ థర్డ్ అంపైర్ అంటూ వ్యాఖ్యలు పోస్టుచేసారు.

# వాణిజ్యం

## దిగివచ్చిన వంట నూనె ధరలు

**ముంబై, జూన్ 10:** ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో ప్రముఖ పాల సరఫరాదారుగా ఉన్న మదర్‌డెయిరీ, ధారా బ్రాండ్ కింద విక్రయించే ఎడిబుల్ ఆయిల్‌ల గరిష్ట రిటైల్ ధరని లీటరుకు రూ.10 తగ్గించింది. కొత్త ధరలతో స్టాక్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. వచ్చే వారం నుంచి మార్కెట్, గ్లోబల్ మార్కెట్‌లో ఎడిబుల్ ఆయిల్స్ ధరలు తగ్గుముఖం పట్టడంతో ఎంఆర్‌పి తగ్గిందని కంపెనీ తెలిపింది. వంట నూనెలను సాధారణంగా రిటైలర్లు సీసాలు, ప్యాకెట్లపై ముద్రించిన ఎంఆర్‌పి కంటే తక్కువ ధరకు విక్రయిస్తారు. గత వారం కేంద్రం తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రధానమైన ఎడిబుల్ ఆయిల్‌ల ఎంఆర్‌పిని లీటరుకు రూ.8-12 తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఎడిబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్ బాడీలను ఆదేశించింది. అంతర్జాతీయంగా ఎడిబుల్ ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టడంతో ధార ఎడిబుల్‌ఆయిల్స్ అన్ని రకాల గరిష్ట రిటైల్ ధర లీటరుకు రూ.10 తగ్గిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి తెలిపారు. సవరించిన ఎంఆర్‌పి స్టాక్‌లు ఒక వారంలో మార్కెట్‌లోకి రానున్నాయని ప్రతినిధి తెలిపారు. ధారా శుద్ధి చేసిన సోయాబీన్ ఆయిల్ కొత్త రేటు లీటరుకు రూ.140 కాగా, ధార రిఫైండ్ రైస్ బ్రాన్ ఆయిల్ ఎంఆర్‌పి లీటరుకు రూ.160 కి తగ్గించారు. ధారి రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఎంఆర్‌పి ఇప్పుడు లీటరుకు రూ.150కి చేరింది. ధారా వేరుశనగనూనెను లీటరుకు రూ.230 ఎంఆర్‌పి చొప్పున విక్రయిస్తామని ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో రోజుకు 30 లక్షల లీటర్ల కంటే ఎక్కువ పాలను విక్రయిస్తున్న మదర్ డెయిరీ తెలిపింది. జూన్ 2న, ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా, సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇఎ), ఇండియన్ వెజిటబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (ఐవిపిఎ)తో సహా ప్రముఖ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆహార నూనెల రిటైల్‌ధరలను మరింత తగ్గించడంపై చర్చించారు. ప్రధాన ఎడిబుల్ ఆయిల్స్ యొక్క ఎంఆర్‌పి లీటరుకు రూ.8-12 తగ్గేలా చూసుకోవాలని, తక్షణమే అమల్లోకి వచ్చేలా చూడాలని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.



## టాటామోటార్స్ షేర్లకు భారీ డిమాండ్

**ముంబై, జూన్ 10:** టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి (డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్) దాఖలు చేసిన తర్వాత టాటా మోటార్స్ షేర్లు పెరుగుతూ వస్తున్నాయి. ఐటి కంపెనీ టాటా టెక్నాలజీస్ ఐపిఒ కోసం డిఆర్‌హెచ్‌పి ఫైల్ చేసి సరిగ్గా మూడు నెలలైంది. ఈ మూడు నెలల్లో, టాటా మోటార్స్ షేర్ ధర ఒక్కో షేరుకు రూ.430 నుంచి రూ.562కు చేరింది. దాదాపు 30 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను నమోదుచేసింది. టాటా టెక్నాలజీస్ ఐపిఒ వచ్చే వరకు టాటా మోటార్స్ షేర్లు పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒ ద్వారా వచ్చే నిధులతో టాటా మోటార్స్ బ్యాలెన్స్ బలోపేతం అయ్యే అవకాశం ఉందని ప్రాఫిట్‌మార్ట్ సెక్యూరిటీస్ రీసెర్చ్ హెడ్ అవినాష్ చెప్పారు. టాటా గ్రూప్ చాలా కాలంగా నిర్మించుకున్న బలమైన బ్రాండ్ ఇమేజ్ ఉన్నందున టాటా టెక్నాలజీస్ ఐటిపిలో ప్రైమరీ, సెకండరీ మార్కెట్ రెండూ బుల్లిష్‌గా కనిపిస్తున్నాయని కూడా తెలిపారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒ ప్రారంభించిన తర్వాత మార్కెట్ బలమైన త్రైమాసిక సంఖ్యలను ఆశిస్తున్నందున టాటా మోటార్స్ షేర్లలో అప్‌ట్రెండ్ కొనసాగవచ్చని ఆయన అన్నారు. టాటా టెక్నాలజీస్ తన ఐపిఒ కోసం 9 మార్చి 2023న సెబికి డిఆర్‌హెచ్‌పిని దాఖలు చేసింది. 9.571 కోట్ల షేర్లను విక్రయించడానికి, దాని పెయిడ్-అప్ షేర్ కేపిటల్‌లో దాదాపు 23.6శాతాన్ని ఆఫర్ ఫర్ సెల్ ద్వారా విక్రయించనుంది. టాటా టెక్నాలజీలో టాటా మోటార్స్‌కు 74.69 శాతం వాటా ఉంది. ఆల్ఫా టిసి హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్-1 వరుసగా 7.26శాతం, 3.63శాతం వాటాలను కలిగి ఉన్నాయి. టాటా టెక్నాలజీస్ ఐపిఒ ఎప్పుడు తీసుకొస్తారో ఇంకా ప్రస్తుతానికి క్లారిటీ లేదు. అయితే చాలా రోజుల తర్వాత టాటా గ్రూప్ నుంచి ఐపిఒ రావడంతో పెట్టుబడిదారుల నుంచి డిమాండ్ ఉండే అవకాశంఉంది. టాటాగ్రూప్ నుంచి చివరగా టిసిఎస్ ఐపిఒ వచ్చింది.




## ఫండ్స్‌లోకి భారీ పెట్టుబడులు

**ముంబై, జూన్ 10:** అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీల స్మాల్ క్యాప్ ఫండ్స్ మంచి ప్రాచుర్యం పొందాయి. మే లో ఈక్విటీ స్కీమ్‌లలో ఇన్‌ఫ్లోలో అత్యధిక స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లోకి వచ్చాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం మ్యూచువల్ ఫండ్స్ స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లోకి మే లో రూ.3,282.50 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. లార్జ్‌క్యాప్, ఫ్లెక్సీ క్యాప్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ వంటి కేటగిరీలు నికర అవుట్‌ఫ్లోలను చూసినప్పటికీ, స్మాల్ క్యాప్ స్కీమ్‌లలో ఇన్‌ఫ్లోలు పెరిగాయి. మొత్తం మీద ఈక్విటీఆధారిత పథకాలు మే లో రూ.3,240.30 కోట్ల నికర ఇన్‌ఫ్లోలు వచ్చాయి. ప్రధానంగా స్మాల్ క్యాప్ స్కీమ్‌లలోని ఇన్‌ఫ్లోలు ఎక్కువగా ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. స్మాల్‌క్యాప్ రంగంలో స్టాక్‌లు గణనీయమైన దిద్దుబాటుకు గురయ్యారని, ఇప్పుడు ఆకర్షణీయమైన వాల్యుయేషన్‌లలో చాలా మంది నాణ్యత గల స్టాక్ లు అందుబాటులో ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. దిద్దుబాటు సమయంలో స్మాల్‌క్యాప్ ఫండ్‌లు, స్టాక్‌లు గణనీయంగా సరిచేశాయి. ఇప్పుడు స్మాల్‌క్యాప్ స్టాక్‌లలో తగినంత విలువ ఉందని పెట్టుబడిదారులు భావించడంతో స్మాల్‌క్యాప్ ఫండ్‌లో పెట్టుబడులు పెరిగాయి అని ఎఎంఎఫ్ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. రాబోయే 3-4 నెలల వరకు పెద్దగా ప్రాఫిట్ బుకింగ్ జరగడం నాకు కనిపించడం లేదని, స్మాల్ క్యాప్ స్కీమ్‌లలో డబ్బు ప్రవాహం కొనసాగుతుందని కూడా ఆయన అన్నారు. గత కొన్ని నెలలుగా స్మాల్ క్యాప్‌ఫండ్స్‌కు డిమాండ్ ఉంది. ఏప్రిల్‌లో స్మాల్ క్యాప్ పథకాలు 2,182.44 కోట్ల రూపాయల నికర ఇన్‌ఫ్లోలు వచ్చాయి. ఇవి మార్చిలో 2,430 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. బెంచ్‌మార్క్ ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ దాదాపు 4.5శాతం లాభపడిన ప్పటికీ, 2022లో బిఎస్ఇ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.8శాతం పడిపోయింది. ఇప్పటి వరకు కేలెండర్ ఇయర్‌లో సెన్సెక్స్ 3 శాతం కంటే కొంచెం పెరిగింది. స్మాల్‌క్యాప్ బేరోమీటర్ దాదాపు 8.5శాతం లాభపడింది.




## డిజిటల్ చెల్లింపుల్లో ఇండియా రికార్డ్

**ముంబై, జూన్ 10:** డిజిటల్ చెల్లింపుల్లో ఇండియా టాప్‌లో నిలిచింది. రికార్డు కలెక్షన్స్‌తో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. 2022 సంవత్సరంలో 89.5 మిలియన్ల డిజిటల్ లావాదేవీలతో భారత దేశం ఐదు దేశాల జాబితాలో అగ్రస్థానంలో ఉంది. అంతేకాకుండా మొత్తం నాలుగు దేశాల లావాదేవీలను కలిపిన దాని కంటే ఎక్కువగా ఉండడం విశేషం. ఈ డేటా ప్రకారం 2022 సంవత్సరంలో భారత దేశం గ్లోబల్ రియల్ టైమ్ చెల్లింపులలో 46శాతం వాటాను సొంతం చేసుకుంది. భారత దేశంలో డిజిటల్ చెల్లింపు లావాదేవీలు ఇతర నాలుగు ప్రముఖ దేశాలతో కలిపిన దానికంటే ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది. డిజిటల్ చెల్లింపు ల్యాండ్‌స్కేప్‌లో భారతదేశం ఆధిపత్యం కొనసాగిస్తోందని ట్వీట్ చేసింది. ఈ జాబితాలో 29.2 మిలియన్లతో బ్రెజిల్ రెండో స్థానంలో, చైనా 17.6 మిలియన్ల లావాదేవీలతో మూడో స్థానంలోనూ నిలిచాయి. ఇక 16.5 మిలియన్లతో 4వ స్థానంలో థాయిలాండ్ ఉండగా, దక్షిణ కొరియా 8మిలియన్ల లావాదేవీలో అయిదో స్థానంలో నిలిచినట్లు డేటా పేర్కొంది.



## విస్తారా ఎయిర్‌లైన్స్‌కు యూనిఫాం కొరత

**ముంబై, జూన్ 10:** ప్రముఖ విమానయాన సంస్థ విస్తారా క్యాబిన్ క్రూ యూనిఫాంల కొరతను ఎదుర్కొంటోంది. మెటీరియల్ సరఫరాలో అనుకొని సమస్య కారణంగా క్యాబిన్ సిబ్బందికి సరిపడా యూనిఫాం అందుబాటులో లేదు. తాత్కాలికంగా కొంతమంది సిబ్బంది నలుపు రంగు యూనిఫాంను ధరిస్తున్నారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి సరఫరాదారులతో చర్చిస్తున్నట్లు ఎయిర్‌లైన్ తెలిపింది. టాటా గ్రూప్, సింగపూర్ ఎయిర్ లైన్స్ మధ్య జాయింట్ వెంచర్ అయిన విస్తారా ఎయిర్‌లైన్ ఇటీవల కాలంలో తన విమానాల సంఖ్యతో పాటు సిబ్బందిని కూడా పెంచుకుంటుంది. రానున్న రోజుల్లో క్యాబిన్ సిబ్బందిలో కొందరు మా ప్రామాణిక వంకాయ యూనిఫామ్‌కు బదులుగా విస్తారా లోగోతో నలుపు రంగు ప్యాంటు, పోలో టీ షర్టులలో తమ విధులను నిర్వర్తించడాన్ని చూస్తారు అని ఎయిర్‌లైన్ ఒక ట్వీట్‌లో పేర్కొంది. విస్తారా సిఇఒ వినోద్ కణ్ణన్ మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 10 విమానాలను అదనంగా చేర్చడంతో పాటు వెయ్యి మందికిపైగా ఉద్యోగులను తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎయిర్‌లైన్ 61 విమానాలు, 5,200 మంది సిబ్బందిని కలిగి ఉంది.



## చాట్‌జిపిటి సవాల్‌కు టెక్ మహీంద్రా సిఇఒ రెడీ

**న్యూఢిల్లీ, జూన్ 10:** టెక్ ప్రపంచంలో ఇప్పుడు కృత్రిమ మేధపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. చాట్‌జిపిటి వచ్చిన తర్వాత ఈ రంగంలో పరిశోధనలు మరింత ఊపందుకున్నాయి. మైక్రో సాఫ్ట్, గూగుల్ సహా అన్ని కంపెనీలు తమ ఏఐ ప్రణాళికలను ప్రకటిస్తున్నాయి. ఈ తరుణంలో చాట్‌జిపిటిని అభివృద్ధి చేసిన ఓపెన్‌ఏఐ కంపెనీ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా గూగుల్ ఇండియా మాజీ ఉపాధ్యక్షుడు రంజన్ ఆనందన్ ఆల్ట్‌మన్‌ను ఓ ఆసక్తికరమైన ప్రశ్న అడిగారు. భారత్‌లో అంకుర సంస్థలకు అనువైన వాతావరణం ఉందని రంజన్ అన్నారు. వీటిలో ఏదైనా స్టార్టప్ చాట్‌జిపిటి తరహా 'ఫౌండేషనల్ మోడల్'ను అభివృద్ధి చేసే అవకాశం మీకేమైనా కనిపిస్తుందా? అని ఆర్ట్‌మన్‌ను రంజన్ ప్రశ్నించారు. దీనికి ఆయన బదులిస్తూ, ఫౌండేషనల్ మోడల్స్‌ను అభివృద్ధి చేయడంలో తమతో పోటీ పడడం వృథా అని అభిప్రాయపడ్డారు. నిరాశజన ఫలితాలే అందుకుంటారంటూ ఒకరకంగా సవాల్ విసిరారు. పరోక్షంగా చాట్‌జిపిటి తరహా మోడల్స్‌ను అభివృద్ధి చేయడం భారత్ స్టార్టప్‌తో సాధ్యం కాకపోవచ్చునని వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా టెక్ మహీంద్రా సిఇఒ సి.పి.గుర్నానీ స్పందించారు. తమతో పోటీపడడం వల్ల భారత కంపెనీలు నిరాశాజనక ఫలితాలే అందుకుంటాయని ఆల్ట్‌మన్ అంటున్నారని అన్నారు. దీన్ని ఓ సిఇఒ విసిరిన సవాల్‌గా భావిస్తున్నానన్నారు. మరో సిఇఒనైన తాను ఆ సవాల్‌ను స్వీకరిస్తున్నానని ట్వీట్ చేశారు. మరోవైపు రంజన్ ఆనందన్ కూడా ఆల్ట్‌మన్ వ్యాఖ్యలపై స్పందించారు. భారత పారిశ్రామికవేత్తలను ఎప్పటికీ తక్కువ అంచనా వేయొద్దని చరిత్ర చెబుతోందన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14